సంపుటి : 78 సంచిక : 23 పుటలు : 52

జాగృతి

కలి 5128 - శ్రీ పరాభవ చైత్ర శుద్ధ పంచమి

వెల : ₹20/-

23-29 మార్చి 2026

వ్యక్తిత్వ వికాస పారం రామాయణం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.80/-



వెల : ₹.135/-



వెల : ₹.400/-

వెల : ₹.300/-



వెల : ₹.135/-

వెల : ₹.800/900 : 999/1200



వెల : ₹.250/-

వెల : ₹.150/-

వెల : ₹.99/-



వెల:₹.999/- సెట్



వెల:₹.450/-



వెల :₹.699/-



వెల : ₹.400/-



వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

Dhaatri
Mothers
Milk Bank
& CLMC

SUSHENA
HEALTH FOUNDATION

HAPPY
Ram
Navami

MAY THE BLESSINGS OF LORD RAM BRING

STRENGTH
to
Overcome Challenges

HEALTH
to
Every Home

COMPASSION
to
Serve Others

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

శ్రీమద్రామాయణ నాయకుడు శ్రీరాముడు ఆదర్శపురుషుడు. ఆ కావ్యం మహోత్కృష్టమైన వ్యక్తిత్వవికాస గ్రంథమని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మానవ సంబంధాలు మసకబారుతూ, ఆర్థిక సంబంధాల ముందు 'హార్దిక' సంబంధాలు వెలవెలబోతూ-సమాజం, రాజకీయాలు, ఏలికల తీరు గతి తప్పుతున్న వేళ ఆ మహాకావ్యంలోని మానవీయ విలువలను స్మరించుకోవడం విధాయకం. రాముడు దేవుడా? మానవుడా? రామాయణం జరిగిందా? లేదా? అనే ప్రశ్నలు హిందువుల విశ్వాసాల ముందు తీసికట్టే! ఆ కావ్యం పేర్కొంటున్న ప్రజారంజకపాలన లక్షణాలు, విలువలు వర్తమానంలో అగుపిస్తున్నాయా? అని ప్రశ్నించుకోవలసిన సందర్భం. ఏటేటా వచ్చే శ్రీరామ నవమి పర్వదినం ఆ పురాణపురుషుడి మహిమాన్విత జీవితాన్ని జ్ఞప్తికి తెస్తూ కర్తవ్యోన్ముఖులుగా చేస్తోంది.

శ్రీరాముడికి లోకం దైవత్వం ఆపాదించినా, ఆయన 'ఆత్మానాం మానుషం మన్యే' అన్నట్లు మానవుడిగానే మనుగడ సాగించాడు. మానవాతీతశక్తులను, మహిమలను, మాయలను ప్రదర్శించలేదు. ఉత్తమ పురుషుడిగా వినుతికెక్కాడు. వివేకం, సత్యం, ధర్మం, ఓర్పు, కృతజ్ఞతాభావం తదితర సద్గుణాలకు నిలువెత్తు నిదర్శనం. ఆదర్శ పుత్రుడిగా, సోదరుడిగా, పతిగా, పితగా, మిత్రుడిగా, ఏలికగా.... నూతనాధ్యయం ఆరంభించి, సమత, మమతలకు జీవం పోశాడు. అఖండ భరతావనికే కాదు సర్వసృష్టికి నిత్య ఆరాధ్యనీయుడు, ఆదర్శపురుషుడు. త్యాగ, ధర్మాలను బోధించి, ఆచరించి నిరూపించిన మానవోత్తముడు. తండ్రి మాటను జవదాటడు. విశ్వామిత్రుని ఆదేశం శిరోధార్యమని తండ్రి దశరథుని ఆజ్ఞ. అందుకే తాటక స్త్రీ అయినా ఆమెను సంహరించడంలో గురువు ఆదేశాన్ని అమలు చేశాడు. పితృవాక్యపరిపాలన నేటి యువత గ్రహించవలసిన అంశం. పొందిన మేలు మరువడు. పరోపకారం జ్ఞప్తిలో ఉండదు. అప్రియం పలకడు. శరణాగత రక్షణలో, ప్రజాభీష్ట పరిపాలనలతో తనకు తానే సాటి. అదే సమయంలో దండనార్హులకు శిక్ష తప్పదు. ఆత్మస్తుతి, పరనిందను సహించడు. స్తోత్రపాఠాలు చేసేవారి, చాడీలు చెప్పేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, దుర్భాషలకు, వ్యర్థప్రలాపాలకు దూరంగా ఉండాలని హితవు పలికాడు. మారుతున్న

శాలివాహన 1948 శ్రీ పరాభవ చైత్ర శుద్ధ పంచమి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

వ్యక్తిత్వ వికాస పాఠం రామాయణం

ధారావాహిక నవల

28 **గణపతిదేవుడు**

- మత్తి భానుమూర్తి

20లో

జాగృతి పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామనవమి శుభాకాంక్షలు

జాగృతి

సంపాదకీయం

కాలంలో ఈ లక్షణాలన్నీ తారుమారుకావడం కళ్లముందు కదలాడుతున్నవే.

రామాయణం సార్వకాలీన సత్యం. ప్రత్యేకించి నేటి హింసాత్మక ప్రపంచానికి/అనుచిత వైఖరికి విరుగుడు ఈ రసాత్మక కావ్యం. పాలకులు, పాలితులు అనుసరించవలసిన ఎన్నో రహస్యాలు ఇందులో ఉన్నాయి. రామావతారం మానవత్వానికి, మానవ జీవితానికి అత్యంత సన్నిహితమైనది. రాజరికంలో రాజ్యాధికారం అర్హుడైన జ్యేష్ఠ కుమారుడికి వారసత్వంగా సంక్రమిస్తుంది. కానీ కుమారుడికి పట్టం కట్టేందుకు ఒక చక్రవర్తి ప్రజాభిప్రాయం కోరిన సంఘటన ఈ మహాకావ్యంలో తప్ప ఏ పురాణంలో కనిపించక పోవచ్చు. దశరథ తనయుల

యుగయుగాల ఆదర్శమూర్తి

త్యాగనిరతికి భిన్నంగా 'అధికారంకై పెనుగులాటలో అన్నాదమ్ముల పోటీ...' అని ఒక కవి దశాబ్దాల క్రితం రాసిన గేయ వాక్యాలు వర్తమానంలో తారసిల్లుతున్నాయి. తల్లి కైకేయి వరంతో సంక్రమించిన రాజ్యాధికారాన్ని తిరిగి అప్పగించయత్నించిన తమ్ముడు భరతుడికి నచ్చజెప్పి పాలక, పాలితులు సంబంధాలను గుర్తు చేశాడు శ్రీరాముడు. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యమిచ్చిన ఆయన, పాలనారథం సజావుగా సాగేందుకు అమాత్యులకు, అధికారులకు స్వేచ్ఛనిచ్చాడట. కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకునే ముందు ప్రజా బాహుళ్యంతో సంప్రదించేవాడట. పాలకుల చిన్నపాటి పొరపాటునైనా ప్రశ్నించే అవకాశం పాలితులకు ఉండేదట. రాచరిక వ్యవస్థలోనే అంత వెసులుబాటు ఉన్నప్పుడు ప్రజాస్వామ్యంలో 'ప్రశ్నించే' ఆ హక్కు ఎంత పరిధవిల్లాలో ఆలోచించాలి. 'ఆదాయ వ్యయాల మధ్యసమతూకం పాటించాలి. అపాత్రదానాలు కూడదు' అన్న నాటి హితవు, నేటి 'ఉచితాల' వల్ల ఎదురయ్యే ఇక్కట్లను గుర్తుచేస్తోంది. ఆధునికయుగంలో ప్రజాకర్షక పథకాల వల్ల ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులకు ఆనాడే ఇలాంటి హెచ్చరిక చేశారని ప్రవచన కర్తలు, ఆధ్యాత్మిక, ఆర్థికవేత్తలు అన్వయిస్తారు. సంక్షేమం, ప్రగతి జంటగా సాగాలన్న నేటి సంకల్పానికి బీజం నాడే పడింది. ప్రజాహితంతో పాటు పాలన సక్రమంగా సాగాలని, పన్నుల భారం లేనప్పుడు కోశాగారం కళకళలాడుతుందన్నది నాటి రాజనీతిజ్ఞత. అధిక పన్నులు ప్రజలకు ఆర్థిక భారమే కాక వాటి ఎగవేతకు మార్గాలు వెదకే ఆస్కారం లేకపోదు. 'ప్రజలపై అనవసర పన్నుల భారం మోపడంలేదు కదా?' అని భరతుడిని ఆ కోణంలో ప్రశ్నించాడు.

రామమూర్తికి మాతృగడ్డపై అమిత భక్తి భావం. రావణ వధానంతరం లంకా సౌందర్యానికి సమ్మోహితుడై, మరికొంత కాలం అక్కడే ఉండకోరిన తమ్ముడు సౌమిత్రితో 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అని నిత్య నూతనంగా భాసించే సత్యాన్ని ప్రవచించాడు. ఉపాధి కోసం విదేశాలకు వలస వెళ్లి, పుట్టినగడ్డనే చులకన చేసేవారికి ఈ ఉపదేశం కనువిప్పు కలిగించాలి. రామరాజ్యం అంటే శాంతి, సంతోషాల సంగమం. యుగాలు గడిచినా ఆ మాట స్థిరపడిపోయింది. 'ఆ రాజ్యం తెస్తాం... ఈ రాజ్యం తెస్తాం' అని ఆయా నేతల పేర్లతో ప్రకటించే వారు రామరాజ్య ప్రస్తావన తే(లే)కపోవడం విచిత్రం. తనను కన్నవారిని, తను కన్నవారిని, కట్టుకున్న దానిని నిర్లక్ష్యం చేసేవారికి, నమ్మకద్రోహులకు, పాలితులకు ఇచ్చిన మాటను తప్పేవారికి రామరాజ్య ఉన్నతి అవగాహనకు రాదు. సామాజిక బాధ్యతగా వ్యక్తిగత సుఖాలను పరిత్యజించిన 'మనీషత్వం' అంత సులువుగా బోధపడదు. ఈ ఇతిహాసంలో వర్ణితమైన సత్యానురాగం, భ్రాతృత్వ భావన, పతిభక్తి, సేవకులపై ఆదరాభిమానాలు, సామాజిక దృక్పథం వంటివి ఆచరణకు వస్తే రామరాజ్యం పునరావృతం కాకపోదు!! ★

40లో

కథ

తక్షణ కర్తవ్యం

- యస్వీ కృష్ణ



"శాఖలు" పెరగడం అంటే.. (ప్రతినిధి సభ) - 12
కూల్చివేతల సర్కారుపై నిరసన వెల్లువ (తెలంగాణ) - 16
వైసీపీ పాలన నిర్మాణాలపై 'కాగ్' అభిశంసన (ఆంధ్రప్రదేశ్) - 18
మమత అహంకారం.. రాష్ట్రపతికి అవమానం! (జాతీయం) - 24
లలిత.... ధీరత (మహిళ) - 26
రామాయణానికి శాస్త్రీయత (గళమెత్తిన గతం) - 28
సంక్షోభం అంచుల్లో ప్రపంచం! (అంతర్జాతీయం) - 32
యుద్ధానంతర సవాళ్లు, అవకాశాలు (అంతర్జాతీయం-1) - 34
యుద్ధం మధ్యలో భారత్ దౌత్యం (సౌరమానం) - 36
మంచి కుటుంబాన్ని నిర్మించుకుందాం (హితవు) - 38
సంజూ కల నిజమాయెగా! (క్రీడ) - 39
వివాదాల తుట్టెను తట్టి లేపుతున్నారా!? (సినిమా) - 43

రామాయణం కొన్ని వేల ఏళ్ల క్రితం నాటిది కావొచ్చు, కానీ అందులోని ఇతివృత్తం, సంఘర్షణలు, మానవ సంబంధాలు ఇప్పటి ఆధునిక కాలానికి కూడా అద్దం పడుతుంటాయి. 'రామాయణం' అంటే కేవలం ఒక అవతారపురుషుడి గురించి మాత్రమే కాదు, అది ఒక జీవన గమనాన్ని వివరిస్తుంది. ఎవరైనా మన తప్పును ఎత్తిచూపినప్పుడు కోపగించుకోకుండా, ఆత్మ విమర్శ చేసుకోవడమే 'రామ తత్వం'. శ్రీరాముడు అడవిలో ఉన్న సామాన్య వానర సైన్యాన్ని ఒక గొప్ప శక్తిగా

వ్యక్తిత్వ వికాస

ఒక ఆదర్శ నాయకుడికి ఉండాల్సిన సహనం, ఇచ్చిన మాట తప్పకపోవడం (Integrity) వంటి లక్షణాలకు శ్రీరాముడు ప్రతీక. స్వార్థం పెరిగిపోతున్న ఈ కాలంలో, సామాజిక బాధ్యత కోసం వ్యక్తిగత సుఖాలను త్యాగం చేయడం అనేది ఒక గొప్ప పాఠం.

మహిళా సాధికారత - సీతమ్మ ధైర్యం

ఆధునిక కోణంలో సీతమ్మ కేవలం ఒక అబల కాదు. ఆమె అత్యంత మానసిక స్థైర్యం (Mental Resilience) కలిగిన ధీర వనిత. రావణుడి లాంటి అజేయమైన శక్తి ముందు కూడా ఆమె తలవంచలేదు. అశోక వనంలో ఒంటరిగా ఉన్నా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంది. కష్టకాలంలో కుంగిపోకుండా, తన వ్యక్తిత్వాన్ని కాపాడుకునే స్త్రీమూర్తులకు సీతమ్మ ఒక ప్రేరణ. రామాయణంలో అద్భుతమైన 'టీం వర్క్' కనిపిస్తుంది.

అంతర్గత శత్రువులు

నేటి కాలంలో రావణుడు అంటే పది తలల అసురుడు మాత్రమే కాదు. మనలో ఉండే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు. వీటికి తోడు అహంకారం, స్వార్థం వంటివి. టెక్నాలజీ పెరిగినా మనిషి ఇంకా ఈ షడ్గుణాలకే లోనవుతున్నాడు. రామాయణం చదవడం అంటే మనలోని ఆ 'రావణ' ప్రవృత్తిని జయించి 'రామ' తత్వాన్ని మేల్కొల్పడమే.

పర్యావరణ స్పృహ

రామాయణంలో ప్రకృతికి, జంతువులకు (జటాయువు, వానరాలు, ఉడుత) ఇచ్చే గౌరవం అపారం. ప్రకృతిని ప్రేమిస్తే, అది మనల్ని కాపాడుతుందని రామాయణం చెబుతుంది. "రామాయణం కేవలం త్రేతాయుగానికి సంబంధించింది కాదు.. అది ప్రతి నిత్యం మన మనసుల్లో జరిగే ధర్మ-అధర్మాల పోరాటం.

సీతమ్మ

రామాయణంలో సీతమ్మను కేవలం ఒక 'మౌన బాధితురాలిగా' చూడటం ఆమె వ్యక్తిత్వాన్ని తక్కువ చేయడమే అవుతుంది. ఆధునిక కోణంలో సీతమ్మ మానసిక స్థైర్యానికి (Psychological Resilience), నిశ్చలమైన సంకల్పానికి ప్రతీక.

నిర్ణయాధికారం

శ్రీరాముడు అడవికి వెళ్తుంటే, ఆయన వద్దని చెప్పినా సీతమ్మ తన నిర్ణయానికి కట్టుబడి అడవికి వెళ్లింది. ఇది ఆమెలోని స్వతంత్ర ఆలోచనా శక్తికి నిదర్శనం. నేటి మహిళలు తమ జీవితానికి సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలను (కెరీర్ లేదా వ్యక్తిగత జీవితం) ధైర్యంగా తీసుకోవడానికి సీతమ్మ ఒక ఉదాహరణ.

అంతర్గత శక్తి

రావణుడు అపహరించినప్పుడు, అశోకవనంలో రాక్షస స్త్రీల మధ్య ఒంటరిగా ఉన్నా ఆమె భయపడలేదు. రావణుడి అపారమైన సంపదను, అధికారాన్ని తృణప్రాయంగా భావించింది. చుట్టూ ప్రతికూల పరిస్థితులు ఉన్నా, ఒత్తిడి (Peer Pressure or Society Pressure) ఎదురైనా, తన విలువల నుంచి పక్కకు జరగకపోవడం సీతమ్మ నేర్పిన గొప్ప పాఠం.

ఆత్మగౌరవం

రామాయణం చివరలో, తన పవిత్రతను నిరూపించుకోవాలని కోరినప్పుడు, ఆమె తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి భూమాత ఒడిలోకి వెళ్లిపోయింది. ఆమె ఎక్కడా రాజీ పడలేదు. ఆత్మగౌరవం దెబ్బతిన్న చోట మౌనంగా భరించడం కంటే, తన వ్యక్తిత్వాన్ని చాటుకుంటూ వైదొలగడం (Exit with Dignity) సీతమ్మలోని పరిణతిని చూపిస్తుంది. అరణ్యవాసంలో ఉన్నా, వాల్మీకి ఆశ్రమంలో ఉన్నా ఆమె ప్రకృతితో, జంతువులతో మమేకమై జీవించింది. నేటి కాలంలో ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో సీతమ్మ జీవనశైలి తెలియజేస్తుంది. "సీత అంటే కేవలం భూమిలో పుట్టిన చల్లని తల్లి మాత్రమే కాదు.. అగ్నిలో పుటం పెట్టిన బంగారం లాంటి దృఢమైన వ్యక్తిత్వం."

లక్ష్మణుడు

రామాయణంలో లక్ష్మణుడు 'అంకితభావం'

మార్చారు. ఉన్న వనరులతోనే (అందుబాటులో ఉన్న రాళ్లతో వారధి కట్టడం) విజయం సాధించడం నేటి స్టార్టప్ సంస్కృతికి ఒక ఉదాహరణ. శ్రీరాముడు సత్యం, ధర్మం, ఓర్పు, వివేకానికి చిహ్నం. రావణుడు అజ్ఞానం, అహంకారం, స్వార్థానికి చిహ్నం. మనలోని అహంకారాన్ని (రావణుడిని) వివేకం అనే బాణంతో సంహరించినప్పుడే, మనలో 'రామ రాజ్యం' అంటే శాంతి, సంతోషం నెలకొంటాయి. రామాయణం ఒక మహాసాగరం. అందులో ప్రతి పాత్ర ఒక పాఠం, ప్రతి సంఘటన ఒక సందేశం.

పాఠం రామాయణం

(Dedication) 'నిస్వార్థ సేవ' (Selfless Service) లకు నిలువెత్తు నిదర్శనం. నేటి ఆధునిక కాలంలో వృత్తిపరమైన బాధ్యతలు (Professionalism), కుటుంబ సంబంధాల విషయంలో లక్ష్మణుడి నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు అద్భుతమైనవి. లక్ష్మణుడు ఎప్పుడూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు (షాడో లీడర్‌షిప్) కోరుకోలేదు. శ్రీరాముడి నీడలా ఉంటూ, అన్నగారి విజయం కోసం అహర్నిశలు శ్రమించాడు. ఒక టీమ్-బృందంలో అందరూ లీడర్లు-నాయకులు కావాలనుకుంటే పని జరగదు. లక్ష్మణుడిలాంటి 'సపోర్టింగ్ పిల్లర్స్' - ఊతమిచ్చే స్తంభాలు ఉన్నప్పుడే ఏ ప్రాజెక్ట్- సమష్టి కార్యక్రమం అయినా విజయవంతం అవుతుంది. తన నాయకుడి విజయాన్ని తన విజయంగా భావించడం గొప్ప లక్షణం.

అప్రమత్తత, జాగరూకత

14 ఏళ్ల అరణ్యవాసంలో లక్ష్మణుడు నిద్రను కూడా జయించి (నిద్రాదేవిని ప్రార్థించి) శ్రీరాముడు, సీతమ్మలకు రక్షణగా ఉన్నాడని చెబుతారు. తన బాధ్యత పట్ల ఎంతటి ఏకాగ్రతతో కూడిన స్పష్టత (Focus) ఉండాలో ఇది తెలియజేస్తుంది. క్లిష్ట సమయాల్లో లేదా ఒక ముఖ్యమైన మిషన్-పనిలో ఉన్నప్పుడు వ్యక్తిగత సుఖాలను పక్కన పెట్టి పనిపైనే దృష్టి పెట్టడం లక్ష్మణుడి తత్వం.

సంక్షోభ నిర్వహణ

శ్రీరాముడు భావోద్వేగానికి లోనైనప్పుడు లేదా ధర్మసంకటంలో ఉన్నప్పుడు, లక్ష్మణుడు వెన్నంటే ఉండి ధైర్యం చెప్పేవాడు. ఉదాహరణకు, సీతమ్మను వెతికే క్రమంలో రాముడు కృంగిపోయినప్పుడు లక్ష్మణుడే ఆయనకు కర్తవ్యాన్ని గుర్తుచేశాడు. ఒక సంస్థలో లేదా కుటుంబంలో కష్టాలు ఎదురైనప్పుడు, తోటివారికి నైతిక మద్దతును (Moral Support) ను ఇవ్వడం అంకితభావంలో ఒక భాగం.

పరిమితులు, క్రమశిక్షణ

'లక్ష్మణ రేఖ' అనేది కేవలం ఒక గీత కాదు. అది క్రమశిక్షణకు, రక్షణకు చిహ్నం. తన పరిధి, బాధ్యతల పట్ల లక్ష్మణుడికి స్పష్టమైన అవగాహన ఉంది. సమాజంలో ఒకరి వ్యక్తిగత జీవితం, వృత్తిపరమైన జీవితం మధ్య 'బౌండరీస్'-సరిహద్దులు ఉండటం చాలా అవసరం. ఎదుటివారి గౌరవానికి భంగం కలగకుండా, తన పరిమితుల్లో ఉంటూనే అత్యుత్తమ సేవలు అందించడం లక్ష్మణుడి ప్రత్యేకత.

హనుమంతుడు

ఒక 'Best Manager' - ఉత్తమ నిర్వాహకుడు లేదా 'Problem Solver' - సమస్య పరిష్కారకర్తకు ఉండాల్సిన లక్షణాలు హనుమంతుడిలో కనిపిస్తాయి. సముద్రాన్ని దాటడం (Risk taking), సీతమ్మను చేరుకోవడం (Target achievement), లంకను దహించడం (Crisis management) ద్వారా రామాయణంలో హనుమంతుడు ఒక 'ప్రాజెక్ట్ మేనేజర్' - పరిపూర్ణమైన నిర్వాహకుడి 'సంకల్ప బలానికి' నిలువెత్తు రూపం. ఆధునిక కార్పొరేట్ ప్రపంచంలో మనం నేర్చుకునే 'మేనేజ్‌మెంట్ సూత్రాలు' అన్నీ హనుమంతుడి కార్యదక్షతలో (Efficiency) కనిపిస్తాయి.

స్పష్టమైన వ్యక్తీకరణ

హనుమంతుడు శ్రీరాముని మొదటిసారి కలిసినప్పుడు మాట్లాడిన తీరును చూసి సీతాపతి ముగ్ధుడవుతాడు. "ఇంతటి వ్యాకరణ శుద్ధితో, స్పష్టంగా మాట్లాడే వ్యక్తి సామాన్యుడు కాడు" అని శ్రీరాముడు లక్ష్మణుడితో అంటాడు. నేటి కాలంలో ఒక నాయకుడికి లేదా ఉద్యోగికి ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం 'స్పష్టమైన వ్యక్తీకరణ'. అవతలి వ్యక్తిని మెప్పించేలా, ఒప్పించేలా మాట్లాడటం హనుమంతుడి నుండి నేర్చుకోవాలి.

లక్ష్య సాధన

సముద్రాన్ని దాటేటప్పుడు మైనాక పర్వతం 'విశ్రాంతి తీసుకో' అని కోరినా, హనుమంతుడు తిరస్కరిస్తాడు. "రామకార్యం ముగిసేవరకు నాకు విశ్రాంతి లేదు" అని చెబుతాడు. మనం ఒక ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు మధ్యలో వచ్చే ప్రలోభాలకు లేదా ఆటంకాలకు లొంగిపోకుండా, లక్ష్యం చేరేవరకు విశ్రాంతి తీసుకోకూడదు (Focus on the end goal).

పరిస్థితికి తగ్గ వ్యూహం

సురస అనే రాక్షసి నోట్లోకి వెళ్లి తెలివిగా బయట పడడం, లంకలోకి ప్రవేశించేటప్పుడు చిన్న రూపాన్ని ధరించడం, లంకిణిని దండించడం.. ప్రతిచోటా హనుమంతుడు తన శక్తిని కాకుండా సమయస్ఫూర్తిని (Presence of Mind) ఉపయోగించాడు. ప్రతి సమస్యను ఒకే రకంగా పరిష్కరించలేం. సమస్య తీవ్రతను బట్టి మన వ్యూహాన్ని మార్చుకోవాలి.

అదనపు విలువను జోడించడం

శ్రీరాముడు కేవలం 'సీతమ్మ జాడ తెలుసుకుని రమ్మని' మాత్రమే చెప్పాడు. కానీ హనుమంతుడు అంతటితో ఆగలేదు. సీతమ్మకు ధైర్యం చెప్పాడు (Counseling). రావణుడి బలాబలాలను అంచనా వేశాడు (Competitor Analysis). లంకను దహించి శత్రువు గుండెల్లో భయం పుట్టించాడు (Strategic Strike). చెప్పిన పని మాత్రమే చేయడం కాకుండా, ఆ పనికి అదనపు విలువను (Extra Mile) జోడించే వారే ఈ కాలంలో 'అవుట్‌స్టాండింగ్ పర్ఫార్మర్స్' అవుతారు.

సంక్షోభంలో ధైర్యం

లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు, సంజీవని మూలికను గుర్తించలేక ఏకంగా పర్వతాన్నే మోసుకొచ్చాడు. పరిష్కారం దొరకనప్పుడు కుంగిపోకుండా, ప్రత్యామ్నాయ మార్గాల (Out of the box thinking) ద్వారా పనిని పూర్తి చేయడం హనుమంతుడి శైలి. "హనుమంతుడు అంటే అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసే శక్తికి చిరునామా."

భరతుడు

"భరతుడి పాత్ర రామాయణంలో ఒక అద్భుతమైన మలుపు. ఆధునిక కాలంలో 'అధికారం' కోసం అన్నదమ్ములు, బంధువులు కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఈ రోజుల్లో, భరతుడి ప్రవర్తన ఒక గొప్ప పాఠం.

నిష్కల్మషమైన నైతికత

రాజ్యం తన ముందు సిద్ధంగా ఉన్నా, అది ధర్మబద్ధంగా తనకు రావలసింది కాదని భరతుడు భావించాడు. నేటి కార్పొరేట్ ప్రపంచంలో లేదా రాజకీయాల్లో 'షార్ట్ కట్'లో పదవులు పొందాలని చాలామంది చూస్తుంటారు. కానీ, అర్హత లేని పదవిని



తిరస్కరించడం అనేది ఒక గొప్ప క్యారెక్టర్ బిల్డింగ్ (Character Building).

ప్రతినిధిగా బాధ్యత

శ్రీరాముడు లేని సమయంలో భరతుడు సింహాసనం మీద కూర్చోలేదు. శ్రీరాముడి పాదుకలను ఉంచి, తాను కేవలం ఒక 'ప్రతినిధి' (Caretaker) గా మాత్రమే రాజ్యాన్ని పాలించాడు. ఒక కంపెనీలో సీఈఓ లేదా మేనేజర్ అనే వారు ఆ పదవికి యజమానులు కాదు, వారు కేవలం ఆ బాధ్యతకు 'ట్రస్టీలు' మాత్రమే. భరతుడి 'పాదుకా పట్టాభిషేకం' అనేది దెలిగేషన్, బాధ్యతకు నిదర్శనం.

భావోద్వేగ మేధస్సు

తన తల్లి కైకేయి చేసిన తప్పుకు భరతుడు ఎంతో కుంగిపోయాడు, కానీ తన వివేకాన్ని కోల్పోలేదు. శ్రీరాముడిపై తనకున్న భక్తిని, గౌరవాన్ని నిలబెట్టుకున్నాడు. కుటుంబ సమస్యలు లేదా ఆఫీసు రాజకీయాల వల్ల ఒత్తిడి ఎదురైనప్పుడు, మన విలువలను వదులుకోకుండా స్థిరంగా ఉండటం ఎలాగో భరతుడి ద్వారా నేర్చుకోవచ్చు.

నిస్వార్థ సేవ

అన్నయ్య అడవిలో తపస్సు చేస్తుంటే, తాను రాజభోగాలు అనుభవించడం తప్పని భావించి నందిగ్రామంలో సామాన్యుడిలా జీవించాడు. సమాజంలో అసమానతలు ఉన్నప్పుడు, నాయకుడనే వాడు ప్రజల కష్టాలను స్వయంగా అనుభవిస్తేనే వారి సమస్యలు అర్థమవుతాయి. భరతుడు ఒక 'Empathic Leader'–సహానుభూతి చెందే నాయకుడికి నిదర్శనం. భరతుడి సోదరప్రేమ, త్యాగం నేటి విచ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థలకు గొప్ప మార్గదర్శకాలు.

శత్రుఘ్నుడు

రామాయణంలో శత్రుఘ్నుడు అందరిలాగా బయటికి కనిపించే వీరత్వం కంటే, అంతర్గత క్రమశిక్షణకు, 'నిశ్శబ్ద సేవ'కు నిదర్శనం. ఆయన పేరులోనే అర్థం ఉంది–'శత్రు' (శత్రువులను), 'ఘ్న' (సంహరించేవాడు). అయితే ఇక్కడ శత్రువులు అంటే కేవలం బయటి వారు మాత్రమే కాదు, అంతర్గత శత్రువులైన అరిషడ్వర్గాలను జయించినవాడు అని అర్థం.

శత్రుఘ్నుడి సందేశం

రామాయణంలో శ్రీరాముడికి లక్ష్మణుడు, భరతుడికి శత్రుఘ్నుడు తోడుగా ఉంటారు. భరతుడు రాజ్య బాధ్యతలు చూస్తుంటే, శత్రుఘ్నుడు ఆయనకు వెన్నెముకలా నిలిచాడు. నేటి కాలంలో అందరూ 'లైమ్ లైట్' (గుర్తింపు) కోసమే పాకులాడుతుంటారు. కానీ, ఒక వ్యవస్థ గెలవాలంటే వెనుక ఉండి నడిపించే 'సపోర్టింగ్ పిల్లర్స్' అవసరం. శత్రుఘ్నుడు అటువంటి నిశ్శబ్ద కార్యకర్త (Silent Performer).

భావోద్వేగ నియంత్రణ

కైకేయి మంథర మాటలు విని శ్రీరాముడిని అడవికి పంపినప్పుడు, శత్రుఘ్నుడు తీవ్ర ఆగ్రహానికి లోనవుతాడు. మంథరను శిక్షించడానికి ప్రయత్నిస్తాడు కూడా. కానీ భరతుడు వారించగానే వెంటనే శాంతిస్తాడు. కోపం రావడం సహజం, కానీ ధర్మం కోసం లేదా పెద్దల మాట కోసం ఆ కోపాన్ని అదుపులో ఉంచుకోవడం (Self-Control) గొప్ప సంస్కారం.

పరిపాలనా దక్షత

శ్రీరాముడి ఆజ్ఞ మేరకు శత్రుఘ్నుడు లవణాసురుడిని వధించి, మధుర నగరాన్ని నిర్మిస్తాడు. అక్కడ అద్భుతమైన పరిపాలనను అందిస్తాడు. ఒక కొత్త ప్రాజెక్ట్‌ను సున్నా నుండి ప్రారంభించి (Start-up mindset), దానిని విజయవంతంగా నిర్మించడం శత్రుఘ్నుడి కార్యదక్షతకు నిదర్శనం. ఆయన కేవలం అనుచరుడు మాత్రమే కాదు, సమర్థుడైన పాలకుడు కూడా.

అంతర్గత శత్రువులపై విజేత

శ్రీరాముడు అడవికి వెళ్లినప్పుడు లక్ష్మణుడు వెంట వెళ్లాడు. భరతుడు నందిగ్రామంలో తపస్సు చేశాడు. కానీ శత్రుఘ్నుడు రాజ్యంలోనే ఉండి, తన అన్నల పట్ల భక్తిని కాపాడుకుంటూ, రాజ్య బాధ్యతల్లో భరతుడికి సాయం చేస్తూ తన మనసును నిలకడగా ఉంచుకున్నాడు. చుట్టూ భోగాలు ఉన్నా, తన బాధ్యతను మరిచిపోకుండా ఉండటం అనేది నేటి యువతకు క్రమశిక్షణకు సంబంధించిన ఒక గొప్ప పాఠం.

రావణుడు

పది తలలు – పది దుర్గుణాలు

రావణుడికి పది తలలు ఉండటం అంటే ఆయనకు పది రెట్లు తెలివితేటలు ఉన్నాయని ఒక అర్థం అయితే, మరో అర్థంలో అవి మనిషిని పతనం చేసే పది రకాల వికారాలకు చిహ్నాలు. కామ (కోరిక), క్రోధ (కోపం), లోభ (పిసినారితనం), మోహ (వ్యామోహం), మద (గర్వం), మాత్సర్య (అసూయ), మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం.

ఈ పదింటిలో ఏ ఒక్కటి మితిమీరినా మనిషి తన విచక్షణను కోల్పోయి రావణుడిలా ప్రవర్తిస్తాడు.

జ్ఞానం అపారం -వినయం శూన్యం

రావణుడు గొప్ప శివ భక్తుడు, వేద పండితుడు, సామవేద గానంలో దిట్ట. కానీ, అంత జ్ఞానం ఉన్నా 'అహంకారం' వల్ల అది అతనికి రక్షణగా నిలవలేదు. కేవలం డిగ్రీలు, తెలివితేటలు ఉంటే సరిపోదు, వాటికి 'వినయం' (Humility) తోడవనప్పుడు ఆ జ్ఞానమే వినాశనానికి దారితీస్తుంది.

'నేను' అనే భ్రమ

రావణుడు తాను అజేయుడినని, తనను ఎవరూ ఏమీ చేయలేరని భావించాడు. ఆ అహంకారమే అతడిని సీతమ్మను అపహరించేలా చేసింది, తన తప్పును సరిదిద్దుకోనివ్వకుండా అడ్డుపడింది. పదవి, పణం లేదా అధికారం ఉన్నప్పుడు 'నేను చెప్పిందే వేదం' అనుకోవడం నేటి కాలంలో చాలామందిలో కనిపిస్తుంది. ఇది రావణ ప్రవృత్తికి నిదర్శనం.

వినాశకాలే విపరీత బుద్ధి

విభీషణుడు, మండోదరి వంటి వారు హితవు చెప్పినా రావణుడు వినలేదు. అహంకారం నిండిన మనస్సు మంచి మాటను స్వీకరించలేదు.

విభీషణుడు

రామాయణంలో విభీషణుడు అత్యంత చర్చనీయాంశమైన పాత్ర. ఆయన "ధర్మ సంకటం" "నీతి"కి ఒక గొప్ప ఉదాహరణ. సొంత అన్నను కాదని శత్రువు పక్షాన చేరడం ద్రోహం అని కొందరు భావిస్తే, అధర్మాన్ని వ్యతిరేకించి ధర్మం వైపు

నిలబడటం నిజమైన వీరత్వం అని రామాయణం చెబుతుంది.

విధేయత × అంధ విధేయత

సాధారణంగా మనం కుటుంబానికి లేదా మన సంస్థకు విధేయులుగా ఉండా లనుకుంటాం. కానీ, ఆ సంస్థ లేదా కుటుంబం తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు ఏం చేయాలి? తన అన్న రావణుడు తప్పు చేస్తున్నాడని తెలిసినప్పుడు, విభీషణుడు ఆయనను హెచ్చరించాడు. వినకపోతే ఆ బంధాన్ని వదులుకుని ధర్మం (Righteousness) వైపు నిలబడ్డాడు. "మా వారు కాబట్టి నేను తప్పును సమర్థిస్తాను" అనడం కంటే, తప్పును తప్పు అని చెప్పే ధైర్యం (Whistleblower mindset) ఉండాలని విభీషణుడి పాత్ర చెబుతుంది.

అంతరాత్మ ప్రబోధం

రావణుడి సభలో అందరూ రావణుడిని పొగుడుతూ ఉంటే, విభీషణుడు ఒక్కడే "సీతను శ్రీరాముడికి అప్పగించు, లేకపోతే లంక నాశనం అవుతుంది" అని నిజం చెప్పాడు. చుట్టూ ఉన్న ప్రపంచం అంతా తప్పుడు దారిలో వెళ్తున్నా, మన అంతరాత్మ చెప్పే సత్యాన్ని నమ్మి ఒంటరిగానైనా నిలబడటం గొప్ప లక్షణం.

శరణాగతి

శ్రీరాముడి దగ్గరకు వచ్చినప్పుడు విభీషణుడు తన రాజ్యాన్ని, సుఖాలను ఆశించి రాలేదు. కేవలం అధర్మం నుండి విముక్తి కోసం 'శరణు' కోరాడు. శ్రీరాముడు కూడా విభీషణుడిని శత్రువు తమ్ముడిగా చూడకుండా, ఒక మిత్రుడిగా స్వీకరించాడు. విశ్వసనీయత (Trust) అనేది బంధుత్వం కంటే గొప్పది. ఒక వ్యక్తిలోని గుణాన్ని బట్టి అతనికి విలువ ఇవ్వాలి తప్ప, అతని నేపథ్యాన్ని బట్టి కాదు.

వ్యూహాత్మక సలహాదారు

యుద్ధంలో రావణుడి మర్మాలను, శత్రువు బలహీనతలను శ్రీరాముడికి వివరించి విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఒక మంచి సలహాదారు (Consultant/Mentor) ఒక వ్యవస్థను ఎలా కాపాడగలరో విభీషణుడి పాత్ర ద్వారా అర్థం చేసుకోవచ్చు. విభీషణుడు అంటే మనలోని "విచక్షణ". మనలో అహంకారం (రావణుడు) పెరిగినప్పుడు, దానిని ఎదిరించి మనల్ని సరైన మార్గంలో నడిపించే వివేకమే విభీషణుడు. 'ఇంటి దొంగ' అని కొందరు విమర్శించినా, రామాయణం ఆయనను ఒక 'భక్తుడిగా', 'ధర్మాత్ముడిగా' గౌరవించింది. సమాజం ఏమనుకుంటుందో అని భయపడి తప్పును

సహించాలా? లేక నిందలు ఎదురైనా ధర్మం వైపు నిలబడాలా? అన్న ప్రశ్నకు విభీషణుడే సమాధానం.

మండోదరి

రామాయణంలో మండోదరి పాత్ర అత్యంత వివేకవంతమైనది. ఆమె రావణుడి భార్య మాత్రమే కాదు, ఒక గొప్ప 'ధర్మ విమర్శకురాలు'. రావణుడి అంతటి పరాక్రమవంతుడిని సైతం ఎదిరించి, అతడు చేసేది తప్పని మొహం మీదే చెప్పగలిగిన ధైర్యం ఆమె సొంతం.

నిష్పాక్షికమైన సలహా

మండోదరి రావణుడిని ప్రేమించింది, కానీ అతని తప్పులను సమర్థించలేదు. సీతమ్మను అపహరించడం రాజ్యానికి, వంశానికి వినాశకరమని ఆమె పదేపదే హెచ్చరించింది. నేటి కాలంలో మన ఆత్మీయులు (కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు) తప్పుడు మార్గంలో వెళ్తున్నప్పుడు, కేవలం ప్రేమతో వారిని సమర్థించడం కంటే, మండోదరిలా నిజాయతీగా తప్పును ఎత్తిచూపడం (Constructive Criticism) నిజమైన హితం.

వివేకం, విచక్షణ

రావణుడు తన బలంతో గర్వపడితే, మండోదరి మాత్రం శ్రీరాముడి దైవత్వాన్ని, ధర్మాన్ని గుర్తించింది.

శత జయంతి సంస్మరణం

(28-03-2026)

శతకోటి వందనాలు

కీ.శే. శ్రీ మన్నవ శేషగిరి రావు

(B.Tech Asst. Prof, Ag.college)

23 మార్చి 1926-10 డిసెంబర్ 2013

స్వయంసేవక్:

గిండి చెన్నై (1942-45), (1945: ప్రథమ వర్ష శిక్షావర్గ)

బాపట్ల (1946-1972), తిరుపతి (1972-1986), హైదరాబాద్ (1994-2013)

భార్య: కీ.శే. శ్రీమతి మహాలక్ష్మి

కుమారులు: సత్యనారాయణ గౌతమ్ (పెద్దన్న) (సెల్:9394720297)

(లేట్) శ్రీనివాస గౌతమ్ (చిన్నన్న)

చంద్రశేఖర్ గౌతమ్ (బుల్లి అన్న)

రామకృష్ణ గౌతమ్ (బుజ్జి అన్న)

(లేట్) పాండు రంగ గౌతమ్ (బుజ్జి కన్నా)

వెంకటరమణ గౌతమ్ (కన్న బుజ్జి)

కుమార్తెలు: శ్రీమతి పోడూరి గాయత్రి (పెద్దక్క)

శ్రీమతి గాదిరాజు సావిత్రి (చిన్నక్క)

"నువ్వు గెలుస్తున్నది కేవలం మనుషులపైనే, కానీ ధర్మంపై కాదు" అని ఆమె రావణుడికి బోధించింది. అధికారం లేదా ధనం కళ్లకు గంతలు కట్టినప్పుడు, వాస్తవాలను (Reality Check) విశ్లేషించుకునే వివేకం ఉండాలి.

కష్టకాలంలో నిశ్చలం

యుద్ధంలో తన కుమారులు (ఇంద్రజిత్తు వంటి వారు), భర్త మరణిస్తారని తెలిసినా ఆమె తన బాధ్యతను వదలలేదు. లంక విచ్ఛిన్నమవుతున్నా ఆమె తన హుందాతనాన్ని కాపాడుకుంది.

సంక్షోభ పరిస్థితుల్లో భావోద్వేగాలకు లోనై పోకుండా, నిలకడగా ఉండటం (Emotional Intelligence) మండోదరి నుండి నేర్చుకోవచ్చు.

అంతర్గత సంఘర్షణ

ఒకవైపు భర్తపై అనురాగం, మరోవైపు అతడు చేస్తున్న అధర్మం పట్ల అసహ్యం–ఈ రెండింటి మధ్య ఆమె నలిగిపోయింది. అయినప్పటికీ ఆమె ధర్మం వైపు నిలబడటానికే ప్రయత్నించింది.

జీవిత పాఠం

కొన్నిసార్లు మనకు అత్యంత ప్రియమైన వారు తప్పు చేసినప్పుడు మనం తీసుకోవాల్సిన కఠినమైన నిర్ణయాలకు మండోదరి ఒక ప్రతీక.

మరికొన్ని కీలక పాత్రలు

శబరి నిరీక్షణ, స్వచ్ఛమైన ప్రేమ

శబరి ఒక సామాన్యమైన వృద్ధురాలు, కానీ ఆమె భక్తి అసామాన్యం. శ్రీరాముడు వస్తాడని తన గురువు చెప్పిన మాటను నమ్మి, ఏళ్ల తరబడి ఎదురుచూసింది. నేటి 'ఇన్‌స్టంట్' యుగంలో మనకు ఓపిక (Patience) నశిస్తోంది. శబరి పాత్ర మనకు 'నిరీక్షణ' విలువను, ఫలితం కోసం ఎదురుచూసే 'స్థిరత్వాన్ని' నేర్పుతుంది. నిష్కల్మషమైన మనసుతో చేసే ఏ పనైనా భగవంతుడికి చేరుతుందని ఆమె నిరూపించింది.

జటాయువు – సామాజిక బాధ్యత

రావణుడు సీతమ్మను అపహరించుకుపోతుంటే, తనకంటే బలవంతుడని తెలిసి కూడా జటాయువు అడ్డుకుంది. ప్రాణాలు పోతాయని తెలిసినా ఒక అబలను రక్షించడానికి పోరాడింది. సమాజంలో అన్యాయం జరుగుతున్నప్పుడు "నాకెందుకులే" అని మౌనంగా ఉండకుండా, మన శక్తి మేరకు స్పందించడం (Civic Duty) జటాయువు నుండి నేర్చుకోవాలి. ఓడిపోతామని తెలిసినా ధర్మం కోసం పోరాడటమే అసలైన విజయం.

కుంభకర్ణుడు–తప్పు తెలుసు కానీ...

కుంభకర్ణుడు మహా జ్ఞాని, రావణుడు చేసేది తప్పని అతడికి తెలుసు. కానీ, "అన్నయ్య కోసం నేను యుద్ధం చేయాలి" అనే తప్పుడు విధేయతతో ప్రాణాలు వదిలాడు.

ఒక సంస్థలో లేదా గ్రూపులో ఉన్నప్పుడు, వారు చేసే తప్పును సమర్థించడం ద్రోహమే అవుతుంది. విభీషణుడు ధర్మాన్ని ప్రేమిస్తే, కుంభకర్ణుడు వ్యక్తిని (రావణుడిని) ప్రేమించాడు. వ్యవస్థ కంటే వ్యక్తి ముఖ్యం అనుకోవడం వినాశకరమని ఈ పాత్ర హెచ్చరిస్తుంది.

మంథర – ప్రతికూల ప్రభావం

మంచి మనసున్న కైకేయిని తప్పుడు మాటలతో ప్రేరేపించి, రామాయణ మహా యుద్ధానికి బీజం వేసింది మంథర. మన చుట్టూ ఉండేవారు మన ఆలోచనలను ఎలా ప్రభావితం చేస్తారో మంథర పాత్ర చెబుతుంది. 'నెగటివ్ ఇన్‌ఫ్లుయెన్స్' చేసే

వ్యక్తులకు దూరంగా ఉండటం, మన విచక్షణను ఇతరులకు తాకట్టు పెట్టకపోవడం చాలా ముఖ్యం.

ఉడుత–చిన్న సహాయం, పెద్ద గుర్తింపు

వారధి కడుతున్నప్పుడు ఒక చిన్న ఉడుత తన శక్తి మేరకు సాయం చేసింది. శ్రీరాముడు దానిని ప్రేమతో నిమిరాడు. ఒక పెద్ద ప్రాజెక్ట్‌లో చిన్న పని చేసే వ్యక్తి కూడా ముఖ్యమే. ప్రతి చిన్న కాంట్రిబ్యూషన్–తోడ్పాటు (Small Acts of Kindness) గొప్ప మార్పునకు దారితీస్తుందని, దానికి ఇచ్చే గుర్తింపు టీమ్ స్పిరిట్–బృంద స్ఫూర్తిని పెంచుతుందని ఈ ఘట్టం చెబుతుంది.

"రామాయణం చదవడం అంటే మనల్ని మనం సంస్కరించుకోవడం."

తెరిగొప్పుల వి.ఎల్లెన్ మూర్తి
8008577834

“శాఖలు” పెరగడం అంటే జాతీయ దృక్పథం వృద్ధి చెందడమే

గత యేడాదిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సంస్థాగతంగా బాగా విస్తరించిందని సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసబలె అన్నారు. యేడాదిలోనే 6 వేల శాఖలు పెరిగాయని, 88 వేలకు చేరుకున్నాయని అన్నారు. అలాగే స్థలాలు కూడా వృద్ధి చెందాయని తెలిపారు. వీటితో పాటు సాప్తాహిక్ మిలన్‌ల సంఖ్య కూడా పెరిగిందన్నారు. అండమాన్, అరుణాచల్‌ప్రదేశ్, లేహ్ లాంటి మారుమూల సరిహద్దు ప్రాంతాలలో కూడా దైనందిన శాఖలు నడుస్తున్నాయని ప్రకటించారు. సంఘ కార్య శతాబ్దిలో ఈ విస్తరణ ప్రస్ఫుటంగా ద్యోతకం అవుతూనే ఉందన్నారు. అలాగే మారుమూల, సంక్లిష్ట గిరిజన ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్ విస్తరించింద న్నారు.

ఆర్ఎస్ఎస్ మూడు రోజుల అఖిల భారతీయ ప్రతినిధి సభ సమావేశాన్ని మార్చి 13న హరియాణా లోని పట్టి కల్యాణ (సమల్ఖా)లోని మాధవ్ సృష్టి ప్రాంగణంలో పరమపూజనీయ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్‌జీ, సర్‌కార్యవాహ దత్తాత్రేయ హోసబళే భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి సమావేశాన్ని ప్రారంభించారు.

మార్చి 15న సమావేశాలు ముగిసిన సందర్భంగా దత్తాత్రేయ హోసబళే, అఖిల భారతీయ ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశాలకు 1,487 మంది ప్రతినిధులు వచ్చారని, దేశ వ్యాప్తంగా 46 ప్రాంతాల నుంచి ప్రతినిధులు వచ్చారన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల విస్తరణను సమీక్షించామని, ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరం సందర్భంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలపై సమీక్ష కూడా జరిగిందన్నారు. ఈ చర్చ జరుగుతున్న సమయంలో ఆర్ఎస్ఎస్ సంస్థాగత దృక్పథం, సామాజిక అంశాలను కూడా పరిగణనలోకి తీసు కున్నామని వివరించారు. అలాగే పంచ పరివర్తన మాధ్యమంగా సమాజంలో సానుకూల మార్పును ప్రేరేపించడం కూడా చాలా ముఖ్యమన్నారు.

ప్రస్తుతం 55,683 స్థానాలలో 88,949 ఆర్ఎస్ఎస్ శాఖలు నడుస్తున్నాయని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ పరిభాషను వివరించారు. పట్టణ ప్రాంతాలలో సాధారణంగా 10 వేల నుంచి 12 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని బస్తీ అని పిలుస్తామని, అలా అయినా ఒక నగరంలో దాదాపుగా 30 వేల నుంచి లక్షల వరకూ జనాభా ఉంటుందన్నారు. ఐదు లక్షలకు పైగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లను మహానగర్‌గా పిలుస్తామని, ఆర్ఎస్ఎస్ సంస్థాగత దృక్పథంలో, జనాభా పరిమాణం కూడా ఒక కారకంగా ఉన్నప్పటికీ, కనీసం 50 శాఖలు అక్కడ పనిచేస్తున్నప్పుడు ఆ నగరాన్ని మహానగర్‌గా పరిగణిస్తామని వివరించారు.

అయితే శాఖలను విస్తరించడం అంటే కేవలం

సంఖ్యను మాత్రమే పెంచడం తమ ఉద్దేశం కాదని నొక్కి చుప్పారు. శాఖ ఎక్కడ ఉంటుందో అక్కడ స్వయంసేవకులు జాతీయ దృక్పథాన్ని అభివృద్ధి చేస్తూ ఉంటారన్నారు. స్వయంసేవకులు ఒకే భాష, ప్రాంతీయ గుర్తింపునకు పరిమితం కారని, దేశం మొత్తాన్ని సమగ్రంగా చూస్తారన్నారు. స్వయంసేవకులు కుల, సమాజ గుర్తింపులకు అతీతంగా ఆలోచిస్తారని, మొత్తం సమాజం పట్ల విస్తృత శ్రద్ధను పెంపొందించుకుంటారని తెలిపారు. దేశం మనకు ప్రతిదీ ఇస్తుందని, మనం కూడా దేశానికి ఏదైనా తిరిగి ఇవ్వాలి అన్న దృక్పథంతో ఉంటారన్నారు. ఈ సేవా స్ఫూర్తి నిత్య శాఖ ద్వారానే వృద్ధి చెందుతుందని తెలిపారు.

అయితే విస్తరణ మాత్రమే సరిపోదని, స్వయంసేవకుల నాణ్యతా ప్రమాణాలు కూడా పెరగాలని నొక్కి చెప్పారు. స్వయంసేవకులు లోతైన

: హోసబళే

సామాజిక దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, అనేక మందితో సంబంధాలను ఏర్పర్చుకోవాలని, నిర్మాణాత్మక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

అలాగే భారత దేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక జీవితం గురించి సరైన దృక్పథాన్ని కూడా అలవర్చుకోవడం మరో ముఖ్య లక్ష్యమని తెలిపారు. వలసవాద ఆలోచనా వారసత్వాన్ని ఈ సమాజం అధిగమించాలని, విశ్వవిద్యాలయాలు, పాఠ్యపుస్తకాలు, మేధో వేదికలు, మీడియా, సాహిత్యంలో ఇటువంటి చర్చలు జరగాలని అభిప్రాయపడ్డారు.

భారతీయత, హిందూత్వ వంటి భావనలను కేవలం తాత్విక ఆలోచనలుగా కాకుండా నాగరిక జీవన విధానంగా అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు.స్వామి వివేకానంద, దయానంద సరస్వతి వంటి ఆలోచనాపరులు పూర్వ కాలంలోనే ఇటువంటి మేధోపరమైన మేల్కొలుపును ప్రారంభించారని గుర్తు చేశారు.

ప్రపంచానికి ఆవశ్యకమైన, సకారాత్మకమైన ఆలోచనా విధానం మనం కలిగి ఉండాలి. ఉదాహరణకు జీ- 20 సదస్సు వేదికగా వసుధైక కుటుంబకం అన్న సందేశాన్ని భారత్ పంపిందన్నారు. కేవలం స్వయంసేవకులు మాత్రమే దేశం పట్ల అంకిత భావంతో ఉన్నారని తావెన్నడూ చెప్పుకోవడం లేదని, అలా భావించడమూ లేదని స్పష్టతనిచ్చారు. దేశ వ్యాప్తంగా అనేక సంస్థలు, వ్యక్తులు తమ మేధస్సును, ప్రతిభను, తెలివితేటలను సామాజిక,జాతీయ ప్రయోజనాలకు అంకితం చేస్తున్నారన్నారు. ఈ సజ్జన శక్తిగా పిలువబడే వీరందరి మధ్య సమన్వయం పెరిగితే సామాజిక పరివర్తన మరింత బలోపేతం అవుతుందన్నారు.

2025 విజయదశమి నుండి దేశమంతటా శతాబ్ది కార్యక్రమాలు చాలా చోట్ల ప్రారంభమైనాయి. అనేక స్థలాలలో ప్రతిష్టిత వ్యక్తులతో చర్చా గోష్టి జరిగింది. ఇప్పటివరకు జరిగిన హిందూ సమ్మేళనాలలో సాధుసంతులు మొదలుకొని, సామాన్య ప్రజలవరకు అందరూ విశేషంగా పాల్గొంటున్నారు. పరమపూజనీయ సర్‌సంఘచాలక్ పోర్టుబ్లెయిర్‌లో పాల్గొన్న హిందూ సమ్మేళనంలో అండమాన్‌లోని 9 ద్వీపాల నుండి 13వేల మంది పాల్గొన్నారు.

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇప్పటివరకు 21 సమ్మేళనాలు జరుగగా 37వేమంది పాల్గొనడం విశేషం. ఎందుకంటే అండమాన్, అరుణాచల్ లాంటి చోట్ల సుదూర గ్రామాల నుంచి రావాలి, రవాణా సౌకర్యం చాలా తక్కువ. అలాంటి చోట కూడా శతాబ్ది కార్యక్రమాలకు మంచి స్పందన కలగడం గొప్ప విశేషం. యువకుల కొరకు కూడా అనేక కార్యక్రమాలు కూడా యోజన చేయబడుతున్నాయి.

ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశమంతా 75చోట్ల ప్రశిక్షణ వర్గ(ట్రైనింగ్ క్యాంప్)లు జరుగబోతున్నాయి.

శ్రీ సంత్ రవిదాస్ 650వ జయంతితో ముడిపడి ఉన్న కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు, సాధువులను స్మరించుకోవడం అంటే కేవలం భక్తితో కూడినది కాదని, వారి బోధనలను సమాజంలో అమలు చేయడం అని అన్నారు. అలాంటి వ్యక్తిత్వాలు కేవలం చిత్రపటాలలో లేదా చరిత్ర పుస్తకాలలో మాత్రమే ఉండడం కాదని, నేటికీ ప్రజలకు స్ఫూర్తిమంతం అని అన్నారు.

సంత్ శ్రీ రవిదాస్ జీవనం సర్వులకూ అనుసరణీయం

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్‌కార్యవాహ దత్తాత్రేయ హోసబళే సంత్ శిరోమణి సద్గురు శ్రీ రవిదాస్ 650వ జయంతి సందర్భంగా భారతీయ ఆధ్యాత్మిక మార్గంలో వారి విశిష్టత, జీవన విశేషాలను ప్రస్తావిస్తూ ప్రత్యేక ప్రసంగం చేశారు. హరియాణాలోని సమాల్ఖాలో ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ ప్రతినిధి సభ సమావేశాల్లో మార్చి 14వ తేదీన సర్‌కార్యవాహ ప్రసంగం యథాతథంగా...

"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంత్ శిరోమణి సద్గురు రవిదాస్‌జీ 650వ జయంతి సందర్భంగా వారికి భక్తిపూర్వక నివాళులు అర్పిస్తోంది. మన గొప్ప సంత్ సంప్రదాయం భారత దేశానికి దేవుడు ఇచ్చిన విశిష్ట కానుక. మన సుదీర్ఘ చరిత్రలో, ఈ గొప్ప సంత్ సంప్రదాయం సమాజంలో దైవారాధన, భక్తి భావాన్ని మేల్కొల్పడమే కాకుండా, సామాజిక దురాచారాలను, వివక్షను నిర్మూలించి సామరస్య పూర్వక సమాజాన్ని బలోపేతం చేయడానికి కృషి చేసింది. అదే సమయంలో, విదేశీ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడటానికి సమాజాన్ని చైతన్యవంతం చేసింది. ఈ గొప్ప సంత్ సంప్రదాయంలో సంత్ శ్రీ రవిదాస్‌జీ కి విశిష్ట స్థానం ఉంది. ఆయన కర్మశీల జీవితం, కృషి మనందరికీ స్ఫూర్తిదాయకం. గృహస్థుగా ఉంటూనే ప్రాపంచిక విషయాలకు దూరంగా ఉండి, సాధు-సంతుల పట్ల భక్తిని, దీనజనుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండటం ఆయన సహజ స్వభావం. ఆయన ఆధ్యాత్మి కతతో నిండినవారు. సమాజంలో శ్రమకు గౌరవాన్ని, స్వచ్ఛమైన, పారదర్శకమైన ప్రవర్తన ప్రాముఖ్యతను ఆయన పునఃస్థాపించారు.

సంత్ శ్రీ రవిదాస్ భక్తి మార్గంలో గొప్ప సంత్. ఆయన సమాజంలో కొత్త చైతన్యాన్ని నింపారు. పుట్టుక ఆధారంగా వచ్చే హెచ్చుతగ్గులను తిరస్కరించి, ప్రవర్తననే శ్రేష్ఠతకు కొలమానంగా భావించారు. మూఢనమ్మకాలు, దురాచారాల నుండి సమాజానికి విముక్తి కలిగించడంలోను, కాలం చెల్లిన సంప్రదాయాలను వదిలివేసి, సమకాలీన సామాజిక మార్పులను స్వీకరించేలా సమాజాన్ని సిద్ధం చేయడంలోను ఆయన చారిత్రక పాత్ర పోషించారు. సంత్ శ్రీ రవిదాస్ ఆలోచనల ప్రాముఖ్యతను గుర్తించి, శ్రీ గురు గ్రంథ సాహిబ్‌లో ఆయన రాసిన 41 వాణీలను (రచనలు లేదా స్వరకల్పనలు) 'శబద్' రూపంలో చేర్చారు.

సాధారణ కుటుంబ నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, సంత్ శ్రీ రవిదాస్ దైవభక్తి, సేవా భావం, సమాజం పట్ల నిష్కల్మషమైన ప్రేమ కారణంగా కాశీలోని విద్వాంసులు సహా సమాజం లోని అన్నివర్గాలవారు ఆయన గొప్పతనాన్ని అంగీకరించారు. కాశీ రాజు, ఝాలీ రాణి, సుప్రసిద్ధ కృష్ణ భక్తురాలు మీరాబాయి వంటి రాజకుటుంబీకులు కూడా ఆయనను తమ గురువుగా స్వీకరించారు. గురు-శిష్య సంబంధంగా సంత్ శ్రీ రవిదాస్ - మీరాబాయిల బంధం 'నిర్గుణ', 'సగుణ' భక్తి ధారల సమ్మేళనం. అలాగే కుల వివక్షను నమ్మే వారికి ఇది ఒక గొప్ప పాఠం.

ముస్లిం దురాక్రమణదారుల అరాచకాలు సాగుతున్న ఆ కఠిన కాలంలో, భక్తి ధారను ప్రవహింపజేస్తూ సంత్‌శ్రీ రవిదాస్‌జీ ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పారు, ప్రజలను ధర్మపాలన చేయమని కోరారు. సద్గురు సంత్ శ్రీ రవిదాస్ జీని ముస్లిం మతంలోకి మార్చడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. కానీ ఆయన భక్తి, ఆధ్యాత్మిక సాధనకు ప్రభావితులై, ఆయనను మతం మార్చాలనుకున్న వారే ఆయనకు అనుయాయులుగా మారిపోయారు.

ప్రస్తుత కాలంలో వివిధ విభజన శక్తులు ప్రజలను కుల, వర్గాల పేరుతో విడదీయాలని చూస్తున్నప్పుడు, పూజ్య సంత్‌శ్రీ రవిదాస్‌జీ జీవిత సందేశాన్ని అర్థం చేసుకుని, మనమందరం దేశం, సమాజం ఐక్యత కోసం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాల్సిన అవసరం ఉంది." ★



మార్క్సిజం-శ్రీరామరాజ్యం

పార్లమెంటు ఏర్పడిన తీరు

పదిహేడో శతాబ్దంలో పార్లమెంటు ఉనికిలోకి వచ్చింది. ప్రాకృతిక స్థితిలో మానవుడు పాటించిన నైసర్గిక నియమాలను పరిగణనలోకి తీసుకుంటూనే... చట్టాల రూపకల్పనకు, కార్యనిర్వహణకు ఒక వ్యవస్థను ఇంగ్లండ్‌లో రూపొందించారు. ఇది పూర్తిగా రక్తపాత రహిత ఉద్యమం ద్వారా నెరవేరడం విశేషాంశం.

రాజతంత్రం ఒడంబడిక మూలంగా ఏర్పడిందే అనే సిద్ధాంతానికి చెందినవాడు జాన్ లాంక్ (1632-1704). అతడు రాజతంత్రం పరిమితులకు లోబడి ఉంటుందని విశ్వసించేవాడు. అతడి తండ్రి 'ప్యూరిటన్' సంప్రదాయాన్ని పాటించేవాడు. లాంక్ 1688నాటి రక్తపాత రహిత ఉద్యమాల కాలానికి చెందిన దార్శనికునిగా పేరెన్నిక గన్నాడు. ఇంగ్లండ్ రాజైన రెండో జేమ్స్ పదవీచ్యుతుడైన పిమ్మట విలియం - మేరీ ఆ పదవిని చేపట్టారు. 'రాయిటస్ చట్టం', 'యాక్ట్ ఆఫ్ సెటిల్మెంట్'ల ద్వారా కార్యనిర్వహణ చేసే పార్లమెంట్ ఏర్పడింది. ఆ పార్లమెంటుకు కోశాగారం, రాజ్యనీతి, సేనలపై పూర్తి నియంత్రణ అప్పగించబడింది. అలా రక్తపాత రహిత ఉద్యమం ద్వారా పార్లమెంట్ రాజసత్తను ధరించేదిగా మారింది. రాజు కేవలం విధానపరమైన వ్యక్తిగా మిగిలిపోయాడు. అక్కడ ఒక రకంగా ప్రజాస్వామ్యం ఏర్పడింది.

లాంక్ కూడా ప్రాకృతిక స్థితిని, రాజ్యం ఏర్పాటును అంగీకరిస్తాడు. అతడి అభిప్రాయంలో మానవుడు వివేకశీలుడు, సంఘజీవి. 'సత్యం పలకడమే విధాయకం. అబద్ధం చెప్పడం మహా పాపం' వంటి నైసర్గిక నియమాలను పాటించడం అవసరం అని భావిస్తాడు. అతడి దృష్టిలో అన్ని రకాల హేతువుల చేత ప్రాణులకు శాంతి, స్వతంత్రత, సౌభ్రాతృత్వం వంటివన్నీ ఇప్పటికీ మిగిలే ఉన్నాయి. అతడి దృష్టిలో 'సృష్టికర్త భూమిని, వివిధ పదార్థాలను అందరికోసమూ అనే ఉద్దేశ్యంతో సృష్టించాడు. దాంతోపాటే శ్రమశక్తిని కూడా ప్రదానం చేశాడు. వీటిద్వారా అందరికోసం సృష్టించబడిన వస్తువుల నుంచి కొన్నింటిని మనకోసం ఉపయోగయోగ్యంగా మలచుకుంటాం. అదే ఆ వ్యక్తి వ్యక్తిగత సంపద అవుతుంది. ఉదాహరణకి నదులలోని నీరు అందరిదీ; ఎవరైనా ఒక వ్యక్తి ఆ నది నీటినుంచి ఒక బిందెడు నీళ్లు తీసుకుపోయి, తన ఇంటిలో నిల్వ చేసుకుంటే అది అతడి వ్యక్తిగత సంపద అవుతుంది. శ్రమను పెట్టుబడిగా చేసుకోవడం ద్వారా ఏ వస్తువైనా వ్యక్తిగత సంపదగా మారుతుంది. ప్రాకృతిక మానవులు వివేకశీలురు, సంఘజీవులు కావడంతో పాటుగా నైతికత కూడా కలిగినవారు. నైతికత కలిగిన నైసర్గిక నియమాలను అనుసరించేవారు.'

హాబ్స్ కు వ్యతిరేకంగా లాంక్ ఇలా చెప్పాడు... 'మానవులు వ్యక్తిత్వాన్ని, వ్యక్తిగత సంపత్తిని, అధికారాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునేవారు. అట్టి స్థితియందు సుఖము, శాంతి, స్వతంత్రత, సౌభ్రాతృత్వం ఉండేవి. లాంక్ చెప్పిన ఈ భావన భారతీయుల భావనకు దగ్గరగా ఉంటుంది.

భారతీయుల దృష్టికోణంలో మొట్టమొదట రాజ్యం, రాజు, దండవిధానం ఏవీ లేవు. లేకపోయినప్పటికీ ఎవరూ దండనార్హులుగా కూడా ఉండేవారు కాదు. అందరూ పరస్పరం పోషకులుగా ఉండేవారు. ఏ ఒక్కరూ ఇతరుల సంపత్తిని దోచుకునే వారు కాదు. అందరూ ధర్మనియంత్రణ కలిగి, ధర్మయుక్తులై కలిసికట్టుగా పనిపాటలు చేసుకునేవారు.

లాంక్ అభిప్రాయంలో, '[ప్రాకృతిక స్థితిలో కొన్నేళ్లు గడిచిన తరవాత సుఖమయ, న్యాయపూర్ణ జీవనంలో కూడా బాధలు ఉత్పన్నం అయ్యాయి. వ్యక్తులు అజ్ఞానులుగా పక్షపాతులుగా మారారు. అధ్యయన శూన్యులు కావడం వల్ల వారికి నియమాల జ్ఞానం కలగలేదు. అందరికీ ఏకపక్ష నియమాలే వర్తించసాగాయి. అందువల్ల నియమాలు లిఖిత రూపంలో ఉండడం ఆవశ్యకం అయింది. ఒక నిష్పక్ష న్యాయాధీశుని గురించిన ఊహలు కొనసాగాయి. నిర్ణయాలను కార్యాన్వితం చేయడానికి పోలీసుల అవసరం కూడా ఏర్పడింది. అప్పుడు ఒడంబడికతో ఏర్పడిన 'అనుబంధాల ద్వారా' సభ్యసమాజ నిర్మాణం జరిగింది.'

అంతేకాకుండా, 'వ్యక్తులు తమవైన అన్ని అధికారాలనూ సభ్యసమాజానికి సమర్పించారు. నైసర్గిక నియమాలను అనుసరించి సభ్యసమాజానికి వలసిన నియమాల నిర్మాణము కావించి... నిశ్చయంగా నిష్పాక్షికులైన న్యాయాధీశులను నియమించుకోవడం... ఆయన నిర్ణయాల అనుసారంగా కార్యాలను చేపట్టడానికి తగిన అధికారాలను అప్పగించారు. కానీ నైసర్గిక నియమాలను ఉల్లంఘించడానికి, వ్యక్తిగత సంపదలకు హాని కలిగించడానికి తగిన అధికారాన్ని ఆ సమాజానికి అప్పగించలేదు.'

లాంక్ ఈ నైసర్గిక నియమాలను సర్వవ్యాపకాలుగా, సర్వోపరిగా అంటే అన్నింటికంటే పైనున్న వాటిగా పేర్కొన్నాడు. వ్యక్తిగత సంపదలను సంరక్షించడం కోసమే జనులు సభ్యసమాజాన్ని స్థాపన చేశారు. అంతేకాకుండా అసౌకర్యం కలగచేస్తున్నట్లుగా చెప్పబడుతున్న మూడు అధికారాలను మాత్రమే త్యాగం చేయడానికి పూనుకున్నారు. కార్యనిర్వహణలో బహుజనుల మద్దతు స్వీకరించి నడుచుకోవాలనే నియమాన్ని ఏర్పరిచారు. ఇక్కడ సభ్యసమాజం అనేది కొందరు వ్యక్తుల సమూహం.

కానీ ఇట్టి సమూహానికి అసౌకర్యాన్ని కలగచేసే వాటిని దూరం చేయడంలో అసమర్థతలు ఎదురయ్యే సందర్భాలు అనుభవంలోకి వచ్చాయి. కారణం ఏమిటంటే, వందలాదిమంది వ్యక్తులు, నియమాల నిర్మాణం మాత్రమే చేయగలుగుతారు. న్యాయాలయాలు, కార్యపాలికల నిర్వహణ వారు చేయలేరు. అందువల్ల సభ్యసమాజం ఏం చేసిందంటే... వ్యవస్థాపకుల సభను, విధానసభను వేర్వేరుగా స్థాపించింది. పార్లమెంటు ఒకస్థాయి కార్యపాలికలను నియమిస్తుంది. వారు చేయాల్సిన పని... చట్టాలను ఆచరణలోకి తీసుకురావడం. పార్లమెంటు ద్వారా నియుక్తులైన న్యాయాధీశులు నైసర్గిక నియమాలపై ఆధారపడి లిఖిత నియమావళిని రూపొందిస్తారు. ఈ విధంగా పార్లమెంటు, కార్యపాలికలు, న్యాయపాలికలు... రాజ్యానికి ఉన్న మూడు అంగాలుగా నిరూపితమయ్యాయి.

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'కూల్చివేతల సర్కారు'గా పరిణామం చెందుతోంది. దశాబ్దాలుగా నివసిస్తున్న ఇళ్లను బుల్డోజర్లు, జేసీబీలతో కూల్చివేస్తోంది. ప్రభుత్వ పాలన, ప్రజాసంక్షేమాల కంటే కూల్చివేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. పదులు, వందలు కాదు.. వేలు, లక్షల నివాస గృహాలను కూల్చివేసే బలవంతపు చర్యలు కొనసాగుతున్నాయి. లక్షల కుటుంబాలు పిల్లా పాపలతో అరిగోస పడే పరిస్థితిని ప్రభుత్వం తీసుకువస్తోంది.



కూల్చివేతల సర్కారుపై నిర

నిరసనలు, ఆందోళనలు, ప్రతిఘటనలు, విజ్ఞప్తులు, విన్నపాలు ఏవీ ప్రభుత్వాన్ని కదిలించ లేకపోతున్నాయి. ఈ కూల్చివేతలను అమలు చేసి తీరతామంటూ ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సందర్భంలోనూ చెబుతున్నారు. ఫలితంగా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత గూడుకట్టు కుంటోంది. బీజేపీ సహా ఇతర ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని "కూల్చివేతల సర్కార్"గా అభివర్ణిస్తు న్నాయి. కానీ, ప్రభుత్వం మాత్రం అభివృద్ధి, పర్యా వరణ పరిరక్షణ కోసం, ఆక్రమణలను తొలగించడం తప్పనిసరి అని సమర్థించుకుంటోంది.

అప్పుడు సక్రమం - ఇప్పుడు అక్రమం?

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూముల బదలా యింపులు జరిగాయి. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చాయి. విద్యుత్ విభాగం కరెంటు కనెక్షన్లు ఇచ్చింది. వాటర్ బోర్డు నీటి నల్లాలు బిగించింది. ఇవన్నీ ప్రభుత్వ అధికారులే చేశారు. అధికారికంగానే అనుమతులు ఇచ్చారు. సదుపాయాలు కల్పించారు. వీటన్నింటికీ పన్నులు, బిల్లులు కచ్చితంగా వసూలవుతున్నాయి. కానీ, ఇప్పుడు ఉన్న ఫళంగా వచ్చి.. ఆక్రమణలు అదే ప్రభుత్వం కూల్చివేస్తుంటే 'కంచే చేను మేసిన చందం'గా ఉందన్న ఆరోపణలు, ఆక్రోశాలు పెల్లుబుకుతున్నాయి. రాజకీయంగా చూస్తే విపక్షాల నిరసనలు, ఉద్యమాలను కూడా సర్కారు లెక్కచేసే పరిస్థితులు కనిపించడం లేదు.

హైడ్రా పేరుతో అతలాకుతలం

హైడ్రా, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, భూదాన్ భూముల్లో ఆక్రమణలు.. ఇలా పేరు ఏదైనా సర్కారు మాత్రం కూల్చివేతల పాట పాడుతోంది. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లోని చెరువులన్నింటినీ సుందరీకరిస్తామని, పునర్వైభవం తీసుకొస్తామని చెప్పినప్పుడు అంతా సంతోషించినప్పటికీ.. ఇప్పటివరకు జరిగిన కూల్చివేతల్లో సామాన్యులు, నిరుపేదలు, కూలీలు తామ దశాబ్దాలుగా ఉంటున్న ఇళ్లు కోల్పోతూ నిలువ నీడలేని పరిస్థితి ఏర్పడింది. అయితే బడాబాబులు, పెద్ద తలకాయల ఆక్రమణలు మాత్రం కూల్చిన దాఖలాలు ఇప్పటివరకూ కనిపించలేదు. పైగా.. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా హైడ్రా బలగాలు తెల్లవారకముందే సూర్యోదయానికి ముందే ఆయా కాలనీల్లో వాలిపోతున్నాయి.

బాధితులకు సమాధానం చెప్పే యంత్రాంగం గానీ, బాధ్యతాయుత బృందాలు గానీ కానరావడం లేదు. ఈ కూల్చివేతల వ్యవహారంపై ఎంతగా విమర్శలు వచ్చినా, ప్రతిపక్షాలు ఉద్యమాలు చేపట్టినా, బాధితులు ఎంత మొత్తుకున్నా.. ప్రభుత్వం మాత్రం కనికరించడం లేదు.

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (HYDRAA) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నా మని ప్రభుత్వం చెబుతుండగా, ప్రభుత్వం పన్నులు, బిల్లులు పక్కాగా వసూలు చేస్తూ ఇంతకాలం ఇన్నాళ్లు సక్రమమైనవిగా పరిగణించగా ఇప్పటికిప్పుడు అక్రమం ఎలా అయ్యాయంటూ ప్రశ్నలను ఎక్కుపెడుతున్నారు బాధితులు. ప్రధానంగా మొదట్లో రియల్ ఎస్టేట్ రంగంలో దడ పుట్టించిన ఈ చర్యలు, ముఖ్యంగా జల వనరుల సమీపంలోని భవనాలపై దృష్టి సారించాయి. చట్టవిరుద్ధమైన నిర్మాణాలపైనే కఠినంగా వ్యవహరిస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ, నగర అభివృద్ధి ఈ ప్రాజెక్టు లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. అమ్మినవాళ్లు, అక్రమార్కులు, అధికారులు అందరూ బాగానే ఉన్నారు. జీవితమంతా కష్టపడి సంపాదించుకున్న సొమ్ముతో, కుటుంబసభ్యుల ఆభరణాలు కుదువపెట్టి తెచ్చిన సొమ్ముతో, బ్యాంకు రుణాలతో ఇళ్లను కొన్నవారి పరిస్థితే అగమ్యగోచరంగా తయారవుతోంది. ఈ వ్యవహారాల్లో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పలుమార్లు హైడ్రాకు మొట్టికాయలు వేసింది. దుందుడుకు చర్యలపై మందలించింది. తమ ఎదుట హాజరు కావాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశించింది. దాంతో కొంతకాలం పాటు నిలిచిన కూల్చివేతలు మళ్లీ ఏదో ఒక ప్రాంతంలో ఒక్కసారిగా ప్రత్యక్షమవుతున్నాయి.

మూసీ ప్రాజెక్టు పేరుతో నిండా ముంచుతున్నారు

మూసీ నదీప్రక్షాళన, సుందరీకరణ పేరుతో ప్రభుత్వం చేపడుతోన్న కూల్చివేతలు అందరి గుండెలనూ పిండేస్తున్నాయి. మూసీ నది బఫర్ జోన్‌లో ఉన్నాయంటూ నగరం పరిధిలోని నది పొడవునా కూల్చివేతలకు పూనుకుంది. 2012లో సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన మార్గదర్శకాలకు

అనుగుణంగా మూసీ, ఈసా నదుల బఫర్ జోన్లలో, నదీగర్భంలోని ఆక్రమణలను తొలగించడమే తమ లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంటోంది. దీని ప్రకారం చిన్న నివాస గృహాల నుంచి భారీ నిర్మాణాలు దాదాపు లక్షన్నర నేలమట్టం అవుతాయని అంచనా. అవసరమైన అన్ని రకాల పత్రాలు, అనుమతులు కలిగిఉన్నప్పటికీ, సరైన సమాచారం లేకుండా కూల్చివేతలు చేపట్టడంతో పెద్ద సంఖ్యలో కుటుంబాలు నిరాశ్రయమవుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇళ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని, మరోచోట ప్రత్యామ్నాయ

ఏర్పాట్లు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా,అర్హులను నిర్ధారించే వ్యవస్థలో అక్రమాలు చోటు చేసుకుంటాయని, నిజమైన బాధితులు నష్టపోతారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

భూదాన్ భూముల పేరుతో కూల్చివేతలు

ఇక, ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల ఆక్రమణల పేరుతో ప్రభుత్వం కూల్చివేతలకు పాల్పడుతోంది. వందల సంఖ్యలో నివాస గృహాలను కూల్చివేసింది. అవి అక్రమ నిర్మాణాలని చెబుతోంది. మరి.. అక్రమంగా నిర్మించుకున్నవైతే వీటికి అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు? ఇన్నేళ్లుగా ప్రభుత్వం ఇంటి పన్నులు ఎందుకు వసూలు చేస్తోందన్న ప్రశ్నలకు సమాధానం కరవవుతోంది.

ఖమ్మం శివారు వెలుగుమట్లలోని వినోభా నవోదయ కాలనీలో పదిహేను సంవత్సరాలకుపైగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లు, గుడిసెలను ప్రభుత్వం భారీగా పోలీసులను మోహరించి రాత్రికి రాత్రే ఖాళీ చేయించడం సంచలనంగా మారింది. అడ్డుకునేందుకు బాధితులు చేసిన నిరసన సైతం ఎలాంటి ప్రయోజనం ఇవ్వలేదు. ఈ చర్యపై అన్ని వర్గాల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దాల క్రితం ఆచార్య వినోబాభావే దేశవ్యాప్తంగా చేపట్టిన భూదాన్ ఉద్యమంతో స్ఫూర్తితో పొందిన కొందరు దాతలు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సుమారు 31 నుంచి 60 ఎకరాల ప్రభుత్వానికి ఇచ్చారు. భూమి లేని నిరుపేదలకు ఒక గూడు దొరుకుతుందన్నది వారి ఆశయం. కాలక్రమేణా ఖమ్మం నగరం విస్తరించడం, నగరంలో కొత్త కలెక్టరేట్ కూడా ఈ ప్రాంతానికి అత్యంత సమీపంలోనే నిర్మితమవడంతో అక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఎకరాకు రూ.10 కోట్లకుపైగా పెరిగింది. మొత్తం భూమి విలువ సుమారు 250 నుంచి 300 కోట్ల రూపాయలు కావడంతో అధికార యంత్రాంగం దీనిపై కన్నేసిందన్న విమర్శలు వస్తున్నాయ్.

భూదాన్ బోర్డు నుంచి ఈ భూమి ఎవరికీ అధికారికంగా కేటాయించలేదని, కొందరు దళారులు నకిలీ పత్రాలతో ఇక్కడ పేదలను చేర్పించి పెద్దమొత్తంలో డబ్బు వసూలు చేశారని ప్రభుత్వం వాదిస్తోంది. ఇక్కడి భూమి విలువ ఎకరాకు 10 కోట్లకుపైగా పెరిగింది. గత నెల అంటే ఫిబ్రవరి 24న పెద్ద ఎత్తున ఇళ్లు కూల్చివేసారు. మూడు జిల్లాల నుంచి సుమారు 1,000 మందికి పైగా పోలీసుల పహారాలో, ఎస్.డి.ఆర్.ఎఫ్ (SDRF) బృందాల సమక్షంలో డజన్ల కొద్దీ జెసిబిలతో ఇళ్లను నేలమట్టం చేశారు. మహిళలు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, కొందరు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడినా యంత్రాంగం వెనకడుగు వేయలేదు.

శారదా పీఠం భూములకూ ఎసరు?

ఈ కూల్చివేతల అంశం కేవలం నిరుపేద, సాధారణ, మధ్యతరగతి ప్రజలకే పరిమితం కాలేదు. హైదరాబాద్‌లోని శారదా పీఠం భూముల స్వాధీనానికి దృష్టి సారించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలోని సర్వేనంబరు 240లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండెకరాల భూమిని కేటాయించగా, శారదా పీఠం ఆ భూమి చుట్టూ ప్రహరీ నిర్మించుకొని , రాజశ్యామల ఆలయ నిర్మాణాన్ని కూడా శరవేగంగా కొనసాగిస్తోంది.

జలమండలి రిజర్వాయర్ కోసం ఆ భూమి అవసరమవుతుందంటూ అక్కడి నిర్మాణాల కూల్చివేతకు అధికారులు సర్వ సన్నద్ధమయ్యారు. విషయం తెలిసిన ప్రతిపక్షాలు ఆ పీఠానికి, స్వామీజీలకు సంఘీభావం ప్రకటించడంతో పాటు.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గారు. ఫిబ్రవరి 28వ తేదీన ఈ హైడ్రామా అంతా మీడియాలో ప్రసారంకావడంతో, ఆ సాయంత్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేరుకొని 'అధికారుల అత్యుత్సాహం, సమాచార లోపం వల్లనే ఇది జరిగింది. శారదా పీఠం భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకోబోదు..' అని స్పష్టమైన ప్రకటన చేశారు. ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రి శ్రీధర్ బాబును మరుసటిరోజే శారదా పీఠానికి పంపించారు. ఆయన శారదా పీఠంలో పర్యటన అనంతరం ఈ అంశంపై విస్పష్టమైన ప్రకటన చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుపై ప్రభావం?

కూల్చివేతల విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందంటున్న ప్రభుత్వం మానవీయ కోణాన్ని విస్మరిస్తోందని, బాధితుల మధ్య కూడా వ్యత్యాసం చూపిస్తోందన్న ప్రచారంతో సామాన్యుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. ముఖ్యంగా మధ్య తరగతి, పేద వర్గాల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలుగుతోంది. అదే ప్రజల్లోకి వెళితే దీర్ఘకాలంలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదంటున్నారు. ఖమ్మం, హైదరాబాద్ మూసీ తీరంలో బాధితుల నిరసనలు ఉధృతం కావడం, వారికి బీజేపీ ఇతర పక్షాలు మద్దతు ఇవ్వడం ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా పరిణమించింది. బాధితుల విషయంలో బీజేపీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని మరీ ఆ ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేసింది. బాధితులకు అండగా నిలుస్తామని ప్రకటించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు. శారదా పీఠాన్ని కూడా సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తమ నిరసనను తెలియజేశారు.

తుషార్ గాంధీ ట్వీట్

మరోవైపు.. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్‌లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 'గాంధీ సరోవర్' ప్రాజెక్టు కోసం ఇళ్లను కూల్చివేయడంపై, మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజలను నిర్వాసితులను చేసి గాంధీ విగ్రహాన్ని పెట్టడం గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధమని, ప్రాజెక్టుపై పునరాలోచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. విగ్రహాల కంటే ప్రజల కనీస అవసరాలే ముఖ్యమని గాంధీజీ నమ్మేవారని, అటువంటిది ఆయన విగ్రహం కోసమే పేదల ఇళ్లను తొలగించడం ఆయన సిద్ధాంతాలకు విరుద్ధం' అని తుషార్ గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068



వైసీపీ పాలన నిర్మాణాలపై 'కాగ్'

పోలవరం బహుళార్థ సాధక సాగునీటి పథకం యావత్ తెలుగు ప్రజల చిరకాల స్వప్నం. రాష్ట్ర భవిష్యత్తును మార్చగలిగే జీవనాడి. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ఈ భారీ సాగునీటి పథకం పూర్తయితే గోదావరిలోని అపారమైన జలాలను కృష్ణా నదితో అనుసంధానం చేయడానికి మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా కరవు ప్రాంతాలైన రాయలసీమ సహా అనేక ఉత్తరాంధ్ర జిల్లాల్లో లక్షలాది ఎకరాల బీడు భూములకు నీరు అందుతుంది. తద్వారా రైతుల తల రాతలు మారతాయి. అనేక గ్రామాలు, పట్టణాల ప్రజల తాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరిపోతాయి. వందలాది మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధించడానికి, పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఈ కట్టడం అత్యంత కీలకం. ఇంతటి అపారమైన ప్రాధాన్యత గల ఈ సాగునీటి పథకం గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అనాలోచిత నిర్ణయాల వల్ల తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని కేంద్ర ఆడిట్ సంస్థ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. 2019లో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన వెంటనే, కనీస ముందస్తు ప్రణాళికలు లేకుండా, కేవలం రాజకీయ దురుద్దేశాలతో తీసుకున్న నిర్ణయాలు ఈ చారిత్రక కట్టడానికి తీరని నష్టాన్ని మిగిల్చాయి. పనుల వేగాన్ని పెంచాల్సిన తరుణంలో అనవసరమైన ప్రయోగాలు చేసి కట్టడ పురోగతిని దశాబ్దాల వెనక్కి నెట్టేశారు.

మునుపటి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అప్పటికే

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

పనులు వేగవంతంగా చేస్తున్న గుత్తేదారును ఒప్పంద గడువు ముగియకముందే ఏకపక్షంగా మార్చివేశారు. ఇలా చేయడం వల్ల పనులు పూర్తిగా అనిశ్చితిలో పడతాయని, ఖర్చు తడిసి మోపెడవుతుందని పోలవరం అథారిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి స్వయంగా లేఖ రాసి హెచ్చరించినా అప్పటి పాలకులు కనీసం పట్టించుకోలేదు. జాతీయ హోదా కలిగి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఒక నిపుణుల కమిటీని వేసి పాత గుత్తేదారును తొలగించింది. కొత్త గుత్తేదారు ఎంపికయ్యేలోపు అప్పటివరకు కోట్లాది రూపాయలతో చేసిన పనులకు రక్షణ కరువైంది. పర్యవసానంగా గోదావరికి వచ్చిన భారీ వరదలకు ప్రధాన భూగర్భ పునాది గోడ పూర్తిగా ధ్వంసమై రూ. 399.77 కోట్లకు పైగా ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరైంది. ఆ తప్పును సరిదిద్దడానికి మరో రూ. 2,020.05 కోట్లు, తాత్కాలిక ఆనకట్టల రక్షణకు అదనంగా రూ. 143.50 కోట్లు వృథాగా ఖర్చు చేయాల్సి వచ్చింది. ఇక గుత్తేదారుల ఎంపికలో అనుసరించిన తిరోగమన వేలం విధానంలో నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించారు. గడువును 21 రోజులకు బదులు కేవలం 16 రోజులే ఇచ్చి, 14 మంది కాంట్రాక్టర్లు కనీస సమయం పెంచాలని కోరినా తిరస్కరించారు. కనీసం ఇద్దరు పాటదారులు పాల్గొనాలన్న నిబంధనను పక్కనపెట్టి, ఏకైక పాట దారుగా ఉన్న సంస్థకే పనులు కట్టబెట్టారు. ఈ వేలం ద్వారా రూ. 628.43 కోట్లు ఆదా అయిందని ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నా, అదే గుత్తేదారుకు సవరించిన ధరల ప్రకారం రూ. 669.48 కోట్లకు అదనపు పనులు అప్పగించడం ద్వారా ఆ వాదనలో ఏమాత్రం పసలేదని ఆడిట్ సంస్థ తేల్చిచెప్పింది. పైగా, అథారిటీ అనుమతి తీసుకోకుండా కుడి వైపు సొరంగాల ప్రవాహ సామర్థ్యం పెంచే నెపంతో అప్పటికే పూర్తైన నిర్మాణాలను కూల్చివేయడం వల్ల మరో రూ. 14.11 కోట్లు పూర్తిగా వృధా అయ్యాయి.

నిర్మాణంతో పాటే సమాంతరంగా వేగంగా జరగాల్సిన భూసేకరణ, నిర్వాసితుల పునరావాస కార్యక్రమాల్లోనూ తీవ్రమైన జాప్యం చోటుచేసుకుంది. మొత్తం 1,67,765 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, కేవలం 1,13,119.70 ఎకరాలు మాత్రమే సేకరించగలిగారు. ముంపు పరిధిలోని 5,426.90 ఎకరాల ప్రభుత్వ భూములకు పంపిణీ పట్టాలు తప్పుగా ఇవ్వడం వల్ల, మళ్లీ అవే భూములకు కోట్ల రూపాయల అదనపు పరిహారం చెల్లించాల్సిన దుస్థితి తలెత్తింది. నిర్వాసితుల పునరావాసానికి రూ. 24,120 కోట్లు అంచనా వేయగా, ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ. 1,806 కోట్లు మాత్రమే కావడం అక్కడి ప్రజల పట్ల వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. నిధుల మళ్లింపు, బిల్లుల చెల్లింపుల్లోనూ పారదర్శకత లోపించింది. రాష్ట్ర ఆదాయవ్యయ పద్దుల్లో రూ. 9,750 కోట్లు మిగులు చూపించి నప్పటికీ, పనులకు సంబంధించిన రూ. 2,097 కోట్ల బిల్లులను ఉద్దేశ పూర్వకంగా నిలుపుదల చేశారు. ఖర్చుల లెక్కల్లో ప్రధాన ఇంజనీరు చెప్పిన దానికి, ఆర్థిక శాఖ పత్రాల్లో చూపించిన దానికి మధ్య ఏకంగా రూ. 1,490 కోట్ల వ్యత్యాసం ఉండటం అప్పటి ప్రభుత్వ పని తీరులోని డొల్లతనం, బాధ్యతా రాహిత్యాన్ని బట్టబయలు చేస్తోంది. ఇలా ఒక గొప్ప సంకల్పంతో వేగంగా ముందుకెళ్తున్న జీవనాడి అడుగడుగునా స్వార్థ రాజకీయాలకు, అనాలోచిత నిర్ణయాలకు బలైన ఒక చారిత్రక తప్పిదంగా మిగిలి పోయింది. ఆరు దశాబ్దాల కల సాకారం కావడానికి ఇంకెంత కాలం పడుతుందోనని యావత్ రైతాంగం తీవ్ర ఆవేదన చెందుతోంది.

రుషికొండ రాజభవనం-పర్యావరణ వినాశనం

విశాఖపట్నంలోని రుషికొండపై దశాబ్దాల పాటు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు, విశాఖపట్నంలోని రుషికొండపై నిర్మాణాలపై కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) అందించిన తాజా నివేదిక గత ప్రభుత్వ పాలనలోని తీవ్రమైన లోపాలను, ప్రజాధన దుర్వినియోగాన్ని నిశితంగా ఎత్తిచూపింది. కోట్ల మంది తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టులో, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం పాత గుత్తేదారును ఏకపక్షంగా తొలగించడం ద్వారా పనులను తీవ్ర అనిశ్చితిలోకి నెట్టేశారని కాగ్ స్పష్టం చేసింది. తగిన రక్షణ చర్యలు తీసుకోక పోవడం వల్ల గోదావరి వరదలకు ప్రధాన భూగర్భ పునాది గోడ (డయాఫ్రమ్ వాల్) ధ్వంసమై వేల కోట్ల రూపాయల అదనపు భారం పడింది. దీనికి తోడు భూసేకరణ, నిర్వాసితుల పునరావాసంలో అడుగడుగునా కనిపించిన నిర్లక్ష్యం, నిధుల మళ్లింపు అప్పటి ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని బయటపెట్టాయి. మరోవైపు, పర్యావరణానికి ప్రతీకగా నిలిచే రుషికొండపై ఉన్న పాత భవనాలను కూల్చివేసి, నిబంధనలను ఇష్టానుసారం ఉల్లంఘిస్తూ విలాసవంతమైన ప్రాసాదాన్ని నిర్మించడం పట్ల ఆడిట్ సంస్థ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కనీస ప్రాజెక్టు నివేదిక లేకుండా అంచనాలను భారీగా పెంచేసి రూ. వందలాది కోట్లు ఖర్చు చేయడం, న్యాయ సమీక్షనుంచి తప్పించుకోవడానికి అడ్డదారులు తొక్కడం వంటి చర్యలను నివేదిక ఎండగట్టింది. శాసనసభకు సమర్పించిన ఈ నివేదికలో 2017-18 నుంచి 2022-23 మధ్య జరిగిన పనులు, ఆర్థిక అక్రమాలను కాగ్ కళ్లకు కట్టింది.

అభిశంసన

పర్యాటకులకు సేవలందించిన, ఎంతో పటిష్టంగా ఉన్న పర్యాటక వసతిగృహాలను ఏకపక్షంగా కూల్చివేసి, వాటి స్థానంలో అత్యంత విలాసవంతమైన రాజభవనాలను నిర్మించడం తీవ్ర సంచలనమైంది. నాటి ముఖ్యమంత్రికి శాశ్వత విలాసవంతమైన నివాసంగా మార్చే దురుద్దేశంతోనే పర్యావరణాన్ని సైతం పణంగా పెట్టి ఈ నిర్మాణాలకు పూనుకున్నారని విపక్షాలు తీవ్రస్థాయిలో ఆరోపించాయి. పర్యాటకాభివృద్ధి సంస్థ చేపట్టిన ఈ నిర్మాణాల్లో ప్రజాధన దుర్వినియోగం భారీగా జరిగిందని కాగ్ నివేదిక ఆధారాలతో సహా బట్టబయలు చేసింది. కనీస సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించకుండా, కేవలం అప్పటి ప్రభుత్వ పెద్దల మౌఖిక ఆదేశాలతో నిబంధనలను యథేచ్ఛగా తుంగలో తొక్కారని కాగ్ తీవ్రంగా ఆక్షేపించింది. లోపభూయిష్టమైన ప్రణాళికల వల్లే తొలుత రూ. 164 కోట్లుగా ఉన్న అంచనా వ్యయం ఏకంగా రూ. 350.16 కోట్లకు చేరిందని కుండబద్దలు కొట్టింది. ఏ తరహా భవనాలు నిర్మించాలి, లోపలి అలంకరణ పనులు ఎలా ఉండాలన్న కనీస అంచనాలు లేకుండానే కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఇష్టానుసారం ఖర్చు చేశారని నివేదిక స్పష్టం చేసింది.

రూ. వంద కోట్లు దాటిన పనులకు తప్పనిసరిగా చట్ట ప్రకారం న్యాయసమీక్ష జరగాలన్న అత్యున్నత నిబంధనను తప్పించుకునేందుకు అధికారులు పనులను ఉద్దేశపూర్వకంగా చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి అడ్డదారిలో పనులు చేయించారు. తొలుత కొండకు వాయవ్యం వైపున నిర్మాణాలు చేయాలని ప్రతిపాదించి, ఆ తర్వాత ఎలాంటి హేతుబద్ధత లేకుండా దాన్ని నైరుతి వైపునకు మార్చేశారు. ఈ క్రమంలో నేల స్వభావానికి సంబంధించిన అధికారిక పత్రాలను సైతం ఇష్టానుసారం మార్చివేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 7.02 లక్షల ఘనపు మీటర్ల మట్టిని మాత్రమే తవ్వాల్సి ఉండగా, పర్యావరణ నియమాలను పూర్తిగా గాలికొదిలేసి ఏకంగా 11.46 లక్షల ఘనపు మీటర్ల మేర కొండను విచక్షణారహితంగా తవ్వేశారు. ఇంత భారీ స్థాయిలో కొండను తొలిచి తీసిన 3.37 లక్షల ఘనపు మీటర్ల విలువైన మట్టి, రాతిని నిబంధనల ప్రకారం బహిరంగంగా విక్రయించకుండా, అకారణంగా వేరే ప్రాంతంలో పారబోయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు అదనంగా రూ. 3.57 కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ నిగ్గుతేల్చింది. స్వార్థ ప్రయోజనాల కోసం ఒక ప్రకృతి రమణీయమైన కొండను విచ్ఛిన్నం చేస్తూ, వ్యవస్థలను ఎలా దుర్వినియోగం చేశారో ఈ నివేదిక ప్రజల కళ్లకు కట్టింది.

కాగ్ నివేదికను బట్టి చూస్తే, గత వైసీపీ ప్రభుత్వం పోలవరం లాంటి బృహత్తర ప్రాజెక్టును పట్టింపు లేకుండా నిర్వీర్యం చేయడమే కాకుండా, రుషికొండ లాంటి చోట్ల విలాసవంతమైన భవనాల నిర్మాణాల కోసం ప్రజాధనాన్ని ఎలా మంచి నీళ్లలా ఖర్చు చేసిందో అర్థమవుతోంది. నిపుణుల సలహాలను పక్కనబెట్టి, పారదర్శకత లేకుండా వ్యవహరించడం వల్లే రాష్ట్ర ఖజానాకు కోలుకోలేని నష్టం జరిగిందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. ★

With Best Compliments From

VANI CONSULTACY
HYDERABAD

Pionerrs Of Management Consultancy In The Implementation Of
ISO 9001:2015, ISO14001:2015, ISO 45001:2018, ISO 27001:2022, ISO 50001:2018,
ISO 14064-1:2018, ISO 14064-2:2018, ISO 14064-3:2019 & SA8000:2014
For Manufacturing &Service Sectors

Tadepalli Satyavani, B.A - Director
Tadepalli HanumathPrasad, B.Tech (Chem), P.G.D.E.E

Chief Consultant,Trainer &Lead Auditor
+91 9676190888, +91 8790623495

"అరె.. డిండిమా.. ఎన్నాళ్లకెన్నాళ్లకు.. ఎలా ఉన్నావ్? రా రా పైకి రా మిత్రమా.." చాలా ఆప్యాయంగా పలకరించి ఆహ్వానించాడు అంకాల. డిండిమ నీతినిజాయితీలు అంకాలకు ఇష్టం. గణపతిదేవుడు ఇచ్చిన గొప్ప హోదా, స్థాయి వదిలేసి తిరిగి ప్రజాక్షేత్రంలోకి వెళ్లిపోయిన డిండిమ ప్రజలకు మరింత ఇష్టంగా మారాడు. ప్రజాహితైషి అయిన గణపతిదేవునికి ప్రజలవాణి వినిపించడానికి తనలాంటి వారికి ఆవకాశం కల్పించిన అంకాల శెట్టి అంటే డిండిమకు ఉన్నత అభిప్రాయం.

దుమ్ముకొట్టుకుపోయిన దుస్తులలో ఉన్న డిండిమ అలసినట్లు కనిపిస్తున్నాడు. దగ్గరగా వచ్చి అంకాలకు మరిన్ని వందనాలు చేస్తూ ఆయన ప్రక్క పల్యంకంలో కూలబడ్డాడు. దాదాపు పదిహేనేళ్లు అవుతోంది చూసి. వయసు పెరిగింది కాని శరీరం ప్రజా జీవనంలో మరింత కృంగినట్లు బక్కచిక్కినట్లు కనపడుతున్నాడు. కాని కళ్లలో అదే చురుకు వెలుగు.. నిర్భీతి..



"కాస్త దాహం ఇప్పించండి.." అన్నాడు డిండిమ.

అప్పటికే పరిచారిక మంచినీళ్ల చెంబు, చెరకు రసమున్న కొప్పెర పెట్టి ఉన్న పళ్లెరంతో వచ్చింది. అందుకుని గటగటా తాగి కాస్త అలసట తగ్గినట్లు నవ్వాడు.

అంకాల కూడా నవ్వి, "అదేవిటి.. మంచి నీళ్లు కూడా తాగి చాలా కాలమయినట్లు.."

ఆయన మాటను ఆపి, "అవును.. మా గ్రామంలో మంచి నీళ్లు కూడా లేవు శెట్టి." అన్నాడు.

డిండిమ ప్రతి మాటకు విలువ ఇస్తాడు అంకాల.

"అదేవిటి??" అన్నాడు భ్రాన్తపడిపోయి. చెరువులు, బావులు ఎండిపోయాయేమో అనుకుంటున్నాడు మనసులో.

"కరవు .. శెట్టి! కరవు.. వర్షాలు లేవు రెండేళ్లుగా. ఎగువన కూడా వర్షాలు కురవడం లేదు కాబోలు రేవులు, కాలువలు ఎండిపోతున్నాయి. గ్రామాల్లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇది ఇలాగే కొనసాగితే మళ్లీ ఊళ్లకు ఊళ్లు నాశనం అవుతాయి. ప్రజలు పక్క ఇంట్లో కూడా దొంగతనానికి తెగిస్తారు. వృద్ధులను, పిల్లలను చంపుకుంటారు. కనీసం..ఇంత గంజి కూడా దొరకదు. భవిష్యత్తును ఊహిస్తేనే వణుకు పుడుతోంది. దయచేసి తగిన ఏర్పాట్లు చేయండి. మహారాజులది ఏముంది.. వాళ్లు ఎన్నిచెప్పినా పన్నులు వసూలు చేయడం ఆపరు. కనీసం పన్నులో.. ఎర్ర ఎగాణి కూడా తగ్గించరు. ఇప్పుడు పూనుకోవలసింది మీరే.. వణిజులు!! మీరు పృథ్వీశెట్టి అయ్యారని తెలిసి సంతోషించాను. కాబట్టి అన్ని రాజ్యల నుంచి సరుకులు, వస్త్రాలు తెప్పించండి. కనీసం ధాన్యం.. తగినన్ని వడ్లు తరలించండి. ఇంత గంజి పోసినా మనిషి చావడు. బ్రతికించండి! గ్రామాన్ని బతికిస్తే కరవు తర్వాత కరువుతీరా ధాన్యాన్ని పండించి మీ రుణం తీర్చుకుంటారు మన తెలుగు రైతులు.." చేతులు జోడించి వేడుకుంటున్నట్లు చెప్పాడు. అతని గొంతు ఉద్వేగంతో వణుకుతోంది.

కదిలిపోయాడు అంకాల.

ఇప్పుడే అతడు మొదటిసారి కరవు మాట వింటున్నాడు. ఇటీవల అతని అమ్మకందారులు ఇబ్బడిముబ్బడిగా లాభాలు చవి చూడడానికి కారణం కరవు అన్నమాట. తుఫాను ముందు ప్రశాంతతలా కరవు ముందు వస్తువులు అధిక ధరలకు అమ్ముడు పోతాయని అతని అనుభవం.

"ఆ తర్వాత కొనేవాడు ఉండడు. అంతేకాదు.. జనమంతా తిరగబడి మన కోష్టాగారాలను పగల గొట్టి సరుకులు లాక్కుపోతారు.. జాగ్రత్త.."

అది తండ్రి చెప్పిన వృత్తి పాఠం!

వెనువెంటనే తన అనుచరులు వస్తు సరఫరా దారులు, పెరికెలు, రాశి వర్తకులు.. తదితరులను సమావేశపరచి కరవు గురించి అడిగాడు. డిండిమ చెప్పింది చెప్పాడు. వాళ్లంతా పగలబడి నవ్వారు.

"వాడెవ్వడు శెట్టి మీకు చెప్పింది.. వాడు ఏదో భ్రాంతిలో ఉన్నట్టుంది. కరవా వాడి బొంద. వాడి ఊరిలో వర్షాలు కురవకపోతే.. కాలువ ఎండిపోతే.. పంటలు పండకపోతే.. ఇక రాజ్యమంతా కరవేనా.. అన్ని రాజ్యాలూ.. చెప్పన్న రాజ్యాలు కరవుతో అల్లాడుతున్నాయా..? వాడు చెప్పడం మీరు నమ్మడం..ఈ సమావేశం ఏవిటి?భలే వారే.. మా పనులు ఆపుకుని పరిగెత్తుకొచ్చాం.. చాలు చాల్లే.. మళ్లీ పిలవకండి."

ముఖాన పేడ కళ్ళాపు చల్లినట్లు గోలగోలగా అరిచి వెళ్లిపోయారు.

తన అనుచర వణిజులు నవ్విపోయినా డిండిమ చెప్పిందే నిజమేమోననే అనే సందేహంతో అంకాల పోయి గణపతిదేవుడిని కలిశాడు. డిండిమ తనను కలిసినట్లు.. కరవు రాబోతున్నదని చెప్పినట్లు వివరించాడు.

"డిండిమ చెప్పాడూ అంటే ఆలోచించవలసిందే.." అని పన్ను వసూలు నియోగాధిపతిని, భాండాగారాధిపతిని, ధాన్యగారాధిపతిని పిలిపించి అంకాల సెట్టితో సమావేశం ఏర్పాటు చేయించాడు. వాళ్లంతా కూడా వర్తకుల్లాగే పడి పడి నవ్వేశారు.

"ఈ మన గ్రామీణులు ఇటీవల బాగా తెలివి మీరారు. కాస్త పంట తగ్గినా.. వర్షం కురవకపోయినా కయివు వచ్చేసింది మొర్రో అని మొత్తుకుంటారు. అవన్నీ మేము నిత్యమూ భరించే ఏడుపులే. వాటికి చెవిన పెట్టకుసెట్టి. నీ వాణిజ్యం చంకనాకి పోతుంది.." అన్నారు.

చేసేది లేక వెనక్కు వచ్చేశాడు.

మరో ఏడాది గడిచింది. కరవు రక్కసిగా మారి గ్రామాలను కబళిస్తోంది. పన్ను వసూళ్లకు వెళ్లిన నియోగులను రైతులు పడేసి

గణపతిదేవుడు

28

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

కుమ్మారు. కత్తులు, బల్లెలు చూపించి బెదిరిస్తే 'మాకు పన్నులు కట్టడం కంటే చావే సులువు. చంపి పుణ్యం కట్టుకోండి' అని ఈసడించి ఊరు నుండి తోలేశారు.

వణిజులకు లాభాల సంగతి అలా ఉంచి అమ్మ కాలు కూడా రాను రానూ పూర్తిగా ఆగిపోయాయి.

అప్పుడు మళ్లీ వచ్చాడు డిండిమ. రావడం ఒక్కడే రాలేదు. ప్రజాసమూహంతో వచ్చాడు. అంకాల కోష్టాగారంపై దాడి చేశాడు.

అప్పుడు ఆ విశాలప్రాంగణం అంతా ఎప్పటిలాగే దాదాపు వంద ఎడ్లబళ్ల నుంచి సరుకులు ఎత్తడం దించడంతో పూర్తి హడావిడిగా ఉంది. ప్రాంగణం తలుపులు తీసే ఉన్నాయి. ఒక్కసారిగా వందలాది మగ ఆడా జనాలు లోపలికి వచ్చిపడ్డారు. బక్కిచిక్కి ఉన్నా.. అంతా క్రోధాన్ని నింపుకున్న ముఖాలతో.. తీవ్రమైన అలజడితో విచక్షణారహితంగా దాడి చేశారు. అందినవాడిని అందినట్లు చావకొట్టారు. నిజానికి బలిష్టమైన కోష్టాగారపు పనివారు కూడా వాళ్ల దెబ్బలకు చచ్చుపడిపోయినట్లు ఎదురుదాడి చేయలేకపోయారు. ఒకరిద్దరు చేసినా మరిన్ని దెబ్బలు.. దెబ్బమీద దెబ్బ పడేసరికి కిక్కురుమన కుండా క్రిందపడిపోయారు. జనం దొరికినవి దొరికినట్లు అందినవి అందినట్లు వుచ్చుకుని పరారయ్యారు.

ఓ వీరుల్లాంటి పాతికమంది బృందం రక్షణలో డిండిమ అంకాల ముందుకొచ్చాడు..

"క్షమించు మిత్రమా! మీరు నాకెంతో సహాయం చేశారు. అందుకు నాకెప్పుడూ మీరంటే కృతజ్ఞతే ఉంది. కాని జనం తిరగబడితే ఎలా ఉంటుందో మీకు తెలియజెప్పడానికే ఇప్పుడు వచ్చాను. ఇకపై మీ ఇష్టం.."

అంకాల అంగరక్షకులు ఆయుధాలతో కదలడంతో వారిని నివారించాడు అంకాల.

అనంతరం అంకాల రాజప్రాసాదానికి వెళ్లాడు.అప్పుడే మహామండలేశ్వరుడు గణపతిదేవుడు కూడా అదే అంశంపై సమావేశం నిర్వహిస్తున్నాడు.

"గ్రామాలలో పన్ను వసూలు నియోగులను ప్రజలు చితక్కొట్టారు" డిండిమ సాధారణ ప్రజలతో వచ్చి తన కోష్టాగారంపై దాడిచేసి సమస్తం పట్టుకుపోయినట్లు వివరించాడు.

"పన్ను వసూలు కోసం వెళ్లిన నియోగులను ప్రజలు అవమానించి కొట్టడం తెలిసి నేను గూఢచార నియోగం వారితో వెనువెంటనే సమాచారం సేకరించాను. డిండిమ మీ కోష్టాగారంపై దాడిచేశాడంటే.. అతనికి ప్రాణదానం చేసిన మీ పైనే దాడి చేసి సరకులు దోచుకుపోవడం అంటే.. కరవు చాలా తీవ్రంగా ఉన్నట్లే అంకాలా!. వెంటనే మీరు రంగంలోకి దిగాలి. అన్ని గ్రామాలలో.. సమస్త కాకతీయ రాజ్యంలో మన సామంతుల రాజ్యాలలో.. మొత్తం తెలుగు ప్రాంతాలలో.. వెనువెంటనే భోజన సదుపాయాలు అందించండి. సాధ్యమౌతుందా మిత్రమా?"

"అందరికి.. ఇన్ని లక్షల మందికి వెనువెంటనే భోజనం అంటే కష్టమేమో మహారాజా! పృథ్వీసెట్టిగా చప్పన్న రాజ్యాలలోని వణిజులందరినీ వాకబు చేసి వారినుండి సమస్త ధాన్యం మన రాజ్యానికి తరలిస్తే గాని భోజనం.. ఊహు.. కనీసం గంజి కాచి పోయాలేం." అన్నాడు అంకాల.

"అవునవును. ఇంత తక్కువ సమయంలో మళ్లీ వర్షాలు కురిసి పంటలు పండే కాలం వరకు అందరికి భోజనం సాధ్యం కాదేమో ప్రభూ..! కనీసం గంజి కాచి అందరికి అందించడానికి గ్రామాలకు దగ్గరగా స్థల కేంద్రాలలో వంట ఏర్పాట్లు కలిగిన గంజి కేంద్రాలు ఏర్పాటు చేస్తే సాధ్యమే." అన్నాడు ధాన్యభాండగారాధికారి లకుమయ.

"సరే సరే.. ముందు మన ధాన్యాగారాల్లోని ధాన్యాన్ని యుద్ధ ప్రాదివదికన గ్రామాలకు తరలించండి. మరీ అల్లల్లాడుతున్న గ్రామాలకు తొలి ప్రాధాన్యాతనివ్వండి. ఈ రోజు నుంచి ఒక్క మరణం కూడా మా చెవిన పడకూడదు"

కాకతీయ యంత్రాంగం, పృథ్వీసెట్టి చప్పన్న రాజ్యాలలోని వణిజశ్రేణుల సంపూర్ణ సహకారంతో ఆ రోజు నుంచే రాజ్యవ్యాప్తంగా గంజి కేంద్రాల ఏర్పాటు.. కొనఊపిరితో కొట్టాడుతున్న వేలాది గ్రామాలు కాస్త గొంతు తడిచేసుకుని మరి కాస్త కడుపు నింపుకుని.. మెల్లమెల్లగా తిరిగి ఊపిరి తీసుకుంటూ కాస్త కాస్తగా తేరుకుని తిరిగి పొలాలవైపు వెళ్లసాగారు. వారితోనే కాలువల్లో నీరు ప్రవహించసాగింది. మెల్లమెల్లగా మేఘాలు క్రమ్ముకుని చుక్క చుక్క మెల్లగా భూమి పైకి జారసాగింది.

తిరిగి కాలూ చేయీ కూడగట్టుకుని గ్రామాలు కోలుకోసాగాయి.

* * *

అనుమకొండ రాజప్రాసాదంలో మంత్రాంగ మందిరం.

గణపతిదేవుడు, తిక్కనామాత్యుడు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు, పృథ్వీసెట్టి, అంకాలశెట్టి.. విభిన్న మండలాల పాలకులు, కొందరు సామంతులు.. అందరి ముఖాల్లో ఓ పిసరు ఆహ్లాదం.. గొప్ప ఆపద తప్పిపోయినట్లు కొంత ఊపిరి పీల్చుకోవడం కనిపిస్తోంది.

"అంకాలా.. అన్నిమండలాల్లో గంజికేంద్రాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు కదా?! చావులు.. ఆకలిచావులు ఆగిపోయినట్లే కదా.." అంకాల సెట్టిని ఉద్దేశించి అడిగాడు గణపతిదేవుడు.

'హమ్మయ్య.. గండం గడిచింది' అన్న భావన ఆయన మాటల్లో, ఆయన శారీరక భాషలో ధ్వనిస్తోంది.

"నిస్సందేహంగా.. మారుమూలనున్న చిన్న గ్రామంలో కూడా గంజి కేంద్రం ఉంది మహారాజా. అందరికి ముప్పూటలా గంజి పోస్తున్నాం ప్రభు."

"గొప్ప సహాయం సెట్టి. సమయానికి మీరు పృథ్వీసెట్టి రావడం మనకు కలిసొచ్చింది." అన్నాడు తిక్కన.

"అదే అదే.. మనకు ఎంతో సహాయపడింది. చప్పన్న రాజ్యాల శ్రేణి ముఖ్యులంతా నా మాటకు విలువ ఇచ్చి తమ తమ కోష్టాగారాలలోని ధాన్యమంతా మన రాజ్యాల్లోని గ్రామగ్రామానికి

మత్తి భానుమూర్తి

తరలించారు. మళ్లీ వర్షాలు కురిసి గ్రామాల్లో రైతులంతా పంట పండించుకుని తమ గాదెల్లో ధాన్యం నిండేవరకూ నేను చప్పన రాజ్యాల సెట్టి లందరూ పూర్తి సహకారం అందిస్తారు. నాది పూచి మహామాత్యా..”

‘ఇప్పుడిప్పుడే కరవుఛాయలు తగ్గిపోతున్నాయ్. గత మాసం రోజులుగా అన్నిరాజ్యాల్లో వర్షాలు కురుస్తున్నాయ్. అక్కడక్కడా భారీ వర్షాలు కూడా కురుస్తున్నట్లు సమాచారం వస్తోంది మహారాజా..”

అప్పటివరకు కూర్చోకుండా అటూ ఇటూ తిరుగుతున్న గణపతిదేవుడు కాస్త ఆనందంగా తల పంకించి పల్యంకంలో కూలబడ్డాడు.

‘కరవు కూడా మన తెలుగురాజ్యాలన్నింటిని ఏకం చేసింది. తెలుగు ప్రజలంతా ఎక్కడవున్నా ఏకమై కలగలసి పోయి పూర్తి గ్రామ్య తెలుగులో మాట్లాడుకుంటూ కష్టసుఖాలు పంచుకుంటూ సామూహికంగా కలిసి గంజి తాగుతూ కరవును జయించారు.’ అన్నది ఆయన ఆనందానికి కారణం. ఆయన ముఖంలోని ఆ ఆనందం తిక్కనార్యుని ముఖంలో తిరిగి ప్రతిఫలించింది.

* * *

హోరుకల్లు, బెలగావి రాజ్యంలో ఓ సరిహద్దు గ్రామం.

గంజి కేంద్రాలు ఏర్పాటు కాకముందు పిట్టలా రాలిపోయిన ఆ రాజ్యాల గ్రామీణులు గంజి కేంద్రాల తర్వాత కూడా చనిపోతూనే ఉన్నారు.

ఆ రాజ్యాలు ఒకటి రెండు కాదు దాదాపు పది ప్రాంతాలు.. దాదాపు వంద గ్రామాలు. అవి హోయసల రాజ్యం నుంచి దేవగిరి రాజ్యంలోకి మారిన రాజ్యప్రాంతాలు.. గ్రామాలు. అక్కడ చనిపోయిన వారంతా తెలుగు మాట్లాడే ప్రజలు. వాళ్లు కేవలం ఆకలి వల్ల మాత్రమే చనిపోవడం లేదు. కక్ష కట్టి కావాలని చచ్చేలా చేస్తున్నారు కొందరు. ఆ దుర్మార్గులకు నాయకురాలు బాలకవ్వలబాయి.

సరిహద్దుకు ఆవల మనవాళ్లు ఆకలితో మలమలమాడి పోతున్నారని ఈవల తెలుగుచోడ మండలేశ్వరులు అక్కడ కూడా గంజి కేంద్రాలు తెరవడానికి యత్నించినప్పుడు అవతలి గ్రామ సమయాల సెట్టిలు ముళ్లకంచెలు వేసి అటు నుండి ఇటు రానివ్వలేదు. ఇటు నుండి ఎవరైనా కాస్త గంజి పోస్తారేమోనని ఆశగా చూసిన కరువు బాధితులు అలా కళ్లు తేలేసి చనిపోయారు.

ఇంత ఘోరం జరుగుతుంటే తిక్కనామాత్యుల వారి గూఢచార బృందాలు ఈ ఘోరాలను సరిహద్దు ఈవలనున్న తెలుగుచోడ రాజ్యాల పాలకులకు నివేదించారు. అన్నమో రామచంద్రా అని అలమటి స్తున్నవారి కోసం తక్షణమే నడుము కట్టినవాడు వెల్లూరు విషయాధిపతి గంగయదేవుడు. ఆయన

ఆ రాజ్యాలు ఒకటి రెండు కాదు దాదాపు పది ప్రాంతాలు.. దాదాపు వంద గ్రామాలు. అవి హోయసల రాజ్యం నుంచి దేవగిరి రాజ్యంలోకి మారిన రాజ్యప్రాంతాలు.. గ్రామాలు. అక్కడ చనిపోయిన వారంతా తెలుగు మాట్లాడే ప్రజలు. వాళ్లు కేవలం ఆకలి వల్ల మాత్రమే చనిపోవడం లేదు. కక్ష కట్టి కావాలని చచ్చేలా చేస్తున్నారు కొందరు.

స్వయంగా సరిహద్దు వెంటనున్న గ్రామాలన్నింటిని పర్యటించాడు. ఈవల గంజి కేంద్రాలు ప్రజలకు కాస్త ఆకలి తీరుస్తుండగా సరిహద్దుకు ఆవల.. అంటే కేవలం కొన్ని గజాల దూరంలో ఉన్న గ్రామాలలోని తెలుగు ప్రజలు.. కాకుంటే కన్నడ ప్రజలు ఆకలితో కుప్పకూలిపోవడం.. నేలపైపడి తన్నుకులాడి ప్రాణాలు విడవడం చూసి దిమ్మెరబోయిన గంగయ దేవుడు గంజి కేంద్రాల నిర్వాహకులను అడిగాడు, ‘ఏవిటా దారుణం?!’ అని.

వాళ్లు చెప్పింది విని మరింత హతాశుడయ్యాడు.

“అవతల ప్రజలు తెలుగువాళ్లు లేకుంటే కన్నడవాళ్లు. కానీ ఇప్పుడు పాలకులు మరాఠి వాళ్లు ప్రభూ! తెలుగురాజ్యాలను చూసి ఎవ్వరైనా గంజి కేంద్రాలు ఏర్పాటు చేస్తే.. ఆ నిర్వాహకులను ముందు బల్లేలతో గుచ్చి గుచ్చి చంపేస్తున్నారట ప్రభూ..”

నోట మాట పడిపోయింది గంగయకు.

“ఇది ఎవరో కావాలని కక్షకట్టి చేస్తున్న దారుణం. ఎవరై ఉంటారు.. గ్రామ సమయసెట్టా.. వణిజ సెట్టా..! ఎవరై ఉంటారు?”

“ఎవరో మహిళ అట ప్రభూ.. దేవగిరి మహా రాజుల వారి ప్రతినిధి అట.. పేరు ఏదో ఉంది.”

ఒళ్లు చల్లబడింది గంగయకు. వెంటనే గుర్తించాడు. ఆమె?.. ఆమే!!

దేవగిరిరాజ్య వణిజ సంధివిగ్రహిగా తిరుగు తోందని విన్నాడు. అంటే ప్రస్తుతం ఇక్కడే ఉందన్న మాట. ఈ దుర్మార్గానికి ఆమె కారణం కావచ్చు. అతనికి ఎంతో బాధ కలిగింది. ఎందుకు ఈ దుర్మార్గం!? గణపతిదేవుల వారిపై పగతో అమాయకులైన తెలుగు ప్రజలను చంపడం ఘోరం. ఏమి చెయ్యాలి? ఆమె ఉన్మత్తంగా ప్రవర్తిస్తోంది. ఆమెను తను నియంత్రించలేడు. ఈ రాజ్యాలలో ఏ సమస్య వచ్చినా నెల్లూరు వెళ్లి తిక్కనామాత్యునకు, తిక్కభూపాలునకు నివేదించమని గణపతిదేవుడు ఆదేశించాడు.

వెంటనే నెల్లూరు వెళదామా.. లేక మరో పని చేస్తే?!

ఆలోచనలో పడిపోయాడు గంగయ..

* * *

చిక్కబసప్పశెట్టి భవంతి.. కంపిలి పట్టణం.

రాజప్రాసాదాన్ని తలదన్నేలా నిర్మించిన ఆకాశ హర్మ్యం అది. రెండవ అంతర్వులో అటూ ఇటూ పచార్లు చేస్తోంది బాలకవ్వలబాయి. కిందనుండి వేగంగా పరుగులు పెడుతూ పైకి వచ్చింది పరిచారిక..

“అమ్మా.. అమ్మగారూ.. మీ శ్రీవారు మహారాజు శ్రీ కేయూర దేవులవారు విచ్చేయుచున్నారు..” అంది బిగ్గరగా అరుస్తున్నట్లు.

దిమ్మెరబోయింది బాలకవ్వల. మాటరాక అలా పరిచారికను చూస్తోంది.

“నిజం అమ్మా! మహారాజులవారు పూర్తి రాజలాంఛనాలతో మత్తగజంపై విచ్చేస్తున్నారు. అదిగో చూడండి.”

చెబుతూనే అంతర్వు అంచు వరకు పరుగున వెళ్లి క్రిందికి చూస్తోంది పరిచారిక. చివ్వున కదిలి అంతర్వు అంచుకు వెళ్లి తనూ క్రిందికి చూసింది బాలకవ్వల.

నిజమే. అంబారి కలిగిన ఓ మహామత్తగజం భవంతి దగ్గరగా వస్తోంది. వెనుక రథంలో పంచ వాద్యాలు మోగుతుండగా మహాగజంపై అంబారీలో కూర్చున్నవ్యక్తి వెనుక అంగరక్షకుడు.. అతని ప్రక్కన వెల్లూరు రాజ్యకేతనం పట్టి నిలుచున్న పరిచారకుడు..

పూర్తి రాజలాంఛనాలతో వస్తున్నట్లు కనిపి స్తోంది. అంబారీలోకి వంగి చూసింది. ప్రాణాలు పైనే పోయాయి. నిజమే. కేయూరదేవ మహారాజు. తన భర్త.. సరిహద్దు దాటి ఈ కంపిలి నగరంలో తను ఉన్నట్లు తెలిసి తన కోసమే వస్తున్నట్లుంది. అంటే.. తను ఇక్కడ ఉన్నట్లు ఆయనకు తెలుసా..!!

ఈయనకు ఇక్కడ రాజలాంఛనాలు ఏవిటి? తనను ఆశ్రయించిన కేయూరను..కొంపదీసి ఏదైనా మండలేశ్వరుని చేశాడా ఆ దుష్టుడు గణపతి దేవుడు?! నిజమే కావచ్చు.. హతవిధీ. ఏమిటి తక్షణ కర్తవ్యం??

కవ్వల ముఖంలో కదలాడుతున్న భావాలను పరికిస్తోంది పరిచారిక. సాధారణంగా మహారాణులు అత్తారింటికి వస్తున్నప్పుడు పుట్టింటి నుంచే పరిచారికలను వెంట తెచ్చుకుంటారు. ఈమే కూడా అలాంటిదే. ఆమెకు కవ్వల భర్త ఎవ్వరో.. వారిద్దరి మధ్య ఉన్న దూరాలు.. అన్ని క్షుణ్ణంగా తెలుసు.

భవంతి ముందు మత్తగజం ఆగింది. భవంతి నుంచి వణిజుడు బయటకు వచ్చి కేయూరకు అధికార లాంఛనాలతో స్వాగతం పలికాడు.

కవ్వలబాయి తన భార్య అని కేయూర తప్పక చెబుతాడు. కాబట్టి అతని భార్యగా చెప్పక తప్పదు.

“ఒసే.. వెళ్లు వెళ్లి హారతి సిద్ధం చెయ్యి.. తప్పదు. ఆయన గారికి స్వాగతం చెబుదాం.” అంది హడావిడిగా.

ఏడేళ్ల కరవు కాలమంతా ఆమె చేతులు

ముడుచుకు కూర్చోవాల్సివచ్చింది. సరిహద్దులోని గ్రామాల తెలుగు ప్రజలను చంపేయడమే ధ్యేయంగా నిర్వహిస్తున్న కార్యకలాపాలకు కరవు వల్ల అంతరాయం ఏర్పడినా తెలుగు ప్రజలు అంటు రోగాలు తగిలిన పెంపుడు జంతువుల్లా కరవు కోరల్లో చిక్కి గిలగిల కొట్టుకుని చనిపోవడం ఆమెకు మహా దానందం కలిగిస్తోంది. తెలుగు వారి ఏడుపులు, పెడబొబ్బలు ఆమె వీనులకు ఆర్తనాద మాధుర్యాన్ని కలిగిస్తున్నాయి.

సరిహద్దు ఆవల తెలుగుచోడ రాజ్యాలలో గణపతిదేవుడు ఏర్పాటు చేయించిన గంజి కేంద్రాలకు.. ఇటు కన్నడ రాజ్యాలలోని గ్రామీణులు.. ముఖ్యంగా తెలుగు జనం అటు వెళ్లకుండా ఇనుపకంచె వేయించింది. దానికి ఆవల తెలుగు ప్రజలు గంజి తాగుతూ ప్రాణాలు కాపాడుకుంటుంటే ఇటు వైపు నుంచి వాళ్లను చూస్తూ ఏడుస్తూ చనిపోతున్నవాళ్లను చూస్తుంటే కవ్వలకు గణపతి దేవుడే చనిపోతున్న భ్రాంతి..

రాజకుటుంబాలకు, కులీనులకు, పెద్ద రైతులయిన అగ్ర శూద్రులకు కరవువల్ల వచ్చిన నష్టం కష్టం ఉన్నాయి. కాని తినడానికి లోటు లేదు. పైన దేవగిరి నుండి కింద కంపిలి వరకు పల్లకిలో తిరుగాడుతూ ఆమె పిట్టల్లా రాలిపోతున్న ప్రజల ఆర్తనాదాలను ఆనందంగా వింటూ గడిపేసింది.

తిరిగి వర్షాలు పడటం.. నదులన్నీ నిండుగా ప్రవహించడం మొదలయ్యాక కరవు తొలగి పోయింది. తిరిగి తన కార్యకలాపాలు మొదలెట్టాలని యోచిస్తూ సింఘణదేవుని నుండి ఆదేశాల కోసం ఎదురుచూస్తోంది. అలాంటి సమయంలో భర్త కేయూర తను ఇక్కడ ఉన్నట్లు తెలుసుకుని వచ్చినట్లు ఆమె గుర్తించింది.

అప్పుడే కేయూర, చిక్కబసప్పసెట్టి కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటూ పైకి వచ్చారు.

కవ్వల ఎలా ఆహ్వానిస్తుందో అనే సందేహం కేయూర ముఖంలోనూ.. కేయూర ఇలా ఎందుకు వచ్చాడో అనే ఉత్కంఠ కవ్వల ముఖంలోనూ దోబూచు లాడుతుండగా ఇద్దరూ ఎదురుబదురుగా వచ్చినా మధ్యలో ఉన్న బనప్పశెట్టి గళ్ళున మాట్లాడసాగాడు.

"కవ్వలాబాయి గారూ.. వీరు గంగయదేవ మహారాజు అని.. కాకతీయ సామంత రాజ్యం వెల్లూరు రాజ్యపాలకులు అని తెలుసుగాని.. మీ శ్రీవారని నాకు తెలియదు సుమా!కరవు కాలంలో ఏమైపోయారోనని.. తమరిని వెదుక్కుంటూ వచ్చారు. మీరంటే వారికి ఎంత ప్రేమో కదా!.. మీ మధ్య నేనెందుకు..వెళతాను." నవ్వుతూనే అంటూ కదిలి వెళ్లిపోయాడు.

ఎంత ఈసడించుకున్నా ఎదురుగా తనకు తాళి కట్టిన భర్త.. నడుముపై చేతులుంచి గతం కంటే కాస్తంత దర్పంగా ఆత్మవిశ్వాసంతో నిలబడిన భర్తను చూసి ఆప్యాయంగా నవ్వింది కవ్వల.

ఆమె నవ్వులో కదిలి కరిగిపోయాడు గంగయ అనబడే కేయూర. భార్య ఇస్తోన్న ఊహాతీతమైన గౌరవం చూసి అతనిలో ఓ మైమరుపు కలిగింది. తన్మయత్వంతో ఆమెనే చూస్తుండగా పరిచారిక తెచ్చిన కర్పూర పళ్లెరం అందుకుని భర్తకు హారతి ఇచ్చింది. హారతి అయ్యాక పళ్లెరం పరిచారికకు అందించి ఆమెను వెళ్లిపొమ్మన్న ట్లుగా సైగ చేసింది.

ఇదంతా కేయూర గమనిస్తూనే ఉన్నాడు.

ఇద్దరే మిగిలారు అక్కడ. భర్త చేతులు పట్టుకుని తీసుకెళ్లి తల్పంపై కూర్చోబెట్టింది.

"ఏవిటి నీలో ఈ పెనుమార్పు?! నన్ను ప్రేమగా చూడటం.. చేతులు పట్టుకుని తీసుకెళ్లి పల్యంకంలో కూర్చోబెట్టడం.. ఈ హారతి మర్యాదలు.. ఓహ్.. నిజమేనా కవ్వలా?!" అన్నాడు ఏదో మత్తులో మాట్లాడుతున్నట్లు.

ఆమె విశాలంగా నవ్వింది.

''మనకు వివాహమయ్యి ఇరవై ఏళ్లు దాటుతోంది. అక్క మరణంతో మా కుటుంబంలో పెనుమార్పులు జరిగాయి. మనిద్దరి వివాహం ఎలా ఎప్పుడు జరిగిందో కూడా నాకు గుర్తు లేదు మహారాజా. కానీ జరిగింది. మీరు నా భర్త. ఇన్నేళ్లూ మిమ్మల్ని దూరంగా పెట్టాను కాని నేనెవ్వరికి దగ్గర కాలేదు. సింఘణదేవ బావగారు నన్నెప్పుడూ తన అంతఃపురంలోకి రమ్మని పిలవలేదు.. కోరలేదు.. బలవంతపెట్టలేదు. ఓ దగాపడ్డ బంధువుగానే చూశారు. కోరిన సహాయం చేస్తూనే ఉన్నారు. తనకు పెళ్లయ్యిందని.. కేయూరదేవుడు అనేవాడు ఆమె భర్త అని.. ఆయన అందరితో.. నన్ను పరిచయం చేసినప్పుడల్లా చెబుతూనే ఉంటారు. మిమ్మల్ని దూరంపెట్టినా అందరికి తమరే నా భర్త అని నేను చెబుతుంటాను.." చెప్పడం ఆపి మెల్లగా లేచింది.

"నా సోదరిని అతిదారుణంగా ఖండఖండాలుగా చంపించిన ఆ కాకతీయు డిపై నా పగ.. నాకు ఎలాంటి శారీరక, మానసిక కోర్కెలు లేకుండా చేసింది. వాడి అంతమే నాకు ఆనందం. నా జీవితధ్యేయం. వాడిని వాడి రాజ్యాన్ని ఆ తెలుగు ప్రజలను నామరూపాలు లేకుండా చేసేవరకు నేను నిద్రపోను."

పిట్టగోడ వరకు వెళ్లి చివ్వున వెనుదిరిగింది.

"మీకు ఆ కాకతీయుడి వద్ద గొప్ప గౌరవం హోదా లభించినట్లున్నాయి. సింఘణదేవుడు తన సామంతులను, మండలాధీశులను ఇబ్బందులు పెడుతున్నాడని విన్నాను. అందుకే మీరు.. మీ సహచర దేవగిరి సామంతులు గణపతిదేవుని శరణు వేడారని తెలిసింది. సహజంగా వాడు.. సింఘణ పాలనపై వ్యతిరేకులను తప్పక ఆశ్ర యమిస్తాడు. మీకూ ఇచ్చినట్లున్నాడు కదూ..!?"

(సశేషం)



రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః

హిందూ బంధువులకు
శ్రీరామనవమి
శుభాకాంక్షలతో..

డాక్టర్ రంగశాయి కుటుంబం
కర్నూలు, ఆంధ్రప్రదేశ్

వివాదాలకు కేంద్రమైన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చివరికి అత్యున్నత మైన రాష్ట్రపతి హోదాను కూడా రాజకీయం చేశారు. ఓట్ల రాజకీయాల కోసం ఎంత వరకైనా తెగించే బెంగాల్ సీఎం రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ రాష్ట్రపతి పర్యటనను వివాదాస్పదం చేశారు. అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలనే దృక్పథంతో నిత్యం ఘర్షణకు కాలుదువ్వే ఆమె.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును అవమానించి కేంద్ర ప్రభుత్వంపై తనకున్న అక్కసును తీర్చుకున్నారు. వివాదాలకు దూరంగా ఉండే ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బహిరంగంగా తీవ్ర అసహనం వ్యక్తం చేశారంటే ఆమె ఎంత బాధపడిందీ అర్థమవుతోంది. ఓట్ల బుజ్జగింపు రాజకీయాలతో దాదాపు 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడడంతో రాబోయే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకున్న మమత ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించడమే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్రంలోని మైనార్టీ ఓట్లను గంపగుత్తగా పొందాలనుకునే వ్యూహంలో భాగంగా రాష్ట్రపతి పర్యటనను కూడా కుటిల రాజకీయం చేసి మరోసారి వివాదానికి కేంద్ర బిందువుగా మారారు.

మమత అ రాష్ట్రపతికి

భారతదేశంలో రాష్ట్రపతి హోదా అత్యంత గౌరవనీయమైన రాజ్యాంగ పదవిగా ఉంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షణకు కట్టుబడిన భారత రాష్ట్రపతి దేశ, విదేశాల్లో ఎక్కడ పర్యటించినా ప్రొటొకాల్ పాటించడం ఆనవాయితీ. కేంద్ర హోం శాఖ రాష్ట్రపతి వెళ్లే సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ముందస్తుగానే పర్యటన సమయంలో పాటించాల్సిన నియామాలకు సంబంధించి అధికారిక మార్గదర్శకాలు జారీ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధనలన్నింటినీ తు.చ. తప్పకుండా అనుసరించాల్సిన ఆవశ్యకత ఉంది. భారత రాష్ట్ర పతికి భద్రతతో పాటు ఆ పదవి ప్రతిష్టకు భంగం కలగకుండా ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించి రాష్ట్రాలకు పంపుతుంది. అధికారంలో ఎవరు ఉన్నా రాజకీయా లకు అతీతంగా రాష్ట్రపతి పదవికి గౌరవ మర్యాదలు ఇచ్చే సంప్రదాయం దేశంలో ఉంది. అయితే దురదృష్టవశాత్తు ఇందుకు భిన్నంగా మమతా బెనర్జీ హయాంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అవమానం జరగడం దేశంలో సంచలనం రేపింది.

స్వయంగా సంతాల్ ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్, డార్జిలింగ్‌లో తొమ్మిదో అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొనేందుకు ఆసక్తిని చూపించారు. అత్యున్నత పదవిలో ఉన్న తమ సామాజిక వర్గానికే చెందిన ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరవు తుండడంతో ఈ సదస్సు భావోద్వేగాన్ని సంతరించు కుంది. సదస్సు నిర్వాహకులు రాష్ట్రపతిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో నిత్యం ఘర్షణ వైఖరి కోరుకునే మమతా బెనర్జీ సంతాల్ సదస్సును కూడా తమ రాజకీయాలకు ఒక పావుగా వాడుకున్నారు. కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రానికి ఆహ్వానించే ప్రొటొకాల్ మొదలుకొని సదస్సు నిర్వహణ వరకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడుగడుగునా అగౌరపర్చేలా వ్యవహరించింది.

పశ్చిమ బెంగాల్‌లో అడుగుపెట్టినప్పటి నుండి సంతాల్ సదస్సు ముగిసే వరకు గౌరవ రాష్ట్రపతి రాష్ట్రంలో అవమానాలు ఎదుర్కొన్నారు. మార్చి 7న డార్జిలింగ్ జిల్లాలో జరిగిన అంతర్జాతీయ సంతాల్ సదస్సుకు హాజరయ్యేందుకు ఢిల్లీ నుండి బాగ్‌డోగ్రా విమానాశ్రయానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేరుకోగా నిబంధనలు పాటించకుండా మొక్కుబడిగా కేవలం సిలిగురి మేయర్ మాత్రమే ఆమెకు స్వాగతం చెప్పడంతో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దురుద్దేశాలు బట్టబయలయ్యాయి. మమతా సర్కారు స్వాగతం ప్రక్రియ మొదలుకొని రాష్ట్రపతి పర్యటనను ఉద్దేశ పూర్వకంగా వివాదాస్పదం చేసి అభాసుపాలైంది.

సంతాల్ సామాజిక వర్గానికి చెందిన ప్రము ఖులు, ఆదివాసీ నాయకులు పాల్గొన్న ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత లభించినా రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూసింది. మొదట ఈ సదస్సును డార్జిలింగ్‌లోని బిధానగర్–ఫాన్సిదేవా ప్రాంతంలో జరపటానికి నిర్వహకులు అనుమతి కోరారు. అయితే అక్కడ సదస్సుకు తగినంత స్థలం లేదని, సౌకర్యాలు లేవని చెప్పడం ద్వారా అధికారులు అనుమతికి నిరాకరించారు. సదస్సు వేదికను సుదూర ప్రాంతానికి మార్చారు. వాస్తవానికి అక్కడ ఏర్పాట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం ఆసక్తి చూపలేదు. మొదట సదస్సు జరపాలనుకున్న ప్రాంతంలో సౌకర్యాలు లేవని స్థలం మార్చిన అధికారులు రెండో చోట వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. కొత్త ప్రదేశంలో సరైన ఏర్పాట్లు లేవనే విషయం కార్యక్రమానికి రెండు రోజుల ముందే బయటకు పొక్కింది. వేదిక వద్ద సౌకర్యాలు పూర్తిగా లేవని, రహదారులు కూడా బాగోలేవని వార్తలొస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోగా రాష్ట్రపతి పర్యటనను రద్దు చేసుకోవాలని సూచించారు. ఇక్కడే రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడుతనం బట్టబయలైంది. వేదిక మార్చమని సూచించిన ప్రభుత్వం కొత్త చోట ఏర్పాట్లు చేయలేదు. చివరికి పర్యటననే రద్దు చేయాలని సూచించారంటే వారు ఎలాంటి ఘర్షణ వైఖరి కోరుకుంటున్నారో స్పష్టమవు తోంది. అయితే ముందస్తుగానే కార్యక్రమం తేదీ నిర్ణయించడంతో పాటు అది ఆదివాసీల సదస్సు కావడంతో రాష్ట్రపతి హాజరయ్యేందుకే ఆసక్తి చూపారు. ఆమె వసతుల కంటే ఆదివాసీలను కలుసుకోవడానికి ప్రాధాన్యమిచ్చి తమ నిబద్ధతను చాటుకున్నారు.

తొలుత సమావేశం నిర్వహించాలనుకున్న డార్జిలింగ్ బిధానగర్‌లో జన సామర్థ్యానికి తగిన స్థలం లేదని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చెప్పినా, వాస్తవంగా అక్కడ సదస్సు కోసం భారీ స్థలం అందు బాటులో ఉందని తిరుగు ప్రయాణంలో స్వయంగా చూసిన రాష్ట్రపతే చెప్పారంటే ప్రభుత్వ కుట్రను అర్థం చేసుకోవచ్చు. సదస్సును విఫలం చేయాలనే దురుద్దేశంతో మారుమూల ప్రాంతంలో సదస్సు పెట్టి ప్రజలను రాకుండా చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది ఇక్కడ మరో దురదృష్టకరమైన అంశం ఏమిటంటే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్కడ ప్రయాణి

హంకారం.. అవమానం!

స్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో ఆ మార్గంలో రోడ్లు అపరిశుభ్రంగా చెత్త తొలగించకుండా కనిపించాయి.

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా రాష్ట్రాల్లో పాటించే ప్రొటొకాల్‌కు సంబంధించి 'బ్లూ బుక్' నియామకాలను పాటించాలి. కేంద్ర హోం శాఖ రాష్ట్రాలు పాటించాల్సిన అధికారిక మార్గదర్శకాలతో బ్లూ బుక్ రూపొందిస్తారు. ఇందులో భాగంగా రాష్ట్రపతి సదరు రాష్ట్రానికి వచ్చినప్పుడు గవర్నర్, ముఖ్యమంత్రి లేదా కనీసం ఒక మంత్రి స్వాగతం పలకాలి. దీనిని 'మినిస్టర్ ఇన్వయిటింగ్' అంటారు. ఈ నిబంధనను పాటించలేదు. రాష్ట్రపతి వచ్చిన సమయంలో గవర్నర్ మార్పు జరగడంతో ఆయన గైర్హాజరయ్యారు. అయితే ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు మంత్రులెవ్వరూ కూడా విమానాశ్రయానికి రాకుండా కేవలం మేయర్‌ను పంపి చేతులు దులుపుకున్నారు. నిబంధనల ప్రకారం రాష్ట్రపతి పర్యటనకు ముందు ప్రభుత్వం జిల్లా అధికారులు, పోలీస్ శాఖ, కేంద్ర భద్రతా సంస్థల మధ్య సమావేశాలు జరిపి సమన్వయం చేసుకోవాలి. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సయోధ్య లేకుండా వ్యవహరించింది. భద్రతకు సంబంధించి ప్రత్యేక భద్రతా బృందాలు మార్గంతో పాటు సమావేశం వేదిక వద్ద భద్రత నిర్వహణకు ముందస్తు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఇక్కడ సదస్సు ప్రాంగణాన్ని, ప్రయాణ మార్గాన్ని మార్చిన ప్రభుత్వం గందరగోళానికి కారణమైంది. రాష్ట్రపతి ప్రయాణించే మార్గం పరిశీలించి రోడ్లు, ట్రాఫిక్ పరిస్థితులను అంచనా వేయాలి. చెత్తా చెదారం తొలగించి రోడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. రాష్ట్రపతి భద్రతతో పాటు వారి గౌరవం కాపాడడానికి రూపొందించిన 'బ్లూ బుక్' నిబంధనలకు మమత బెనర్జీ తిలోదకాలిచ్చి నూతన రాజకీయ సంప్రదాయాలకు తెరలేపారు.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రాష్ట్రపతి ప్రొటొకాల్ ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన కేంద్ర హోం శాఖ పలు ప్రశ్నలకు సమాధానాలతో కూడిన వివరణను కోరింది. నిబంధనల ప్రకారం రాష్ట్ర సీఎం, ప్రధాన కార్యదర్శి, డీజీపీ రాష్ట్రపతికి ఎందుకు స్వాగతం పలకలేదు? రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్ రూములో నీళ్లు ఎందుకు లేవు? రాష్ట్రపతి కాన్వాయ్ వెళ్లే మార్గంలో చెత్త నిండిపోయినా ఎందుకు పట్టించుకోలేదు? సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలతో కూడిన వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దీంతో రెండు ప్రభుత్వాల మధ్య ప్రొటొకాల్ వివాదం రాజుకుంది.

మమతా బెనర్జీ ప్రభుత్వ తీరుతో కలత చెందిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రొటొకాల్ ఉల్లంఘనను ప్రస్తావిస్తూ... 'అంతర్జాతీయ సంతాల్ సదస్సుతో పాల్గొనడానికి సిలిగురికి వచ్చిన నన్ను రాష్ట్ర సీఎం, మంత్రులు ఆహ్వానించలేదు. నన్ను పట్టించుకోలేదు. సదస్సుకు తగిన ఏర్పాట్లు చేయలేదు. భారీగా ప్రజలు హాజరుకాని విధంగా ఇరుకైన ప్రదేశంలో సదస్సును నిర్వహించుకునేలా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హాజరు కాకపోవడం నన్ను బాధించింది.." అని వ్యాఖ్యానించారు. దీనిపై సీఎం స్పందిస్తూ "రాష్ట్రపతి హాజరైన సంతాల్ సదస్సును ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహించింది. ఈ సదస్సు ఏర్పాటు చేయడానికి తగినంత సిబ్బంది లేరని ముందే చెప్పాం. ప్రొటొకాల్ ఉల్లంఘన జరగలేదు. ఎన్నికల ముందు బీజేపీ సలహా మేరకు ఈ అంశాన్ని రాష్ట్రపతి ముర్ము రాజకీయం చేస్తున్నారు, ఎన్నికల సమయంలో పదేపదే పర్యటనకు వస్తే ఎలా?" అని ప్రశ్నించారు.

మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలతో అధికారం చేపట్టడంలో ఆరితేరిన మమతా బెనర్జీ రాష్ట్రపతి పర్యటనను కూడా ఎన్నికల్లో లబ్ధికి ఉపయోగించు కున్నారు. రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో రాష్ట్రపతి ప్రొటొకాల్ అంశాన్ని రాజకీయం చేస్తున్నారని విమర్శిస్తున్న మమతనే స్వయంగా ఈ విషయాన్ని ఎన్నికలతో ముడి పెట్టారు. ఆదివాసీల సదస్సుకు, రాష్ట్రపతి పర్యటనకు ఎన్నికలతో ఎలాంటి సంబంధం లేకపోయినా ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర అధికారులపై ఒత్తిడి తెచ్చి వివాదాస్పదం చేశారు.

మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలతో అధికారం చేపట్టడంలో ఆరితేరిన మమతా బెనర్జీ రాష్ట్రపతి పర్యటనను కూడా ఎన్నికల్లో లబ్ధికి ఉపయోగించు కున్నారు. రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో రాష్ట్రపతి ప్రొటొకాల్ అంశాన్ని రాజకీయం చేస్తున్నారని విమర్శిస్తున్న మమతనే స్వయంగా ఈ విషయాన్ని ఎన్నికలతో ముడి పెట్టారు. ఆదివాసీల సదస్సుకు, రాష్ట్రపతి పర్యటనకు ఎన్నికలతో ఎలాంటి సంబంధం లేకపోయినా ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర అధికారులపై ఒత్తిడి తెచ్చి వివాదాస్పదం చేశారు. ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహణలోని సదస్సుకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మమత వ్యాఖ్యానించడం విడ్డూరం. రాష్ట్రపతి పదవికి గౌరవమిస్తూ పర్యటనకు వచ్చినప్పుడు భద్రత కల్పించడం, సంబంధిత ప్రదేశాల్లో వసతులు కల్పించడం వంటి ప్రొటొకాల్ పాటించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుంది. ఒకవేళ ఎన్నికలున్నాయని భావించినా షెడ్యూల్ ప్రకటించలేదు కాబట్టి కోడ్ కూడా అమలులో లేదు. ఎన్నికల సందర్భంగా ప్రొటోకాల్ వివాదాన్ని రేపుతున్నారని బెంగాల్ సీఎం అనడం కూడా హాస్యాస్పదం. రాష్ట్రపతి కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఎక్కడా ఎన్నికల విషయాన్ని ప్రస్తావించలేదు. స్వయంగా మమత బెనర్జీనే ఎన్నికలతో ముడి పెడుతూ వ్యాఖ్యానించారు.

రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ప్రతి అంశాన్నీ ఎన్నికలతో ముడి పెట్టలేము. దేశంలో అత్యున్నత పదవైన రాష్ట్రపతి హోదాను కూడా తమ స్వార్థ రాజకీయాల కోసం వివాదాస్పదం చేయడం దురదృష్టకరం. రాష్ట్రపతి పర్యటనను వివాదాస్పదం చేస్తూ అవమానించడం క్షమించరాని నేరం. రాష్ట్రపతిని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించినట్టే. ఆదివాసీల సంప్రదాయాలకు గౌరవమిస్తూ, రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేస్తే ఇతర రాష్ట్రాలకు పశ్చిమ బెంగాల్ ఆదర్శంగా నిలిచేది. అదీ చేతకాకపోతే చేసిన పొరపాట్లకు కనీసం పశ్చాతాపం వ్యక్తం చేసినా ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేవారు. సంచలనం సృష్టించాలనే కుట్రలతో ప్రతీది రాజకీయం చేయాలని చూసే మమతా బెనర్జీ ఇప్పుడు అభాసుపాలయ్యారు. ఈ ఘటన ఆమెకు గుణపాఠం నేర్పిస్తే దేశంలో మరోమారు ఇతరులు ఇలాంటి సాహసం చేయరు.

– శ్రీపాద

లలిత...

లలిత; కుసుమ, సుమన్.

వీరందరూ లాల్‌బహదూర్‌శాస్త్రి కుటుంబ సభ్యులు.

ఆయన సతీమణి లలితాదేవి.

లాల్‌బహదూర్, లలితాదేవి దంపతుల తనయులు కుసుమశాస్త్రి, సుమన్‌శాస్త్రి.

'భారతరత్న' శాస్త్రీజీ.

జై జవాన్, జై కిసాన్ అని నినదించిన భరతమాత ముద్దుబిడ్డ.

అంతటి మహనీయ, మాననీయ నేత జీవిత భాగస్వామిని లలితా శాస్త్రీజీ. భర్త గురించిన భార్య విపులీకరణ అప్పట్లోనే పుస్తకంగా వెలువడి అపార పాఠకాదరణ అందుకుంది.

'నవ వధూ! రాగమధూ!
పుట్టింటికి శుభగౌరవ పుష్పమాల పంపించగ
మెట్టినింట శ్రీసుఖ సంప్రీత గీతి వినిపించగ
రావమ్మా లలితామయీ!
ముద్దులొలుకు నిరతము నీ ముఖఫలక శ్రీ తిలకము
కాంతులొలుకు సతతము నీ గళసూత్రము సముదాత్తము'

అని వనితాలోకం సంభావించిన భాగ్యశాలిని లలితా లాల్‌బహదూర్ శాస్త్రి. ఏప్రిల్ తొలిపక్షంలోనే ఆమె సంస్మృతి.

83 సంవత్సరాల జీవితకాలం.

మరెంతో విశేషం, విశిష్టం; సహజసిద్ధంగా తను గీత రచయిత్రి.

'దేశమాత' పదానికి విస్తృత నిర్వచనం అందించడమే తనదైన ఘనత, అగ్రగణ్యత. రెండే రెండు మాటల్లో 'సార్థక జీవని.'

అసలు పేరు లాలామణి.

స్వస్థలం – ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్. వింధ్యాచలదేవి ఆలయమున్న పవిత్ర స్థలం. వారణాసికి, ప్రయాగ్‌రాజ్‌కి అక్కడి నుంచి దూరం 80 కిలోమీటర్ల లోపు.

ప్రకృతి సుందరత్వానికి నెలవు ఆ పురం.

అక్కడ పుట్టిన ఆ మణి నలుగురు అన్నల ముద్దుల చెల్లి. ఆమెకి ఇద్దరు అక్కలు.

తండ్రి ఆమె బాల్యంలోనే కన్నుమూశారు. అప్పటి నుంచీ తల్లి ఆలనా పాలనలోనే జీవిత మంతా.

తొలి నుంచీ లాలామణి (లలితాదేవి)కి ప్రత్యేక అభిరుచులు. అవి : చుట్టుపక్కల గల స్త్రీలకు దుస్తుల అల్లిక పనులు నేర్పడం. ఇరుగు పొరుగువారికి భారతీయ ధార్మిక అంశాలను చదివి వినిపించడం. నిత్యమూ ఆలయాన్ని సందర్శించి కీర్తనలు ఆలపించడం.

ఈ మూడూ పరస్పర అనుబంధాలు. ప్రత్యేకించి విద్యార్థినులకు కళలు బోధిస్తూనే ఉపాధి మార్గం చూపడం ఒకటి.

పుస్తక పఠనం ద్వారా ఉన్నత విలువలు అలవరచడం రెండోది.

దైవ దర్శన రీతితో మనసును సదా ప్రశాంతంగా ఉంచడం మూడోది.

ఇవన్నీ ఆమె ధీశక్తికి సూచికలు.

ఒకరోజున ఆమె పొరుగున ఉన్న ఒక ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. పరామర్శకు వచ్చారు. రామ్‌దులారీదేవి. లాల్‌బహదూర్‌కి మాతృమూర్తి. ఇద్దరూ వచ్చారక్కడికి.

సరిగ్గా అదే సమయానికి అక్కడికే వెళ్లారు లాలామణి. అప్పుడు మొదటిసారిగా చూశారు లాల్‌బహదూర్‌ని.

బక్కపలచని వ్యక్తి. ఆ ముఖంలో తేజస్సు, కళలో ప్రతిఫలించే ఆత్మవిశ్వాసం. మాట సుతిమెత్తగా ఉన్నా, పలికే తీరులో ధాటితనం.

వీటన్నింటినీ ఆయనలో గమనించారామె. సౌమ్యత, గంభీరత కలగలిసి ఉండటం ఎంతగానో ఆకట్టుకుంది.

ఇరు కుటుంబాలకీ కొంత పరిచయమైతే ఉంది. ఆ ప్రభావమూ లాలామణి హృదయం మీద ఎంతో పనిచేసింది.

లాలామణి తల్లి కౌసల్యాదేవి అప్పటికే లాల్‌బహదూర్ గురించి విని ఉన్నారు. ఆ విధంగా కాలక్రమంలో అన్ని విషయాలూ తెలిశాయి. విస్తృతమయ్యాయి.

అప్పటికి ఆయనకి సంబంధించి:

భారత స్వాతంత్ర్య సమరంలో క్రియాశీలంగా ఉన్నారు లాల్‌బహదూర్. దేశమాత సేవకే కంకణం కట్టుకున్నారు. లాల్‌బహదూర్, లాలామణి మనసులు కలిశాయి. పెళ్లి మాటలు జరిగాయి.

వివాహ సందర్భంలో మీకు ఏం కావాలి?

– అమ్మాయి తరఫువారి ప్రశ్న.

జవాబుచెప్పింది మాత్రం ఆయన ఒక్కరే!

'ఏం కావాలంటే – ఒక చరఖా. రెండు జతల ఖద్దరు వస్త్రాలు'.

వధువు తరఫువారు ఇచ్చిందీ, వరుడి తరఫువారు పుచ్చుకుందీ అవే! పెళ్లి ప్రమాణం వధూవరులిద్దరూ చేశారు.

వివాహమయ్యాక లాలామణి 'లలితాదేవి' అయ్యారు. ఆ పేరుకీ ఆమె లలితత్వానికి అంతా సరిపోయింది.

కల్యాణమైన సంవత్సరానికి దంపతుల మకాం అలహాబాద్‌కి మారింది. కారణం....

లాలాలజపతిరాయ్ నేతృత్వంలోని సంస్థలో కీలక

. ధీరత



బాధ్యతని లాల్‌బహదూర్ వహించాల్సి రావడం.

కాపురం పెట్టారు. ఆ కాలంలో (దరిదాపు శతాబ్ది క్రితం) లాల్‌బహదూర్ నెల జీతం వంద రూపాయలు!

అతి చిన్న ఇంట్లో నివాసం.

అక్క, ముగ్గురు పిల్లల పోషణనీ ఆయనే చూసుకోవాల్సి వచ్చింది. పని భారం పెరిగింది లలితాదేవికి.

తక్కువ ఆదాయం, ఎక్కువ శ్రమ.

కుటుంబ నిర్వహణను సమర్థంగా చేపట్టారు లలితాదేవి శాస్త్రి.

భర్త, అత్త, ఆడపడుచు– ఏ ఒక్కరినీ నొప్పించకుండా ఎంతగానో మెప్పించారు.

ఇంటా బయటా శాస్త్రిగారికి అండదండగా నిలిచారు.

(ఆయన కాశీ విద్యాపీఠంలో చదివారు. జాతీయోద్యమంలోకి దూకేందుకు సిద్ధమైన విద్యార్థులకు అక్కడ ప్రత్యేక శిక్షణ! అదే విద్యాలయానికి రోజూ పదిమైళ్లు నడిచివెళ్లే వారాయన. నాలుగు సంవత్సరాల పర్యంతమూ అక్కడే విద్యాభ్యాసం. పరీక్షల్లో ప్రథమ శ్రేణి ఆయనకే. శాస్త్రి అనే డిగ్రీ కారణంగా లాల్‌బహదూర్‌శాస్త్రి అయ్యారు).

ఉప్పు సత్యాగ్రహంలో ఉత్తేజభరితంగా ప్రసంగాలు చేసిన ఆయనను ఆంగ్ల పోలీసులు నిర్బంధించారు. ఫైజాబాద్ కారాగారానికి తరలించారు. దరిదాపు ఎనిమిది నెలలు ఆయన జైలులోనే!

లలితాశాస్త్రికి ఆడపిల్ల జన్మించింది. ఆమె కుసుమ.

ఉద్యమంలో ఆయన పాత్ర నానాటికీ పెరిగింది. ఊరూరా పాదయాత్రలు సాగించేవారు. ఆంగ్ల పాలకుల దమనకాండ పెచ్చుమీరింది. అరెస్టులు ఎక్కువయ్యాయి. లాల్‌బహదూర్‌శాస్త్రిని మళ్లీ నిర్బంధించి, ఫైజాబాద్ జైలులో ఉంచారు.

అక్కడ కారాగారంలో ఉన్నప్పుడూ భారత జాతీయత వెల్లివిరిసేలా పుస్తక అనువాదాలు చేశారు.

విడుదలయ్యాక, ముఖ్యమైన పరిణామం:

లలితాశాస్త్రి నాయకత్వ బాధ్యతలు అందుకోవడం. తను ముందు నిలిచి, మిగతా స్త్రీలందరినీ ముందుకు నడిపించారామె.

మరో తనయ సుమన్ జననం.

నైనీ జైలుకి తరలించుకెళ్లారు. కొన్నాళ్లకు లాల్‌బహదూర్‌శాస్త్రి అనారోగ్యం బారిన పడిన కూతురును చూడాలని కారాగార అధికారులను అడిగితే; 'ఉద్యమం నుంచి విరమించుకుంటేనే...' అని సమాధానం!

వెనక్కి తగ్గలేదాయన. ఇంకా కొన్ని రోజులయ్యాక ఎలాగో అనుమతి లభించినా, ఆయన ఇంటికి చేరేసరికి కుమార్తె మరణం!!

అంతటి విషాదంలో పతికి ధైర్యం చెప్పి కర్తవ్యం నిర్దేశించింది సతీమణి లలితాశాస్త్రే! ఆ దంపతులకి ఉన్న గుండె దిటవు ఇంతా అంతా కాదు.

ఆయన తన జీవితంలో పలు సంవత్సరాలు జైళ్లలోనే ఉన్నారు. కాలం ఎన్ని విషమ పరీక్షలు పెట్టినా, భర్తకి అండదండగా ఉండి అర్థాంగి అనిపించుకున్నారామె.

క్విట్ ఇండియా ఉద్యమవేళ, లాల్‌బహదూర్‌శాస్త్రీజీని అజ్ఞాత ప్రదేశానికి తరలించుకుపోయారు ఆంగ్ల పోలీసులు. ఇలా ఎన్నెన్ని కంటక స్థితిగతులు ఎదురైనా, మొక్కవోని ధైర్యం ఆమెది. ఆ సాహసం అనుపమానం.

స్వాతంత్ర్యం తర్వాత, మంత్రి పదవులు చేపట్టిన జీవిత సహచరుడికి మరిన్ని సహాయ సహకారాలందించారు ఆమె. ఆయన కేంద్రమంత్రి కావడంతో, కుటుంబ నివాసం దేశరాజధానికి మారింది. అప్పటి నుంచీ అదే నివాస గృహంలో ఉన్నారు లలితా శాస్త్రి. అటు తర్వాత ప్రధానిగా శాస్త్రీజీ.

ఆగని కాలచక్రం మరెన్నో పరిస్థితులను మోసుకొచ్చింది. ఆయన దివంగతులయ్యాక, తనకు తానే గుండె నిబ్బరం చేసుకున్నారు. భర్త పేరిట సేవానికేతన్ స్థాపించి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి కొనసాగించారు.

జీవిత అనుభవాలను వివరించిన లలితాశాస్త్రి... వాటన్నింటినీ పుస్తకరూపంలో చూసుకున్నారు. తన మనోభావనలకు దీటైన పద్యాలు, గేయాలు, ఇతర వాటినీ రచించి ప్రచురింపచేశారు. చివరిదాకా ఆదర్శప్రాయ జీవితం గడిపారు.

ఆమె శాశ్వతంగా కునుమరుగై ఇప్పటికి 32 ఏళ్లు. అయినా, నేటికీ ఆ స్మృతి అందరి మనోపథంలోనూ ఉంటూ వస్తోంది.

లాలామణి, లాల్మణి, లలిత...ఈ పేర్లన్నింటికీ తగిన ధీశక్తి లలితా శాస్త్రిది. ఆ స్ఫూర్తి ఎన్నటికీ తరగనిది. నిత్యమూ వర్ధిల్లేది!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్



Ramayana Retold with Scientific Evidences (శాస్త్రీయ ఆధారాలతో మరొకసారి రామాయణం) పుస్తకాన్ని సరోజ్ బాలా రచించారు. వాల్మీకంలోని ఖగోళ, పురావస్తు, భౌగోళిక ఆధారాలను ఉపయోగించుకుని శ్రీరాముని జీవితంలోని ఘట్టాలను ఆమె వాస్తవాలుగా నిరూపించారు. నాసా (NASA) తీసిన 'రామసేతు' ఉపగ్రహ చిత్రాలను, ప్లానెటోరియం సాఫ్ట్ వేర్ ద్వారా గ్రహించిన ఖగోళ శాస్త్ర ఆధారాలను ఆ చారిత్రక సత్యాల నిరూపణకు వినియోగించారు. ఆ వివరాలను అధ్యయనం చేయడం గొప్ప అనుభవం.

రామాయణం చరిత్రేననడానికి అనేక భౌగోళిక, పురావస్తు, శాస్త్రీయ ఆధారా లున్నాయి. రామసేతు (ఆడమ్స్ బ్రిడ్జి), అయోధ్య, జనకపూర్, చిత్రకూట్, దండకారణ్యం, హంపి (కిష్కింధ) రామేశ్వరం, లేపాక్షి వంటి ప్రదేశాలు నేటికీ ఉన్నాయి. శాటిలైట్ చిత్రాలు అందించిన రామాయణ కాలపు వృక్షశాస్త్ర/ ఖగోళశాస్త్ర ఆధారాలు ఉన్నాయి. ఇవి నాటి పురాతన చారిత్రక వాస్తవాన్ని సమర్థిస్తున్నాయి.

రామసేతు తమిళనాడులో భాగమైన రామేశ్వర (పంబన్) ద్వీపానికీ, శ్రీలంకకు చెందిన మన్నార్ ద్వీపానికీ మధ్య ఉన్న ఇసుకదిబ్బల శ్రేణి. వీటిలో ఇసుక సున్నపురాయి ఎక్కువ. హిందూ మహా సముద్రంలోని ఈ ఇసుక దిబ్బల పొడవు 18 మైళ్లు (30 కిలో మీటర్లు). 1788లో ఆస్ట్రేలియాకు చెందిన బొటానికల్ ఎక్స్‌ప్లోరర్ జోసెఫ్ పార్క్ అన్వేషణల ఆధారంగా, ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన మొదటి సర్వేయర్ జనరల్ జేమ్స్ రెనలే ఒక మ్యాప్‌ను గీశాడు. దీనిని మేప్ ఆఫ్ హిందూస్థానీ అని లేదా మేప్ ఆఫ్ మొగల్ ఎంపైర్ అనేవారు. నాసా ఉపగ్రహ చిత్రాలు దీనిని ధృవీకరించాయి.

వాల్మీకి రచన ప్రకారం శ్రీరాముడు వానరసైన్యం సాయంతో ఈ సేతువును నిర్మించాడు. పలురకాల చెట్లకాండాలతో, నీళ్లలో తెలియాడే ఇటుకలతో ఈ వారధిని నిర్మించి (నేటికి అవి రామేశ్వరంలో కనిపిస్తాయి), వానర సైన్యాన్ని లంకకు తీసుకువెళ్లి, రాక్షసులను ఓడించి సీతామాతను తీసుకువచ్చాడు. పర్షియా (నేటి ఇరాన్)ను జయించడానికి క్రీ॥పూ॥ 332లో అలెగ్జాండర్ టైర్ (ద్వీపం) నగరానికి (ప్రస్తుతం లెబనాన్ తీరంలో ఉంది) ఒక వంతెన లేదా కాజ్‌వేను నిర్మించాడు. టైర్ నగరం సముద్ర తీరం నుండి సుమారు కిలోమీటర్ దూరంలో ఉండి జయించడానికి కష్టంగా ఉండేది. అలగ్జాండర్ ఇంజనీర్లు సముద్రంలో సుమారు 800 మీటర్ల నుండి ఒక కిలోమీటర్ పొడవైన వంతెనను నిర్మించారు. ఇప్పుడు అది ద్వీపకల్పంగా మారిందని పరిశో ధనలలో తెలిసింది. దీని నిర్మాణానికి వారు రామసేతును నమూనాగా తీసుకున్నారన్న అభిప్రాయం ఉంది.

శ్రీరాముడు అయోధ్య దక్షిణ భాగమైన 'రామకోటి'లో జన్మించాడు. అయోధ్య కోశల రాజధాని. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో ఉంది. ఇక్కడే నేడు బాలరామునికి దేవాలయం నిర్మించారు.నేపాల్ రాజధాని కట్మాండుకు ఆగ్నేయంలోని జనక్‌పూర్‌లో జానకీ మందిరం ఉంది. సీతమ్మతల్లి జన్మించింది ఇక్కడే. సీతారామ కల్యాణం జరిగిందీ ఇక్కడే. నేటికి జనక్‌పూర్‌లో కల్యాణానికి చుట్టుప్రక్కల గ్రామాల వారు పసుపుకుంకుమలు తీసుకువస్తారు. శ్రీరామ చంద్రునికి జనక్‌పూర్‌లో కొంతభూమి ఇచ్చారట. ఏటా నవమినాటికి కొంత ధాన్యంతో నేపాలీలు అయోధ్య వచ్చేవారు. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో ఆ భూమిపై వచ్చిన ఆదాయాన్ని (స్త్రీ ధనం) గుర్తుగా ఏటా తీసుకువచ్చి నవమినాడు జానకమ్మకు ఇచ్చేవారట. నెహ్రూ ప్రధాని అయ్యాక దానిని తిరస్కరించినట్లు చెపుతారు. తద్వారా ఆ సంప్రదాయం పోయింది.

బిహార్‌లోని దర్భంగా జిల్లాలో అహల్యాస్థాన్ ఉంది. యాగరక్షణకు బయల్దేరిన శ్రీరాముడు మార్గ మధ్యలో గౌతముడి భార్య అహల్యను కటాక్షిస్తాడు. ఈ ప్రదేశమే అహల్యాస్థాన్. ఈ ఆలయానికి సమీపంలో భోజ్‌పూర్ ఉంది. ఇక్కడే శ్రీరాముడు తాటకిని సంహరిస్తాడు.

శ్రీరాముడు చిత్రకూట్‌లో 14 ఏళ్లు అరణ్యవాసం చేశాడు. భరతుడు వచ్చి అన్నను కలిసింది ఇక్కడే. చిత్రకూట్‌లో సీతారాముల పాదముద్రలున్నాయి. ఈ ఆలయం ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మధ్య ఉంది.

రావణ వధ తరువాత శివుడిని పూజించడానికి రాముడు ప్రతిష్టించిన లింగం రామేశ్వరంలో ఉంది. రుష్యమూక పర్వతం, హనుమంతుడు రాముని కలిసిన ప్రదేశం, కర్ణాటక హంపి ప్రాంతంలో ఉన్నాయి. జటాయువు రావణునితో పోరాడి సీతను రక్షించే ప్రయత్నంలో కూలిన చోటు-లేపాక్షి. 'లేపక్షి' అని రాముడు అన్నట్లుగా ప్రతీతి. అది ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలో ఉంది, అదే 'లేపాక్షి'.

మిస్టీరియస్ కోబ్రాహుడ్ గుహ శ్రీలంకలో సిగిరియాలో ఉంది. ఈ గుహగోడలపై పురావస్తు శాస్త్రవేత్తలు కొన్ని చిత్రాలను గుర్తించారు. అవి సీతమ్మ తల్లిని అసురులు బంధించిన దృశ్యాలుగా చెబుతారు. శ్రీలంకలో 'సీతా కోటువ' అనే ప్రదేశం ఉంది. రావణుడు సీతమ్మతల్లిని అపహరించాక ఇక్కడనే బంధించాడని చెపుతారు. శ్రీలంకలో నిజమైన అశోకవనం ఉంది. ఈ వనానికి సమీపంలో హనుమాన్ పాదముద్రలు కనిపిస్తాయి.

రాక్షసులకు వానరులకు మధ్య విజయదశమి రోజున ప్రారంభమైన యుద్ధం 21 రోజులు జరిగింది. 21వ రోజున శ్రీరాముడు రాక్షసులను ఓడించి సీతాదేవిని తీసుకుని అయోధ్యకు వచ్చాడు. ఆ రోజునే దీపావళి చేసుకున్నారు (దసరా నుండి దీపావళికి 21వ రోజులు). దీపావళి రోజున రామ లీలా మైదానంలో రావణ సంహారం కార్యక్రమాన్ని నిర్వహించడం అందుకే.

"The scientific evidence given in the book relating to dates of important events in

రామాయణా

the life of Sri Rama, along with the sky views and pictures of other artifacts, are so realistic that the reader gets transported to the Ramayana era and feels as if one is actually watching the events happening"

(Sonal Mansingh Padmavibhushan, Member of Rajya Sabha)

సరోజ్ బాలా పరిశోధన శ్రీరాముని జననంతో ప్రారంభమైంది. వాల్మీకి రామాయణం ప్రకారం చైత్ర శుక్ల నవమి 5114 బి.సి.ఇ. ఈ రోజుకు ఖగోళ శాస్త్రలెక్కల ప్రకారం నరిగ్గా సరిపోయింది. "Sequential astronomical dates exactly matched the discriptions in Ramayana then I looked for other supporting evidences" (P-23). రామాయణ కాలంలో వాడిన ఆయుధాలు, వంటపాత్రలు, నగలు, విలువైన రాళ్లు, ఫలాలు, కూరగాయలు ధాన్యం, కందమూలాలలను శోధించినట్లు ఆమె చెప్పారు. ఆమె సింధు, గంగ, సరస్వతి నదీ పరివాహక ప్రాంతాలలో జరిపిన త్రవ్వకాలలో ఈ వస్తువులు దొరికాయి. ముఖ్యంగా రాగి బాణాలు (అంబులు), ఉంగరాలు, చూడామణి (తల గొలుసు) మట్టిపాత్రలు, బియ్యం బార్లీ, దానిమ్మలు, మొదలైనవి. కార్బన్ 14 టెస్టింగ్ ప్రకారం ఈ వస్తువుల కాలం బి.సి.ఇ. 7000

-4000. ఇది ఖగోళ శాస్త్ర పరిశోధనలకు దగ్గరగా ఉన్నది. దీనిని నిర్వహించినవారు ఉత్తర ప్రదేశ్ పురావస్తు శాఖ. భారత పురావస్తు సర్వే (ఎ.ఎస్.ఐ) ఇచ్చిన నివేదికలో ఇవి ఉన్నాయి. వాల్మీకి గొప్ప భూగోళశాస్త్రవేత్త. తన గ్రంథంలో నేటి ఉత్తరంలో అఫ్ఘానిస్తాన్, దక్షిణంలో రామేశ్వరం, పడమరన మహారాష్ట్ర (నాసిక్), తూర్పున కోటుమ్‌సర్ (ఛత్తీస్‌ఘఢ్) సరిహద్దుగా గుర్తించాడు (కోటుమ్‌సర్ బన్తర్ జిల్లాలోనిది). ఇవి రామరాజ్యానికి సరిహద్దులు.

శ్రీరాముని చరిత్రను నిర్మించగలమా? దానికి ఆధారాలు చూపించగలమా? సరోజ్ బాలా వేసుకున్న మొదటి ప్రశ్న ఇది. ఆ ప్రకారం కాలగణన, గ్రగేరియన్ కేలండర్లు, నాటి ఆహారపు అలవాట్లు, పురావస్తువులు, నాటి జీవజాలం, భూమి దాని పరిభ్రమణం, నీరు దాని పెరుగుదల, ఆకాశం, వివిధ రుతువులలో అది కనిపించే విధానం, గ్రహాల కదలిక, మానవ పరిణామక్రమం, జంతు-వృక్ష సంపద, అడవులు వాటి వివరణ, మొదలైన ఎన్నో విషయాలను తెలుసుకోవడానికి ఎందరితోనో

నికి శాస్త్రీయత

చర్చించారు. ప్లానిటోరియం సాఫ్ట్‌వేర్‌ను కూడా వాడారు.

మహర్షి వాల్మీకి రామాయణం (రామకథను) రామాయణ కాలంలోనే రాసి ఆ కావ్యాన్ని శ్రీరాముని బిడ్డలైన లవకుశులచే అయోధ్యలోనే పాడించాడు. ఆ గాన మాధుర్యానికి శ్రీరాముని కొలువు తన్మయత్వంలో మునిగిపోయింది. తరువాత భారత దేశంతో పాటు ప్రపంచదేశాలలో వాల్మీకి రచనలతో ధీటైన రామాయణాలు సుమారు 3000 వరకూ వెలువడినాయి.

తాను ఫిజీ దేశానికి వెళ్లినప్పుడు ఎదురైన అనుభవం గురించి సరోజ్ బాలా ప్రస్తావించారు. 300 ఏళ్ల క్రితం ఈస్ట్ ఇండియా కంపెనీ భారతీయ కార్మికులను తీసుకువెళ్లింది. వారు తమతోపాటు 'రామచరిత మానస్' తీసుకువెళ్లారు. ఇప్పటికి కష్ట సమయాలలో వారు చదువుకునే గ్రంథం అదే.

వివిధ భాషలలోను రామాయణాలు వచ్చాయి. 11వ శతాబ్దంలో తమిళంలో కంబకవి 'రామావతరం', 14వ శతాబ్దంలో మాధవకందలి అస్సామీ భాషలో "సప్తకాండ రామాయణం" రాశారు. 16వ శతాబ్దంలో సంత్ ఏకనాథ్ మరాఠీ భాషలో 'భవర్త రామాయణం'. అప్పుడే ముల్లా అబ్దుల్ ఖాదిర్ బదయూనీ వాల్మీకి రామాయణాన్ని పెర్షియన్ భాషలోనికి అనువదించాడు. 17వ శతాబ్దంలో గోస్వామి తులసీదాస్ రామచరిత మానస్‌ను అవధీ (హిందీ) భాషలో రాశాడు. 18వ శతాబ్దంలో గురు గోవింద్ సింగ్, గోవింద్ రామాయణాన్ని గురుముఖి లిపిలో అందించాడు. 19వ శతాబ్దంలో రాధేశ్యామ్ రాసిన రామాయణం నుంచే రామలీలా మైదానంలో జరిగే రామాయణ ఉత్సవానికి సంభాషణలు తీసుకుంటారు. ఇది ఉత్తర భారతం అంతటా ఉంది. 20వ శతాబ్దంలో తెలుగులో విశ్వనాథ రామాయణ కల్పవృక్షం రాశారు. 21వ శతాబ్దంలో వీరప్ప మొయిలీ 'శ్రీ రామాయణ మహా విశేషణం' పేరుతో రామకథ రాశారు. వీళ్లందరి కథలకు స్ఫూర్తి వాల్మీకి రామాయణమే. సరోజ్ బాలా మాత్రం గోరఖ్‌పూర్ ప్రెస్ ముద్రించిన 'శ్రీమద్ వాల్మీకి రామాయణం'



(సంస్కృతం-ఇంగ్లీషు అర్థం) మూలాధారంగా తీసుకున్నారు.

వాల్మీకి శ్రీరామచంద్రుని స్ఫురద్రూపిగా, సద్గుణశీలిగా, మహావీరునిగా, దయార్ద్ర హృదయునిగా, మానవజాతిలో మహోన్నతునిగా చిత్రించాడు. మంచి సోదరుడు, మంచి స్నేహితుడు, మంచి భర్త, వీటన్నిటికన్నా ఎక్కువగా ఒక గొప్ప సంఘ సంస్కర్తగా చిత్రించాడు. సీతామాతను స్త్రీ జాతికే ఆదర్శ మహిళగా చిత్రించాడు. అన్నదమ్ములకు ఉదాహరణగా రామలక్ష్మణులను చెపుతారు. ఆంజనేయునికి మించిన రామభక్తుడు లేడు. ఇలా అన్ని పాత్రలను ఈ మానవజాతి ఉన్నంత కాలం ఉండేటట్లు చిత్రించాడు వాల్మీకి.

సుమారు 2500 సంవత్సరాల క్రితమే గ్రామ గ్రామాన రామమందిరాల నిర్మాణం జరిగింది. పదవ శతాబ్దం నుండి శిల్పాలు చెక్కడం, కాన్వాస్‌లపై పెయింటింగ్‌లు వేయడం, 16వ శతాబ్దంలో ఆర్చ్‌లు కట్టడం ప్రారంభమైంది. 1652లో మేవార్ సంస్థానంలో "సాహిబ్‌దిన్" అనే చిత్రకారుడు రామాయణ కథను అనేక కాన్వాస్‌లపై చిత్రించాడని బాలా రాశారు. అయోధ్యలో దొరికిన శాసనం గహద్వాల్ రాజవంశీకుడు గోవిందాచార్య (1114-1154) విష్ణు హరి దేవాలయాన్ని నిర్మించినట్లు తెలుపుతున్నది. 11వ శతాబ్దం నాటి నాగరీలిపి శాసనం ఒకటి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్‌లో దొరికింది. దీనిని చందేల రాజవంశీకుడు కీర్తివర్మ 1060-1100 మధ్య వేయించాడు. రామజన్మ భూమి వివాదంలో ఇవి ఉడతా సాయం చేశాయి. శ్రీరామచంద్రుడు ఉత్తమ పురుషుడు. భారతీయ సిద్ధాంతం ప్రకారం మానవుడు మహానీయుడైతే, దేవునిగా రూపాంతరం చెందుతాడు. Indian concept transformation of man into God (Nar Se Narayan) and therefore, Dasarath Putra Ram is considered to be the embodiment of God Rama" (P.7) అని ప్రఖ్యాత చరిత్రకారిణి సుమిత్రా మహాజన్ ఈ గ్రంథానికి రాసిన ముందుమాటలో వ్యాఖ్యానించారు.

సరోజ్ బాలా తన గ్రంథాన్ని ఏడు అధ్యాయాలుగా విభజించారు. అయోధ్య న్యాయపోరాటంలో ఏ ఆధారం ఎలా సాక్ష్యం చెప్పిందో కూడా ఆమె వివరించారు. మొదటి అధ్యాయం లవకుశులు అయోధ్యలో రామకథను గానం చేయడం. దానిలో భాగంగా దశరథ మహారాజు నిర్వహించిన పుత్ర కామేష్టియజ్ఞం, ఆ సందర్భంలో ఆకాశంలోని గ్రహస్థితి, దశరథునికి నలుగురు కుమారులు జన్మించడం వర్ణించారు. అలహాబాద్ హైకోర్టు ఆదేశాల ప్రకారం రామజన్మభూమి ఉండటం కొన్ని పురావస్తు ఆధారాలను కోర్టుకు సమర్పించడం, సమర్పించిన వాటిలో 7000 సంవత్సరాల నాటి రాగి బాణాలు, మట్టిపాత్రలు (టెర్రాకోట) బియ్యం, గోధుమలు, వంటపాత్రలు, అయోధ్య నుండి మిథిల

మార్గంలోని త్రవ్వకాలలో దొరికిన ఆధారాలు ఇచ్చారు. 2వ అధ్యాయంలో సీతారామలక్ష్మణుల అరణ్యవాసం, చిత్రకూట్ (నేటి హంపీ), ముందుగా శృంగవరపూర్ గుహ నిషాదుని కోటకు చేరిన కథ. ఆ చిత్రాలను సాహెబ్‌దిన్ వేశారు. ఇవి కోర్టుకు సమర్పించారు. 3వ అధ్యాయంలో దండకారణ్యం, రుషులు శరభంగ, సుతీక్షణ్ అగస్త్య మహామునుల దర్శనం, శూర్పణక ఉదంతం ఉంటాయి. ఇక్కడే కరదూషణుని సంహరించాడు శ్రీరాముడు. ఆరోజు సూర్యగ్రహణం. పంపాతీరాన శబరిని కలియడం, దండకారణ్యం నుండి సీతాపహరణ, దండకారణ్యంలోని వృక్ష- జంతు సంపద ఆధారంగా తీసుకున్నారు. 4వ అధ్యాయంలో వానరవీరులైన సుగ్రీవుని, హనుమను కలియడం, వాలి సంహారం. ఈ రోజు ఉదయం సూర్యగ్రహణం పట్టింది. సుగ్రీవుని కిష్కింధ రాజ్యానికి రాజుగా పట్టాభిషేకం, రామలక్ష్మణులు ప్రస్రవన్ గుహలో (తుంగభద్రానది ఒడ్డున) జీవించడం, హంపీప్రాంతంలో రామయణానికి సంబంధించిన అనేక పురావస్తు ఆధారాలున్నాయి. కాబట్టి దీన్ని ప్రపంచవారసత్వసంపదగా UNESCO ప్రకటించింది.

5వ అధ్యాయం సీతాన్వేషణ, హనుమ లంకకు ప్రయాణం, శ్రీలంక ప్రాంతంలో చంద్రగ్రహణం ఉన్నాయి. సీతమ్మకు చూపడానికి ఉంగరం తీసుకువచ్చాడు హనుమ. ఆమె చూడామణిని ఇచ్చింది. ఇక్కడ 5000 సంవత్సరాల నాటి ఆధారాలుగా త్రవ్వకాలలో దొరికినా ఉంగరాలనూ, చూడామణులను కోర్టులో సమర్పించారు. 6వ అధ్యాయంలో శ్రీరామచంద్రుడు తన వానర సైన్యంతో కిష్కింధ నుండి రామేశ్వరానికి అక్కడ నుండి రామసేతు మీదగా లంకాపురానికి చేరారు. దీనికి 7000 సంవత్సరాలనాడు రామసేతు నిర్మాణంలో వాడిని ఇటుకలు, రాళ్లు, సున్నం ఆధారాలుగా చూపారు. రావణుని చంపి విభీషణునికి పట్టాభిషేకం జరిపించారు. ఇందుకు సంబంధించి 200 ఏండ్ల నాటి వర్ణచిత్రం ఆధారంగా చూపారు.

7వ అధ్యాయంలో శ్రీరామచంద్రుడు సీతమ్మతల్లి పదేళ్లు రాజ్యాన్ని ఏలారు. కానీ అపార్థాల కారణంగా గర్భవతిగా ఉన్న సీతామాతను తీసుకువెళ్లి అడవిలో వాల్మీకి ఆశ్రమం దగ్గర దింపుతారు. అక్కడే లవకుశులు జన్మిస్తారు. ఉత్తర భారతదేశంలో 8 రాజ్యాలు ఏర్పడతాయి, వాటిని 8 మంది రాకుమారులు పరిపాలిస్తారు. దీనికి సంబంధించిన పురావస్తు ఆధారాలు దొరికాయి. వీటి ఆధారాలతో శ్రీరామచంద్రుడు అయోధ్యలో జన్మించాడనడానికి కావలసిన చారిత్రకాధారాలు విరివిగా దొరికాయి. కాబట్టి నవంబర్ 9, 2019లో ఇచ్చిన తీర్పు శ్రీరామచంద్రునికి అనుకూలంగా వచ్చింది. దాని పర్యవసానమే నేటి బాలరాముని మందిర నిర్మాణం.

"In India the core culture goes beyond time. It precedes the arrival of Islam, it precedes the arrival of Christianity. It is when we accept India in all its splendid glory that, with a shared past as a base, we can look forward to a shared future of peace and prosperity, of creation and abundance. Our past is there, with us forever. It has to be nurtured in good faith, not destroyed in exercises of political one-upmanship" Dr. A.P.J. Abdul Kalam, Ignited Minds, Chapter -5

డా. కొశింశెట్టి సీత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు



మార్చి 22 ప్రపంచ జల దినోత్సవం

సకల ప్రాణికోటికి జీవాధారమైన నీటికి భారతీయ సంస్కృతిలో గల ఆధ్యాత్మిక ప్రాశస్త్యము ఇది.

భౌతిక అవసరాలకే గాక ఇంకా ఎన్నో రకాలుగా మన జీవితాలలో నీరు ప్రాధాన్యతను కలిగి ఉంది. ఆధ్యాత్మికంగా కూడా నీటికి గల ప్రాధాన్యత ఎంతో విశేషమైనది.

1. పూజ చేసేటప్పుడు ఆచమనం చేస్తాం.
2. సమర్పించేటప్పుడు నీళ్లు వదులుతాం.
3. దానాలు చేసేటప్పుడు నీళ్లను వదులుతూ ఆ కార్యాన్ని చేస్తాం.
4. మునులు శపించేటప్పుడు చేతిలోనికి నీళ్లు తీసుకుని విసిరేవారు.
5. భోజనం చేసేటప్పుడు నీళ్లతో పరిషేచనం చేస్తాం.
6. భోజనం ముగించిన తర్వాత కూడా చుట్టూ నీళ్లు జల్లుతాం.
7. దోసిట నీళ్లు తీసుకుని సూర్యునికి అర్ఘ్యమివ్వటం సంధ్యావందనంలో ప్రధానమైనది.
8. దేవాలయాలలోకి వెళ్ళేముందు కాళ్లు కడుక్కుని లోనికి ప్రవేశిస్తాం.
9. ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు కూడా కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్ళడం మన ఆచారం.
10. ఏదైనా అశౌచం వచ్చినప్పుడు పసుపు నీళ్లు జల్లి శుద్ధి చేస్తాం.

ఇలా భారతీయ జీవనంలో అన్ని రకాలుగా విడదీయరాని ప్రాశస్త్యాన్ని సంతరించుకుంది నీరు.

మనం ఉంటున్న గ్రహం భూమి. ఇందులో మూడింట రెండు వంతులు నీరే ఉంది. ఈ నీటిలో ఒక్క శాతం మాత్రమే ప్రాణికోటి మనుగడకు పనికి వస్తుంది. ఈ నీరు నదులలో, చెరువులలో, బావులలో మనకి లభ్యమవుతోంది.

నీరు లేకపోతే మనం బతకలేం. పక్షులు విలవిల్లాడిపోతాయి. చెట్లు మోడువారిపోతాయి. భూమి బీటలు వారిపోతుంది. ప్రకృతి మొత్తం జీవకళ కోల్పోతుంది.

తాగునీటి వనరులైన నదులు, చెరువులు, భూగర్భ జలాలు అనేక రకాలుగా

జలమే జీవము

"ఏకాదశ రుద్రులలో శంకరుని నేను" అంటాడు శ్రీకృష్ణుడు భగవద్గీతలో విభూతియోగంలో. ఈ శంకరునికి ఎనిమిది రూపాలు. వాటిలో జలమూర్తి ఒకరు. 'భవము' అనగా 'అగునది' అని అర్థము. మన ప్రాణమునకు ఆధారము అగునది జలము. అందుకే జలమూర్తి అయిన శివుని 'భవుడు' అంటాము. ఈ భవుని భార్య 'భవాని'. అందుకే అమ్మవారిని 'భవానీ భావనా గమ్యా భవారణ్య కుఠారికా" అని శ్రీలలితా సహస్రనామాలలో స్తుతిస్తాం.

కలుషిత మవుతున్నాయి.

మధ్య పసిఫిక్ సముద్రంలో గల కామన్వెల్త్ దేశాలలో ఒక స్వతంత్ర దేశం "కిరిబాటి". ఇది 33 పగడపు దీవుల సముదాయం. ఈ దీవులలోని స్వచ్ఛమైన జలాశయాలు ఈ దేశపు ప్రధాన వనరులు. ఇటీవలి కాలంలో పర్యావరణ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. ఫలితంగా సముద్ర జలాల మట్టం పెరిగి కిరిబాటీ దీవుల భూగర్భ జలాలు ఉప్పు మయమవుతున్నాయి. ఫలితంగా తాగు నీటి కొరతతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ఆఫ్రికాలోని కెన్యా దేశంలో 'టర్కానా' సరస్సు ఉంది. అక్కడి ప్రజల ప్రధాన జీవనాధారం పశు పోషణ. పెరుగుతున్న భూతాపం వల్ల ఆ సరస్సు ఎండిపోయి అక్కడ నీటి కొరత ఏర్పడింది. ఫలితంగా చుట్టుపక్కల చెట్లు ఎండిపోతున్నాయి. బతుకుతెరువు కోసం అక్కడి ప్రజలు పశువులను తీసుకొని చుట్టు పక్కల దేశాలకు వలసలు పోతున్నారు.

తాగునీటి వనరులు కలుషితమవుతున్నా, అంతరించిపోతున్నా ఎటువంటి సమస్యలు వస్తాయనడానికి పై రెండూ తాజా ఉదాహరణలు.

ఇప్పటికీ గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్ల కొద్దీ నడచి వెళ్లి ఇంటికి తెచ్చుకునే వారున్నారు. నీటి ఎద్దడి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల ప్రజలు నేటికీ ఎదుర్కొంటున్న పరిష్కారం కాని సమస్య.

తాగునీరు అంటే కేవలం తాగడానికే కాదు; మన దైనందిన ఇతర అవసరాలకు ఉపయోగ పడే నీరు కూడా.

భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 2002లో భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు. అదే సంవత్సరం ఐక్యరాజ్య సమితి(ఐరాస) సదస్సును ఉద్దేశించి ప్రసంగించవలసిందిగా కలాంకు ఆహ్వానం వచ్చింది. "మై లవ్ లెటర్ టు 2070"– 2070కి నా ప్రేమలేఖ పేరుతో ఐరాస వేదికపై చేసిన ప్రసంగంలో డా. కలాం 2070 నాటికి పర్యావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో వివరించారు. తన ప్రసంగంలో ఒక చోట ఆయన ఇలా అంటారు: "ఇప్పుడున్న పర్యావరణ కాలుష్యం ఇలాగే కొనసాగితే 2070 నాటికి ప్రపంచంలోని ఆడవాళ్లంతా శిరోజాలు లేకుండా ఉంటారు. ఎందుకంటే ఆ రకంగా వారానికి ఒకసారి తలస్నానం చెయ్యడానికి అయ్యే నీటి ఖర్చును నివారించవచ్చని!"

ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల మంది నీటి ఎద్దడి వల్ల ఆహార కొరత, అనారోగ్యం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి నీటి ఎద్దడి కారణంగా గ్లోబల్ జి.డి.పి.కి 8 శాతం నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నీటి ఎద్దడికి ముఖ్య కారణాలు

1. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల వల్ల సకాలంలో వర్షాలు కురవకపోవడం
2. అపరిమితమైన నగరీకరణ
3. బహుళ అంతస్తుల భవనాలలో నివసించే వారి కోసం అదే పనిగా భూగర్భ జలాలను తోడేయడం
4. వ్యవసాయ భూములను వ్యాపార పంటల కోసం అవసరానికి మించి వాడటం. ఆ క్రమంలో అధిక మోతాదులో నీటిని వినియోగించాల్సి వస్తోంది.
5. అడ్డూఅదుపు లేకుండా పెద్ద ఎత్తున పారిశ్రామిక వ్యర్థాలు నదీ జలాలను కలుషితం చేస్తున్నాయి. దీనిపై ఎలాంటి చట్టపరమైన పర్యవేక్షణ, నియంత్రణ లేదు.
6. ఆధునికత బాట పట్టిన ప్రజలు నీటిని ఒక విలాసవస్తువుగా చూస్తున్నారు. పార్కులు, ఖరీదైన రిసార్టులలో సరదా కాలక్షేపం పేరుతో నీళ్లు దుర్వినియోగం అవుతున్నాయి.

నీటి ఎద్దడి ప్రభావం

1. వ్యవసాయోత్పత్తులు తగ్గిపోతాయి. పంట భూములు బీడువారిపోతాయి.
2. ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతారు.
3. ఆహారోత్పత్తులలో సారం తగ్గిపోతుంది.
4. గ్రామాలు దీర్ఘకాలిక కరవుకాటకాలతో ఇబ్బందులు పడతాయి.
5. రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల శిశు మరణాల సంఖ్య పెరుగుతుంది.
6. ప్రపంచంలో పలు దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటాయి.

పరిష్కారాలు

1. భూగర్భ జలాల పెంపుదల దిశగా వర్షపు నీటిని ఆదా చేసేందుకు ఏర్పాట్లు చేయాలి.
2. ఇళ్లల్లో కూడా వర్షపు నీటిని ఆదా చేసే వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలి.
3. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు తక్షణ అవసరంగా ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చెయ్యాలి.

ప్రభుత్వ ఏర్పాట్లు

1. పైపుల ద్వారా గ్రామాలకు నీటి సరఫరా కోసం ''జల్‌జీవన్'' పథకం తోడ్పడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో దీనికోసం రూ. 630 కోట్లు కేటాయించారు.
2. "జల్ తారా" పథకం ద్వారా భూగర్భ జలాలను వృద్ధి చేసేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి.

చివరిగా ఒక్క మాట! ప్రాణికోటి మనుగడకు నీరే మూలాధారం. ఈ నీటిపట్ల మన ఆలోచనల్లో సమూలమైన మార్పు రానిదే మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా అది బూడిదలో పన్నీరు పోసిన తీరుగా వృథా ప్రయాసే అవుతుంది.

ప్రొ. దుగ్గిరాల రాజకిశోర్
8008264690

అమెరికా, యు.కె, ఇజ్రాయెల్‌ల నుంచి వచ్చే నౌకలపై ఆంక్షలు విధించినప్పటికీ, ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారైన భారతదేశానికి చెందిన చమురు నౌకలు హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించడానికి ఇరాన్ అనుమతించడం తాజా పరిణామం. రెండుదేశాల విదేశాంగశాఖ మంత్రులైన జైశంకర్, అబ్బాస్ అరగ్చిల మధ్య జరిగిన దౌత్య చర్చలు ఈ సానుకూల పరిణామానికి దారితీశాయి. దీంతో మార్చి 12న పుష్పక్, పరిమళ్ వంటి నౌకలు మన దేశానికి ప్రయాణం కావడం తాజా పరిణామం. ఇదే పరిస్థితి కొనసాగితే మనదేశం చమురు ఇబ్బందుల నుంచి బయటపడినట్టే భావించాలి. ఈ ఏడాది ఫిబ్రవరి 28న మొదలైన ఇరాన్, ఇజ్రాయెల్-యుఎస్‌ల మధ్య యుద్ధం మొత్తం ప్రపంచ గమనాన్నే మార్చివేసింది. ఈ యుద్ధం కేవలం మూడు దేశాలకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, భౌగోళిక, ఆర్థికపరంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.

ఈ యుద్ధంలో యుఎస్-ఇజ్రాయెల్‌కు బ్రిటన్ మద్దతుగా నిలవగా, ఇరాన్‌కు పరోక్షంగా రష్యా, చైనాలు మద్దతిస్తున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఇది మరో "ప్రచ్ఛన్న యుద్ధాన్ని" తలపింపజేస్తోంది. విచిత్రమేమంటే ఈ యుద్ధం విషయంలో అమెరికా, యూరప్ దేశాల మధ్య విభేదాలు తలెత్తడం గమనార్హం. ముఖ్యంగా యు.ఎస్. చేస్తున్న ఈ యుద్ధాన్ని ఫ్రాన్స్, జర్మనీలు వ్యతిరేకిస్తున్నాయి. ఇదిలా ఉండగా మొజ్తాబా ఖమేనీ మరణించిన తన తండ్రి అయెతుల్లా అలీ ఖమేనీ స్థానంలో ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నిక కావడం కూడా అంతర్గతంగా వ్యతిరేకతకు దారితీసింది. 1979 తర్వాత మొట్ట మొదటిసారి అధికారం తండ్రి నుంచి కుమారుడికి బదిలీ కావడమే ఇందుకు ప్రధాన కారణం. ఇది ఇస్లామిక్ విప్లవం మౌలిక సూత్రాలకు విరుద్ధమన్నది వ్యతిరేకుల వాదన. ముఖ్యంగా ఇటువంటి వంశపారంపర్య రాజకీయాలను సమూలంగా మార్చివేయడమే ఇస్లామిక్ విప్లవం ప్రధాన లక్ష్యమైన నేపథ్యంలో తాజా పరిణామం కులీన వర్గాల్లో ఇబ్బందిని సృష్టిస్తోంది. ఇక దేశంలోని సంస్కరణవాద గ్రూపులు కూడా మొజ్తాబా నియామకాన్ని వ్యతిరేకించడం సహజమే. 2009లో దేశంలో చోటు చేసుకున్న అల్లర్లను కర్కశంగా అణచివేయడంలో ఈయన పాత్ర బలీయంగా ఉన్నదనేది సంస్కరణ వాదుల ఆరోపణ.

విస్తరిస్తున్న యుద్ధం

ప్రస్తుతం యుద్ధం లెబనాన్, సిరియా, యెమెన్, ఇరాక్‌లకు కూడా విస్తరించడంతో, ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. లెబనాన్‌లో ఇజ్రాయిల్ దాడుల వల్ల 7.6లక్షల మంది నిరాశ్రయులు కావడం తాజా పరిణామం. చమురుశుద్ధి కర్మాగారాలపై దాడుల వల్ల టెహ్రాన్ వంటి నగరాల్లో ఆమ్ల వర్షాన్ని పోలిన "నల్లటి వర్షం" కురిసింది. దీనివల్ల విపరీతమైన గాలి కాలుష్యం, ఆరోగ్య సమస్యలకు దారితీసింది. ఇరాన్ సరిహద్దు దేశాలైన టర్కీ, అజర్ బైజాన్‌లకు లక్షలాది మంది ఇరాన్ ప్రజలు వలస వెళ్లడంతో ఆ దేశాలపై తీవ్ర

భౌగోళిక వత్తిడి పెరిగింది. ప్రపంచ చమురు సరఫరాలో 20% వాటా కలిగిన హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో బ్రెంట్ క్రూడాయిల్ ధర ఒక్కసారిగా బ్యారల్‌కు 120 డాలర్లకు పెరిగింది. కువైట్, ఇరాక్, సౌదీ అరేబియాల్లో చమురు ఉత్పత్తి రోజుకు 6.7మిలియన్ బ్యారల్స్ తగ్గింది. గల్ఫ్ ప్రాంతంలోని విమానాశ్రయాలపై ఇరాన్ దాడుల వల్ల 4వేల విమాన సర్వీసులు రద్దయ్యాయి. యుద్ధం ప్రారంభమైన 96 గంటల్లోనే ప్రపంచ స్టాక్ మార్కెట్లు 3.2 ట్రిలియన్ డాలర్ల మేర నష్టపోయాయి. ఇది కేవలం ఆయుధాల పోరు మాత్రమే కాదు, ప్రపంచ దేశాల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న మహా సంక్షోభంగా మారింది.

మన నౌకలకు అనుమతి

ప్రస్తుతానికి మన చమురు నౌకలు హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించడానికి ఇరాన్ అనుమతించిన నేపథ్యంలో ఇంధన సమస్యకు తక్షణ పరిష్కారం లభించినట్టే. అన్నింటికీ మించి ఇరాన్, ఇజ్రాయెల్ రెండూ మనకు మిత్ర దేశాలే. తన మనుగడకోసం ఇజ్రాయెల్ చేస్తున్న ఈ పని మనకూ ప్రయోజనం కలిగిస్తుండటమే ఇందుకు కారణం. ఇరాన్‌లోని ఛబ్బహార్ పోర్టును మనదేశం నియంత్రిస్తోంది. ఒక నెలపాటు రష్యానుంచి చమురు కొనుగోలు చేయడానికి భారత్‌కు అనుమతి ఇస్తున్నామని అమెరికా ప్రకటించడం మరో విచిత్రం! ఎందుకంటే ప్రైవేటు సంస్థలు తప్ప మన ప్రభుత్వ సంస్థలు యదేచ్ఛగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్నాయి. అయితే ఈ మినహాయింపు ద్వారా కొనుగోలు చేసిన చమురును శుద్ధి చేసి అవసరాలు తీరిన తర్వాత మిగిలినది యూరప్ దేశాలకు ఎగుమతి చేయాలన్నది అమెరికా కోరిక! మన విదేశాంగ విధానం దేశ అవసరాలకు అనుగుణంగా స్వతంత్రంగా వుంటుందని మనదేశం ఇదివరకే స్పష్టం చేసింది.

ఇరాన్ అణ్వస్త్రాలపై అనుమానాలు

అణ్వాయుధాల తయారీ వాడకం ఇస్లాంకు వ్యతిరేకమని మొజ్తబా తండ్రి, దివంగత అలీ ఖమేనీ గతంలో ఫత్వా జారీచేశారు. ఇప్పుడు కొత్త నాయకుడు మొజ్తబా తండ్రి విధానాన్ని అనుసరిస్తారా లేక మారుస్తారా అన్నది ఇంకా తేలలేదు. తండ్రి మరణం తర్వాత బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు మొజ్తబా ప్రజల ముందుకు రాకపోవడంతో, అణ్వాయుధాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అణ్వాయుధాలను తయారు చేయాల్సిందేనని ఇరాన్ సైన్యం (ఐఆర్‌జీసీ) వత్తిడి ఈయనపై తీవ్రంగా వుంది. "మా ఉనికిని దెబ్బతీసేలా అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులకు పాల్పడితే అణ్వాయుధ సిద్ధాంతాన్ని మార్చుకోక

తప్పదని'' ఇరాన్ ఉన్నతాధికారులు గతంలో హెచ్చరించడం గమనార్హం. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) ప్రకారం, ఇరాన్ వద్ద 60% వరకు శుద్ధి చేసిన యురేనియం నిల్వలున్నాయి. వీటిని బాంబు తయారీకి అవసరమైన 90% స్థాయికి తీసుకెళ్లడం చాలా సులభమని సంస్థ స్పష్టం చేసింది.

మధ్యవర్తిత్వానికి పుతిన్ యత్నం

అయెతుల్లా ఖమేనీ హత్యను కుట్రపూరిత చర్యగా వర్ణించిన రష్యా, అమెరికా బలగాల కదలికలకు సంబంధించిన సమాచారాన్ని ఇరాన్‌కు రహస్యంగా అందిస్తోందన్న వార్తలు వస్తున్నాయి. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధంలో ఉన్న రష్యా ప్రత్యక్షంగా ఇరాన్‌కు సహాయం చేసే స్థితిలో లేదు. ఇరుదేశాల మధ్య ఒప్పందంలో "పరస్పర రక్షణ" అనే క్లాజు లేకపోవడం కూడా ఇందుకు కారణం. అయితే రష్యాకు ఇరాన్ సన్నిహిత మిత్రదేశం.

ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు అండగా నిలిచింది. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని నిలుపుచేయడానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్యవర్తిత్వం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

చమురు సరఫరాలకోసం చైనా తపన

ప్రపంచంలో అతిపెద్ద చమురు దిగుమతిదారైన చైనా, ఈ యుద్ధం వల్ల తమ చమురు సరఫరాలు ఎక్కడ దెబ్బతింటాయోనని భయపడుతోంది. యుద్ధాన్ని ఆపేసి తక్షణం చర్చలు జరపాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ పదేపదే కోరుతుండటానికి ప్రధాన కారణం ఇదే. అయితే హోర్ముజ్ జలసంధి నుంచి చైనా చమురు నౌకలకు ఇరాన్ అనుమతించడం ఆ దేశానికి ఊరటనిస్తోంది. ఈ యుద్ధంలో ఇరాన్‌కు మద్దతుగా నిలిచిన చైనా, అక్కడ నాయకత్వ మార్పునకు యు.ఎస్. చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తోంది. విశేషమేమంటే గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను చైనా ఖండించడం. ఎందుకంటే ఈ దేశాలనుంచి కూడా చైనా చమురును దిగుమతి చేసుకుంటోంది మరి! ఈ యుద్ధంలో రష్యా ఇంటెలిజెన్స్, డిఫెన్స్ టెక్నాలజీ పరంగా ఇరాన్‌కు సహాయం చేస్తుండగా, చైనా దౌత్య, ఆర్థికపరంగా అండగా ఉంటోంది. ఈ ప్రక్రియలో మధ్యప్రాచ్యంలో యు.ఎస్.ను బలహీనపరచడం రష్యా లక్ష్యం కాగా, చైనా మాత్రం తన ఇంధన సరఫరాకు ఆటంకం రాకుండా ఉండే లక్ష్యంతో వ్యవహరిస్తోంది.

నలిగిపోతున్న పాకిస్తాన్!

ఏ భౌగోళిక పరిస్థితులు తనకు ప్రాధాన్యత కల్పిస్తున్నాయని పాకిస్తాన్ భావిస్తున్నదో అవే ఇప్పుడు గుదిబండగా మారడంతో విలవిలలాడుతోంది. పొరుగుదేశం ఇరాన్, ఆర్థిక-సైనిక సంబంధాలున్న సౌదీఅరేబియాల మధ్య నలిగిపోతోంది. ఇరాన్‌పై దాడులు చేయడానికి, వైమానిక స్థావరాలను ఉపయోగించుకోవడానికి అనుమతించాలని అమెరికా పాకిస్తాన్‌పై వత్తిడి తెస్తోంది. ఒకవేళ ఒప్పుకుంటే ఇరాన్ తన క్షిపణులను పాక్ వైపునకు మళ్లిస్తుంది. అంగీకరించకపోతే యు.ఎస్. నుంచి ఆర్థిక సహాయం నిలిచిపోతుంది. సౌదీ అరేబియాతో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ తన సైన్యాన్ని సౌదీకి పంపిస్తే, ఇరాన్‌తో కోరి శత్రుత్వం తెచ్చుకున్నట్టే. ఇప్పటికే ఇరాన్‌తో సత్సంబంధాలు లేక పాక్ ఇబ్బందులు పడుతోంది. ఖమేనీ మరణం తర్వాత పాకిస్తాన్‌లోని షియావర్గం ప్రజలు అమెరికా కాన్సులేట్‌పై దాడులు చేశారు. మరే ఇతర దేశంలో జరగని స్థాయిలో అల్లర్లు జరిగాయి. దీనికి తోడు ఆఫ్ఘనిస్తాన్‌తో ప్రత్యక్ష యుద్ధం పాకిస్తాన్‌ను రాచపుండు మాదిరిగా సలుపుతోంది. ఆఫ్ఘన్‌ల దాడిలో నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ మరోసారి ధ్వంసమైంది. బలూచిస్తాన్ క్వెట్టాలోని కీలక సైనిక స్థావరం "12వ కార్ప్స్ హెడ్ క్వార్టర్స్", ఖైబర్ ఫక్తూన్‌ఖ్వాలోని సైనిక క్యాంపులపై ఆఫ్ఘన్ తాలిబన్లు దాడులు చేసి ధ్వంసం చేయడంతో తలెత్తుకోలేని స్థితి ఏర్పడింది! అబోటాబాద్, నౌషెరా, జమ్ముద్ ప్రాంతాల్లోని సైనిక ప్రాంతాలపై డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. దీనికితోడు దేశంలోని తెహ్రిక్ ఏ తాలిబాన్ పాకిస్తాన్ (టీటీపీ)కి ఆఫ్ఘన్ తాలిబన్లు పూర్తి మద్దతిస్తున్నారు. ఈ రెండు యుద్ధాలతో అసలే దుర్భరంగా ఉన్న ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఒకే రోజులో పాక్ స్టాక్ మార్కెట్ 16వేల పాయింట్లు కోల్పోవడం గమనార్హం. ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసి వేయడంతో దేశంలో పెట్రోలు దొరకడంలేదు. దీనికి తోడు ఆఫ్ఘనిస్తాన్ నుంచి లక్షల సంఖ్యలో శరణార్థులు దేశంలోకి ప్రవేశిస్తుండటంతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఒకవైపు ఇరాన్, మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ నుంచి పాక్ ముప్పును ఎదుర్కొంటున్నది. అంతర్గతంగా బలూచ్ వీరులు, తెహ్రిక్ ఏ తాలిబన్‌ల దాడులు, సింధ్ ప్రాంత ప్రజల ఆందోళన, పీఓకే ప్రజల్లో నిరసన వంటివి పాక్ పాలకులకు నిద్రలేని రాత్రులను మిగులుస్తున్నాయి. మరోవైపు అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం, రెండు దేశాలతో యుద్ధాలు, అంతర్గత అనిశ్చిత పరిస్థితులు పాకిస్తాన్‌ను విచ్ఛిన్నం దిశగా తీసుకెళుతున్నాయి. ఈ దశలో చైనా సహాయం కోసం పాకిస్తాన్ అర్రులు చాస్తున్నా, ఆశించిన స్పందన ఉండటంలేదు. ప్రపంచ పరిణామాల నేపథ్యంలో చైనా చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుండటమే ఇందుకు కారణం. ఆఫ్ఘనిస్తాన్‌తో యుద్ధం వల్ల తన సీపెక్ (చైనా-పాకిస్తాన్ ఆర్థిక నడవా) ప్రమాదంలో పడటంతో, తక్షణం యుద్ధం ఆపేలా తాలిబన్లతో చర్చలు జరపాలని చైనా వత్తిడి తెస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌తో చైనాకు భారీ మైనింగ్ ఒప్పందా లుండటంతో ఇప్పుడు ఈ యుద్ధం ఆగిపోవడం దానికి చాలా అవసరం. పాకిస్తాన్ ఆర్థికంగా దివాళా తీయడం వల్ల తాను ఇచ్చిన రుణాలు తిరిగి రావని చైనా భయపడుతోంది. దీనికి తోడు చైనా ఇంజినీర్లపై తరచుగా జరుగుతున్న దాడుల పట్ల ఆ దేశం అసహనంగా ఉంది. చైనా ఎప్పుడూ ఉచితపీఠంగా ఏదీ ఇవ్వదు. ఇప్పుడు తన రుణాల కింద కొన్ని భూభాగాలను తనకు రాసివ్వాలని పాకిస్తాన్‌ను కోరుతోంది. ఈవిధంగా పాకిస్తాన్ అన్ని విధాలుగా తాను తీసుకున్న గోతిలో తానే పడుతున్నది.

ప్రపంచంలో అతిపెద్ద చమురు దిగుమతిదారైన చైనా, ఈ యుద్ధం వల్ల తమ చమురు సరఫరాలు ఎక్కడ దెబ్బతింటాయోనని భయపడుతోంది. యుద్ధాన్ని ఆపేసి తక్షణం చర్చలు జరపాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ పదేపదే కోరుతుండటానికి ప్రధాన కారణం ఇదే. అయితే హోర్ముజ్ జలసంధి నుంచి చైనా చమురు నౌకలకు ఇరాన్ అనుమతించడం ఆ దేశానికి ఊరటనిస్తోంది. ఈ యుద్ధంలో ఇరాన్‌కు మద్దతుగా నిలిచిన చైనా, అక్కడ నాయకత్వ మార్పునకు యు.ఎస్. చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తోంది.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

పశ్చిమాసియాలో యుద్ధానంతర అనిశ్చితి చమురు ఆస్తులపై నియంత్రణ కోసం జరిగే పోటీతో తీవ్రమైన సవాళ్లను కలిగిస్తుంది. ఇరాన్‌ను ఉక్కు పిడికిలితో పాలిస్తుంది. భారత్‌కు చేయాల్సిన పని తగ్గిస్తుంది.

‘యు’ద్ధాన్ని త్వరలో ముగించడం’ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జె ట్రంప్ చేసిన ప్రకటనను దాని మూల విలువగా తీసుకోలేము. అమెరికా, ఇజ్రాయెల్ రెండూ ఇరాన్‌పై ప్రారంభించిన యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని మార్కెట్లు, వాటాదారులు కూడా ఆశించడంలేదు.

అంతేకాకుండా, ఈ యుద్ధం పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. కీలకమైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా లేదా లక్ష్యాలను చేరుకోకుండా అకస్మాత్తుగా ముగిసినప్పటికీ, పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తాయి.

ఖండాల్లోని పెద్ద, చిన్న, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న లేదా అభివృద్ధి చెందని దేశాలకు, ఈ యుద్ధంలో ఒకరు భాగస్వామి అయినా లేదా దూరంగా ఉన్నా ప్రభావం అనులోమానుపాతంలో ఉంటుంది.

వేల సంఖ్యలో ప్రాణనష్టం, పశ్చిమాసియా దేశాలలో దశాబ్ద కాలంగా మౌలిక సదుపాయాల ధ్వంసం కాకుండా, ఈ యుద్ధం పెద్దగా ఫలితం ఇవ్వకపోవచ్చు.

ఇజ్రాయెల్‌కు చెందిన బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌ను తక్కువ అంచనా వేయాలనే అహంకారాన్ని తగ్గించుకోవచ్చు. అయితే ఈ జంట విజయ సంకేతాలను ప్రదర్శిస్తారు. రక్తపాత సంఘర్షణ సమయంలో, తరువాత ఇంటర్వ్యూలు ఇస్తారు. ఆ తర్వాత అమెరికన్ సమీకృత ఆస్తులను తిరిగి పొందడానికి బిలియన్ల డాలర్ల కాంట్రాక్టులను గెలుచుకోవడానికి పోటీ పడతారు.

కనీసం ఇప్పటివరకు, మోజ్తాబా ఖమేనీ నేతృత్వంలోని ఇరాన్‌లోని ప్రస్తుత షియా నాయకత్వాన్ని లొంగిపోయేలా చేసే ప్రాథమిక లక్ష్యాన్ని యుద్ధం సాధించలేదు. అధ్యక్షుడు ట్రంప్ యుద్ధానికి ‘విజయవంతమైన ముగింపు’ అని చెప్పుకుంటున్నప్పటికీ, ఇరాన్ నాయకత్వం ధిక్కరిస్తూ, దాని నిబంధనలు, సమయం, అది సముచితమని భావించే విధంగా వివాదాన్ని ముగించాలని ప్రతిజ్ఞ చేసింది.

‘ఇరాన్‌లో ఏమీ మిగిలి లేదు’ అనే నినాదం అమెరికన్ చమురు లాబీని శాంతింపజేయడం, వారి ఇళ్లకు చమురు, గ్యాస్ సరఫరా పూర్తిగా అంతరాయం కలిగిస్తుందని భయపడుతున్న యూరోపియన్ యూనియన్ భాగస్వాములను శాంతింపజేయడం కావచ్చు.

రెండవ లక్ష్యం కొత్త పాలనను స్థాపించడం, షియాల మత పాలనను పూర్తిగా కూల్చివేయడం,

యుద్ధానంత

టెహ్రాన్‌లో మరింత ప్రజాస్వామ్య, బహిరంగ, సరళమైన, అమెరికన్ స్నేహపూర్వక పాలనను ప్రారంభించడం. కానీ, అది చాలా కాలం దూరంలో ఉన్నట్లు అనిపిస్తుంది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు మత నాయకత్వాన్ని, విప్లవాత్మక గార్డులను వ్యతిరేకించిన యువకులు ఇరాన్ వీధుల్లో ఆనందించడం లేదు.

బదులుగా, ‘ఇరాన్‌ను బయటి వ్యక్తులు కాదు, ఇరానియన్లు పాలించాలి’ అనే అధిక భావన ఉంది. సాధారణ ఇరానియన్లలో ఈ జాతీయవాద విస్ఫోటనం అధ్యక్షుడు ట్రంప్, అతని ముఖ్య సలహాదారులు ఊహించని విషయం. అందువల్ల, గాజా వంటి ఇరాన్ కోసం టెహ్రాన్‌లో పగ్గాలు చేపట్టే మరొక ట్రంప్ ప్రేరేపిత పాలన బోర్డు ఉండక పోవచ్చు.

మూడవదిగా, అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం

శ్రీరామనవమి శుభాకాంక్షలు

SBI HOME LOANS

We are providing SBI Home Loans

» HOME LOANS
» TAKE OVER LOANS
» CONSTRUCTION LOANS
» LOW INTEREST
» DOOR STEP SERVICE
» SPEED PROCESS

K. SESHA CHARY
Home Loan counselor
HLC Code: TELHL C00057
8297246222

ర సవాళ్లు, అవకాశాలు

మలుపు తిప్పే అవకాశం ఉందని, యుద్ధానంతరం ఇరాన్ వ్యవహారాలను చేపట్టడానికి ఇంద్రధనస్సు కూటమిలో భాగంగా టెహ్రాన్‌లోని మైనారిటీ సమూహాలతో పాటు షియాలు, సున్నీలు ఇద్దరినీ ఒకే వేదికపైకి తీసుకురావచ్చని తెలుస్తోంది. తేడాలు ఉన్నప్పటికీ, అజర్‌బైజాన్ టర్క్, కుర్దులు, లూర్స్, బలూచ్‌లు, అరబ్బులు, తుర్క్‌మెన్‌లు వంటి మైనారిటీలు ఈ ఇంద్రధనస్సు కూటమిలో చేరడాన్ని పరిగణించవచ్చు. ఇప్పటివరకు, షియాల భాగస్వామ్యం లేకుండా టెహ్రాన్‌లో బాధ్యతలు చేపట్టాలనే ట్రంప్ ఆలోచనకు ఈ మైనారిటీలు అంగీకరించలేదు.

నాల్గవదిగా, ఇంద్రధనస్సు కూటమి యూరోపియన్ శక్తులు, యూఎస్ చేతుల్లో కీలుబొమ్మ ప్రభుత్వంగా నడుచుకోకపోవచ్చు, తనను తాను నొక్కి చెప్పుకోకపోవచ్చు, దాని స్వంత మార్గాన్ని రూపొందించుకోకపోవచ్చు.

ఐదవది, పశ్చిమాసియాలోని దాని దజను పొరుగు దేశాల నుండి ఇరాన్ పూర్తిగా ఒంటరి కావడం కూడా జరగకపోవచ్చు. ఈ దేశాలలో యూఎస్ ఆస్తులపై బాంబు దాడి ముస్లిం ప్రపంచంలో ఇరాన్ వ్యతిరేక ప్రచారానికి దారితీయక పోవచ్చు. బదులుగా, ఇస్లామిస్ట్ కథనం యూఎస్, దాని మిత్రదేశాలకు వ్యతిరేకంగా ఇరాన్ ఒంటరిగా నిలబడటం కనిపించడంతో దీనికి విరుద్ధంగా ఉండవచ్చు. యూఎస్ స్వాధీనం చేసుకోవడాన్ని నిరోధించడానికి ఇతర పశ్చిమాసియా దేశాలు ఇరాన్ వెనుకకు వస్తాయా అనేది బిలియన్ డాలర్ల ప్రశ్న.

ఆరవదిగా, అమెరికన్ వ్యతిరేక భావన ముందుకు సాగుతున్నప్పుడు పశ్చిమాసియా వ్యవహారాల్లో చైనా, రష్యా, ఇతరుల పెద్ద భాగస్వామ్యాన్ని రేకెత్తిస్తుంది. ఇరాన్ పునర్నిర్మాణంలో కూడా, ఈ శక్తులు వనరులు, పెట్టుబడులతో కీలక పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే అవి యూఎస్ వ్యతిరేక మార్గాన్ని అనుసరించడంలో వ్యూహాత్మక ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటాయి.

ఏడవదిగా, యుద్ధానంతర దృష్టాంతంలో, అతిపెద్ద సమస్య ఇరాన్ అపారమైన చమురు, గ్యాస్ ఆస్తులు, హార్ముజ్ గల్ఫ్‌పై నియంత్రణను కలిగి ఉండటం, తద్వారా కీలకమైన షిప్పింగ్ లైన్లు, ఇంధన సరఫరాల కదలిక, సరుకు రవాణా మొదలైనవి.

ఎనిమిదవదిగా, ముస్లిం ప్రపంచం ఐక్య ప్రగతిశీల స్వరంగా తనను తాను నిలబెట్టుకున్న 57 మంది సభ్యుల ఇస్లామిక్ సహకార సంస్థ –ఓఐసీ పశ్చిమ ఆసియాలో కొత్త వాస్తవాలను ప్రతిబింబించేలా యుద్ధానంతరం పెద్ద మార్పులకు లోనవుతుంది.

సభ్య దేశాలు రాడికల్ ఇస్లామిస్ట్ ఎజెండాను స్వీకరించినట్లయితే, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లయితే, అటువంటి అంతరాయం కలిగించే శక్తులను మరింతగా పెంచడానికి మౌలిక సదుపాయాలను సృష్టించినట్లయితే ఈ మెగా సమ్మేళనంలో చీలిక మరింత తీవ్రమవుతుంది.

తొమ్మిదవదిగా, ఇప్పటివరకు షరియా సూత్రాలపై నడుస్తున్న బ్యాంకులు, ఆర్థిక సంస్థలను సంస్కరించడం, 'ప్రపంచాన్ని ఇస్లామీకరించడం'లో మునిగిపోయిన ముస్లింలను ఒక మత సమూహంగా, పాశ్చాత్య చట్రం బిగించివేస్తుంది.

యుద్ధోన్మాదానికి గురికాని భారత్ వంటి దేశాలకు పశ్చిమాసియా సంబంధాలలో అవకాశం, సమానమైన సవాళ్లు ఉన్నాయి. సేవల పరిశ్రమ, కార్పొరేట్లు, ఆర్థిక రంగం, ఇతర ప్రాంతాలలో ఎక్కువగా పనిచేస్తున్న కోటిమందికిపైగా ప్రవాసులతో కూడిన దయాస్పోరా యుద్ధానంతర ఇరాన్, ఇతర పశ్చిమాసియా రాజధానులలో పెద్ద పాత్ర పోషిస్తుంది. హింస, యుద్ధాన్ని వ్యతిరేకించే శాంతియుత దేశంగా భారత్ 'వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి'ని కొనసాగించింది. సంఘర్షణలో సమాన దూరంలో ఉండి, పోరాడుతున్న పార్టీలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ప్రయత్నించింది. యుద్ధం ముగిసినప్పుడు, అమెరికా,యూరోపియన్ యూనియన్‌తో గల్ఫ్ పునరుద్ధరించిన సంబంధాలలో 'సమతూకం పాటించే అతి పెద్ద శక్తి' పాత్రను పోషించగలగడం భారత్‌కు అత్యంత ఆమోదయోగ్యమైనది. ఆర్థిక, అభివృద్ధి రంగంలో, భారత్ ఎటువంటి సంకోచం లేకుండా టెహ్రాన్‌తో భాగస్వామి కావచ్చు. ఇది ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి పశ్చిమాసియా భారతదేశం రెండింటికీ ప్రయోజనం చేకూరుస్తుంది. ఆ క్రమం ఈ ప్రాంతంలో స్థిరత్వం త్వరగా తిరిగి వచ్చి అంతర్జాతీయంగా ఇరాన్‌తో సంబంధాలను కొత్తగా ప్రారంభించాలి.

కె.ఎ.బదరీనాథ్

డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్,
సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ అండ్
హోలిస్టిక్ స్టడీస్, న్యూఢిల్లీ.

K. HANUMAN PRASAD
B.E.

With Best Compliments From

Cell: 9247471986

hanuman planners
ARCHITECTS & ENGINEERS

VASTU PLANNERS, VALUERS, SURVEYORS, ENGINEERS & CONTRACTORS
#16-11-310/15/1/3, Shop No. 5, Sandya Giri Tower, Metro Piller No. 1490, Opp. Lane,
Opp. T.V. Tower, Malakpet, Hyd - 36. E-mail: hanumankprasad@gmail.com.

ఇటీవలి నెలల్లో భారతదేశాన్ని సందర్శించే ప్రపంచ నాయకుల సంఖ్య భారీగా ఉంది. అలా భారతదేశాన్ని సందర్శించిన అగ్ర నాయకులలో రష్యా నాయకుడు వ్లాదిమిర్ పుతిన్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిలియన్ అధ్యక్షుడు లూలా డా సిల్వా, యూరోపియన్ కమిషన్ చైర్‌పర్సన్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఉన్నారు. మార్చి మొదటి వారంలో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సందర్శించారు. ప్రపంచ శాంతిని నిర్ధారించడంలో, అనేక సంఘర్షణలకు సామరస్యపూర్వక పరిష్కారం తీసుకురావడంలో భారతదేశం ప్రాముఖ్యత గురించి వారందరూ ఏకగ్రీవంగా మాట్లాడుతున్నారు.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత దేశానికి శాశ్వత స్థానం కల్పించాలని అనేక మంది ప్రపంచ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. భద్రతా మండలిలో భారతదేశానికి స్థానం కల్పించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు ఇటీవల అన్నారు. ఇది చాలా ముఖ్యమైనదని ఆయన తెలిపారు. సభ్యత్వం, బాధ్యతల పరంగా ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాలని స్టబ్ పిలుపునిచ్చారు. నేటి భౌగోళిక రాజకీయ వాస్తవాలను ప్రతిబింబించేలా అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాలని ఆయన అన్నారు. కొత్త ప్రపంచ క్రమాన్ని రూపొందించడంలో భారతదేశం నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.

గత 10 నుండి 15 సంవత్సరాలుగా భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం కోసం ప్రపంచ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినప్పటికీ, 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత వారి స్వరాలు మరింత బిగ్గరగా మారాయి. వారు ఆయనను, ఆయనతో పాటు భారత దేశాన్ని అంతర్జాతీయ వేదికపై కీలక పాత్రధారిగా చూస్తున్నారు. స్టబ్ పేర్కొన్నట్టు మోదీ ప్రత్యేకత ఏమిటంటే, అందరినీ కలుపుకొనిపోతూ, అంతటా స్థిరమైన సంబంధాలను కొనసాగించగల సామర్థ్యాన్ని కలిగి ఉండటం. భారత్ దౌత్య నైపుణ్యాలను, అందరితో సంబంధాలను కొనసాగించే సామర్థ్యాన్ని ఆయన గణనీయంగా ప్రశంసించారు. అందువల్ల భారతదేశం "ఎవరితోనైనా మాట్లాడగల" కొన్ని దేశాలలో ఒకటిగా నిలిచింది.

ప్రధానమంత్రి మోదీ విదేశీ పర్యటనలు, కీలక నాయకులతో ఆయన సమావేశాల ద్వారా కూడా ప్రపంచ వేదికపై పెరుగుతున్న భారతదేశం స్థాయిని అంచనా వేయవచ్చు. గత కొన్ని నెలల్లో ఆయన జోర్డాన్, ఇథియోపియా, ఒమన్, దక్షిణాఫ్రికా, మలేషియా, భూటాన్, ఇటీవల ఇజ్రాయెల్ దేశాలను సందర్శించారు. వాస్తవానికి, ఆయన ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన వెంటనే (ఫిబ్రవరి 25, 26), ఇజ్రాయెల్-అమెరికా ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. వారు ట్రిగ్గర్‌ను నొక్కడానికి ముందు మోదీ పర్యటన ముగిసి భారతదేశానికి సురక్షితంగా తిరిగి రావడానికి వేచి ఉన్నట్లుగా ఉంది. ఈ పర్యటన సందర్భంగా, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారతదేశంలో, ప్రపంచంలో మోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆయన మోదీని "ఇజ్రాయెల్‌కు గొప్ప స్నేహితుడు" అని, ప్రపంచ వేదికపై గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. ఆయన మోదీని ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించమని ఆహ్వానించారు. మోదీ ప్రసంగం అసాధారణమైనదిగా, హృదయాన్ని కదిలించేదిగా అభివర్ణించారు. "నెస్సెట్‌లో మీ(మోదీ) ప్రసంగం తర్వాత ఇజ్రాయెల్‌లో కంటతడిపెట్టనివారు ఒక్కరు కూడా లేరు" అని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యంలో గొప్ప చర్యలలో ఒకటిగా నెహ్రూ-గాంధీ కుటుంబం అనేక దశాబ్దాలుగా మొండిగా ప్రతిఘటించిన ఇజ్రాయెల్‌తో భారతదేశ సంబంధాన్ని దృఢంగా స్థాపించడాన్ని చెప్పుకోవాలి. ఇజ్రాయెల్‌లో మెజారిటీగా ఉన్న యూదులతో మెజారిటీ భారతీయులు స్నేహపూర్వక భావాలను కలిగి ఉన్నప్పటికీ, నెహ్రూ-గాంధీలు యూదు రాజ్యంతో స్నేహపూర్వక సంబంధాలను ఎప్పుడూ కోరుకోలేదు. ఎందుకంటే అది వారి ఓటు బ్యాంకు - ముస్లింలను బాధపెడుతుంది కాబట్టి. ఫలితంగా, నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశాన్ని పాలించినప్పుడు భారతదేశం అనేక దశాబ్దాలుగా ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు కలిగి లేదు. 85 శాతం కంటే ఎక్కువ మంది భారతీయులు, ప్రధానంగా హిందువులు, యూదుల పట్ల హృదయపూర్వక భావాలను కలిగి ఉన్నప్పటికీ, ఈ కుటుంబం విదేశాంగ విధానం విషయంలో ముస్లిం మైనారిటీ నేతృత్వంలో ఉండటానికి అనుమతించింది. మొత్తం మీద సంవత్సరాల క్రితం మోదీ సందర్శించేంతవరకు ఏ ప్రధానమంత్రి కూడా ఆ దేశాన్ని సందర్శించలేదు. ప్రధానమంత్రి మోదీ తన పదవీకాలంలో దానిని సరిదిద్దారు. ఈ కూటమి (ఇండియా-ఇజ్రాయెల్) నుండి రెండు దేశాలు చాలా ప్రయోజనం పొందుతాయి. భారతదేశానికి సంబంధించినంతవరకు, ఈ కూటమి దాని వ్యూహాత్మక భాగస్వామ్యం కారణంగా దేశ రక్షణ సామర్థ్యాన్ని బలపరుస్తుంది. ఇజ్రాయెల్ ఆయుధ ఎగుమతుల్లో మూడింట ఒక వంతు భారతదేశానికి

యుద్ధం మ

వెళుతుంది. ఇజ్రాయెల్ కూడా వేలాది మంది భారతీయ శ్రామికులను ఆహ్వానిస్తోంది. కానీ 1992లో ప్రధానమంత్రి అయిన తర్వాత ఆ దేశంతో అధికారిక దౌత్య సంబంధాలను ఏర్పరచుకోవడం ద్వారా ఇజ్రాయెల్ ఒంటరితనాన్ని అంతం చేసిన ఘనత మాజీ ప్రధాని పి.వి.నరసింహారావుకు కూడా దక్కాలి. ఆ సమయంలోనే ఇజ్రాయెల్ న్యూఢిల్లీలోని లే మెరిడియన్ హోటల్‌లో తన రాయబార కార్యాలయాన్ని ప్రారంభించింది.

ఇదంతా కూడా ఒకవైపు అమెరికా-ఇజ్రాయెల్, మరోవైపు ఇరాన్ మధ్య జరుగుతున్న ప్రస్తుత యుద్ధంతో భారతదేశం ఎంత చాకచక్యంగా వ్యవహరిస్తుందీ తెలియజేస్తుంది. మధ్యప్రాచ్యం, అరబ్ ప్రపంచం శతాబ్దాలుగా సంఘర్షణలో మునిగిపోవడం నిజంగా అత్యంత దురదృష్టకరం. చాలా సంవత్సరాలుగా, ఆ ప్రాంతంలోని చాలా ఇస్లామిక్ దేశాలు ఇజ్రాయెల్, అమెరికాలకు వ్యతిరేకంగా ఉన్నాయి. అమెరికా ఇజ్రాయెల్‌తో కలిసి పనిచేస్తూ ఈ ప్రాంతంలో రాజకీయాలు చేసింది. ఏ సందర్భంలోనైనా సోవియట్ యూనియన్‌తో, తన "శత్రువులతో" పోరాడటానికి అనేక ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహించింది.

ఇరాన్‌పై అమెరికా దాడి ఫలితంగా, హార్ముజ్

ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ

ధ్యలో భారత్ దౌత్యం

జలసంధి ద్వారా రవాణా తీవ్రంగా ప్రభావితమైంది. ఎందుకంటే బీమా సంస్థలు జలసంధిని దాటే నౌకలకు బీమా చేయడానికి ఇష్టపడవు కాబట్టి. ఇది సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, ఇరాక్, ఇరాన్ సహా మొత్తం గల్ఫ్‌లోని చమురు ఎగుమతిదారులను ప్రభావితం చేసింది. హోర్ముజ్ ద్వారా నౌకలు రవాణా చేయకపోవడంతో, ఇరాన్ చమురు ఎగుమతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాని ఆర్థిక వ్యవస్థ, యుద్ధ ప్రయత్నాలను ప్రభావితం చేసాయి.

ఇంతలో, మోడీ పాలనలో, భారతదేశం తన చమురు దిగుమతులను తెలివిగా గల్ఫ్ దేశాలు, ఇరాన్, ఇరాక్ నుండి రష్యాకు మళ్లించింది. భారతదేశం తన చమురు అవసరాలలో 85 శాతం దిగుమతి చేసుకుంటుంది. రష్యా నుండి దిగుమతులను పెంచాల్సి ఉంటుంది.

సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, ఒమన్, బహ్రెయిన్‌లను ఇరాన్ క్షిపణులు తాకినప్పుడు, భారతదేశం ఈ దాడులను ఖండించింది. ఆ తర్వాత వెంటనే, నరేంద్ర మోదీ సౌదీ అరేబియా, బహ్రెయిన్ నాయకులతో మాట్లాడి, ఇరాన్ గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకోవడాన్ని భారతదేశం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు, జోర్డాన్ రాజు అబ్దుల్లాతో కూడా ఆయన మాట్లాడారు. వివాదం పెరగడం పట్ల భారతదేశం తీవ్ర ఆందోళన చెందుతోందని, నత్వరం సంయమనం పాటించాలని సూచించారు.

ఇది నిజంగా అద్భుతమైన దౌత్యం. 9 లక్షలకు పైగా భారతీయులు జీవనోపాధి పొందుతున్న గల్ఫ్ దేశాలతో భారతదేశం బలమైన సంబంధాలను కొనసాగిస్తున్నప్పటికీ, దశాబ్దాలుగా ఈ ఇస్లామిక్ దేశాలతో విభేదిస్తున్న ఇజ్రాయెల్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకుంది. ఇది వింతగా అనిపించవచ్చు, అరబ్ ప్రపంచంలో ప్రస్తుత యుద్ధంలో, ఇరాన్ క్షిపణి దాడుల తర్వాత ఇజ్రాయెల్, సున్నీ నాయకుల పాలించే చాలా ఇస్లామిక్ దేశాలు ఒకే వైపున ఉండటం కనిపిస్తుంది. అందువలన, ఇజ్రాయెల్‌తో భారతదేశ సంబంధాలు అరబ్ దేశాలతో దాని సంబంధాలకు హాని కలిగించకుండా నరేంద్ర మోదీ నిర్ధారించారు. భారతదేశం దౌత్యం ఫలితంగా లేదా మరేదైనా కారణంగా, ఇరాన్ తాత్కాలిక నాయకుడు తన క్షిపణుల దాడికి గురైన అరబ్ దేశాలకు "క్షమాపణ" చెప్పారు. కవ్వింపునకు పాల్పడని దేశంపై ఇరాన్ దాడి చేయదని స్పష్టం చేశారు.

అదే సమయంలో భారతదేశం ఇరాన్‌ను పూర్తిగా విడిచిపెట్టలేదు. ఇరాన్‌తో ఉన్న పాత సంబంధాల దృష్ట్యా, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి దాడిలో ఇరాన్ నాయకుడు అల్ ఖమేనీ మృతి పట్ల భారతదేశం సంతాపం తెలిపింది. న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో భారత ప్రభుత్వం తరపున భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సంతాప పుస్తకంలో సంతకం చేశారు. అలాగే, విదేశీవ్యవహారాల మంత్రి డాక్టర్ జైశంకర్ ఇరాన్ విదేశాంగ మంత్రితో టెలిఫోన్ సంభాషణ నిర్వహించారు. అమెరికన్ జలాంతర్గామి ఢీకొన్న ఇరాన్ నౌక నుండి వచ్చిన విపత్తు సంకేతాలకు భారతదేశం స్పందించినప్పుడు కూడా తన మానవతా బాధ్యతలను నిర్వర్తించింది. దాదాపు అదే సమయంలో, కొనసాగుతున్న సంఘర్షణ కారణంగా మరొక ఇరాన్ నౌకకు కొచ్చిలో ఆశ్రయం ఇచ్చింది.

చివరగా, ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించుకోవాలి. 2025 చివరి త్రైమాసికంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఛాతీని కొట్టుకుంటూ, భారతదేశం రష్యా చమురు కొనుగోలు చేయడం కొనసాగిస్తే 25 శాతం శిక్షాత్మక అంక్షలు విధిస్తామని బెదిరించారు. యూరోపియన్ యూనియన్‌తో భారతదేశం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్న తర్వాత, అమెరికా తన నోటిదురుసు తనాన్ని తగ్గించుకుని, త్వరగా భారతదేశంతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇప్పుడు, దౌత్యపరంగా అద్భుతమైన చర్యలు చేపడుతున్న భారత్ పట్ల అమెరికా తన విధానాన్ని మృదువుగా చేసుకుంది. సరఫరాలను సులభతరం చేయడానికి భారతదేశం రష్యన్ చమురును కొనుగోలు చేయవచ్చని ఇప్పుడు ప్రకటించింది. తరువాత భారతదేశం రష్యన్ చమురును అమెరికన్ చమురుతో భర్తీ చేస్తుందని, కానీ ప్రపంచవ్యాప్తంగా తాత్కాలిక చమురు అంతరాన్ని తగ్గించడానికి, భారతదేశం రాబోయే ఒక నెల పాటు తన కొనుగోళ్లను కొనసాగించవచ్చని అమెరికా ఖజానా మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.

ఇది నిజంగా అదనపు ప్రయోజనం చేకూరుస్తున్నట్టుగా మోదీ అమెరికన్లకు లొంగిపోయారని ఆరోపిస్తున్న ప్రతిపక్ష నాయకులకు తగిన సమాధానం ఇచ్చింది.

ఎ. సూర్యప్రకాశ్
మాజీ చైర్మన్, ప్రసారభారతి

మంచి కుటుంబాన్ని నిర్మించుకుందాం

ఆధునిక జీవితంలో ప్రతి కుటుంబం ఎదుర్కొనే పెద్ద సవాలు, ఇంటి నిర్వహణలో సమతుల్యతను నిలబెట్టుకోవడం. ఇంటి పరిశుభ్రత, పిల్లల శిక్షణ, వ్యక్తిగత క్రమశిక్షణ, ఉద్యోగ ఒత్తిడి, ఆతిథ్యం, ఇంటి పనులు, ఇవన్నీ కలిసి కుటుంబ జీవనాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవి చిన్న విషయాల్లా కనిపించినా, సరైన పద్ధతిలో నిర్వహించకపోతే కుటుంబంలో ఒత్తిడి, అసహనం, గందరగోళం ఏర్పడతాయి. సరైన ప్రణాళికతో ఈ అంశాలను సమతుల్యం చేస్తే కుటుంబ జీవితం ప్రశాంతంగా, సంతోషంగా ఉంటుంది.

ఈరోజుల్లో ఎక్కువ మంది ఉద్యోగ జీవితంలో భారీ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. పని సమయాలు పెరగడం, బాధ్యతలు ఎక్కువ కావడం వల్ల కుటుంబానికి సమయం ఇవ్వడం కష్టమవుతోంది. ఇంటి పరిశుభ్రత ఇదే ఆరోగ్యానికి మొదటి అడుగు. ఇంటి పరిశుభ్రత అనేది కేవలం అందం కోసం మాత్రమే కాదు; అది కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి కూడా అత్యంత ముఖ్యమైనది. ఇంటి చుట్టూ శుభ్రత లేకపోతే ధూళి, బ్యాక్టీరియా, దోమలు పెరిగి అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయి. ప్రతి రోజూ ఇంటిని కొద్దిసేపు శుభ్రం చేయడం అలవాటు చేసుకోవాలి. వంటగది, బాత్రూమ్, పడకగదులు ప్రత్యేకంగా, పరిశుభ్రంగా ఉండాలి. చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉన్న ఇళ్లలో ఇది మరింత ముఖ్యమైనది. వంట గది పరిశుభ్రంగా ఉంటే ఆహారం కూడా ఆరోగ్య కరంగా ఉంటుంది. ఇంటి పరిశుభ్రతలో కుటుంబ సభ్యులందరూ భాగస్వాములు కావాలి. పిల్లలకు చిన్నప్పటి నుంచే తమ బొమ్మలు, పుస్తకాలు, వస్తు వులు చక్కగా సర్దుకోవడం నేర్పితే వారు బాధ్యతగా మారుతారు. ఇలా చేయడం వల్ల ఇంటి పనులు ఒకరి మీద మాత్రమే పడకుండా కుటుంబ సభ్యు లందరూ కలిసి నిర్వహించగలుగుతారు. కుటుంబ సభ్యులందరూ కలిసి చేస్తే పనులు త్వరగా పూర్తవుతాయి. ఎవరికీ ఎక్కువ భారంగా అనిపించదు. దంపతులు కూడా ఇంటి పనులను పంచుకుంటే కుటుంబంలో పరస్పర గౌరవం పెరుగుతుంది. ఇలా చేయడం వల్ల కుటుంబ జీవితం మరింత సంతోషంగా ఉంటుంది.

పిల్లల క్రమశిక్షణ వారి భవిష్యత్తుకు బలమైన పునాది. చిన్నప్పటి నుంచే పిల్లలకు క్రమశిక్షణ నేర్పించడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. పిల్లలకు సమయానికి లేవడం, పాఠశాలకు సిద్ధం కావడం, చదువు సమయం, ఆట సమయం ఇలా ఒక నియమిత దినచర్య ఉండాలి. ఇది వారి వ్యక్తిత్వాన్ని బల పరుస్తుంది. క్రమశిక్షణ అంటే కఠినంగా శిక్షించడం కాదు, ప్రేమతో మార్గనిర్దేశం చేయడం. పిల్లలు తప్పు చేస్తే వారిని మందలించడం కంటే ఆ తప్పును అర్థం చేసుకోవడంలో సహాయం చేయాలి. వ్యక్తిగత క్రమశిక్షణ ఉన్న వ్యక్తులు కుటుంబంలో కూడా మంచి వాతావరణాన్ని సృష్టిస్తారు. అతడు లేదా ఆమె ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉంటుంది.

సమయపాలన, ఆరోగ్యకరమైన ఆహారం, సరైన నిద్ర, వ్యాయామం వంటి అలవాట్లు ప్రతి ఒక్కరి జీవితంలో ఉండాలి. ప్రతి రోజు ఉదయం కొంత సమయం మన కోసం కేటాయించాలి. యోగా, ధ్యానం, లేదా సాధారణ నడక వంటి అలవాట్లు మానసిక ప్రశాంతతను ఇస్తాయి. ఈ అలవాట్లు ఉద్యోగ ఒత్తిడిని కూడా తగ్గిస్తాయి. అయితే పని, కుటుంబ జీవితం మధ్య సమతుల్యత చాలా అవసరం. పిల్లలతో మాట్లాడటం, కలిసి భోజనం చేయడం కుటుంబ బంధాన్ని బలపరుస్తాయి. పని ఎంత ముఖ్యమైనదైనా కుటుంబం కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి.

అతిథి సత్కారం, భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైది. మన సంస్కృతిలో "అతిథి దేవోభవ" అనే భావన ఎంతో గొప్పది. ఇంటికి వచ్చిన అతిథులను గౌరవంగా ఆహ్వానించడం మన సంప్రదాయం. అతిథులు వచ్చినప్పుడు ఇంట్లో ఆనందం, ఉత్సాహం పెరుగుతుంది. పిల్లలకు కూడా అతిథులను గౌరవించడం నేర్పాలి. ఇలా చేయడం వల్ల వారికి మంచి సంస్కారం అలవాటవుతుంది.

ఇంటి నిర్వహణలో సమయపాలన చాలా ముఖ్యమైనది. ఒక రోజులో చేయాల్సిన పనులను ముందుగానే ప్రణాళిక చేసుకుంటే పని సులభమవుతుంది. ముఖ్యమైన పనులకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా అవసరం.

ఆర్థిక నిర్వహణ, కుటుంబ స్థిరత్వానికి ఆధారం. ఇంటి నిర్వహణలో ఆర్థిక ప్రణాళిక కూడా చాలా ముఖ్యం. ఆదాయం ఎంత ఉన్నా ఖర్చులను నియంత్రించకపోతే సమస్యలు వస్తాయి. ప్రతి నెల ఆదాయం, ఖర్చులను సరిగ్గా లెక్కించాలి. అవసర మైన ఖర్చులు, పొదుపు, అత్యవసర నిధి వంటి అంశాలను ముందుగానే ప్రణాళిక చేయాలి. పిల్లలకు కూడా డబ్బు విలువను అర్థం చేసుకోవడం నేర్పితే వారు బాధ్యతాయుతంగా మారుతారు.

ఇంటి నిర్వహణలో ముఖ్యమైనది కుటుంబ సభ్యుల మధ్య ఉన్న సంబంధాలు. ప్రేమ, గౌరవం, పరస్పర అవగాహన ఉంటే చిన్న సమస్యలను కూడా సులభంగా పరిష్కరించవచ్చు. ఈ అంశాలను సమతుల్యంగా నిర్వహించడం కొంచెం కష్టమైనప్పటికీ అసాధ్యం కాదు. ఇంటి నిర్వహణ అనేది కేవలం పనుల సమాహారం కాదు, అది ఒక కళ. ఆ కళను ప్రేమతో, సహనంతో, క్రమశిక్షణతో నిర్వహించినప్పుడు మాత్రమే ఒక ఇల్లు నిజమైన సంతోషకరమైన గృహంగా మారుతుంది.

డా॥ జె.పి. భారతి కొజొ
7989053047

ఉన్నత శిఖరాలు చేరాలంటే కొండంత ప్రతిభ ఉన్నా గోరంత అదృష్టం కూడా ఉండి తీరాలనటానికి తాజా నిదర్శనమే యువ క్రికెట్ యోధుడు సంజు శాంసన్. 2026 ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌ను భారత్ కు కేవలం తన బ్యాటింగ్ ప్రతిభతోనే అందించిన మొనగాడు.

సంజూ కల నిజమాయెగా!

భారత్, శ్రీలంక దేశాల సంయుక్త ఆతిథ్యంలో ఇటీవలే ముగిసిన ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌లో భారత్.. రికార్డుస్థాయిలో మూడోసారి విశ్వవిజేతగా నిలవడం, ఈ విజయంలో కేరళకుట్టి, డాషింగ్ ఓపెనర్ సంజు శాంసన్ ప్రధానపాత్ర వహించడం,' ప్లేయర్ ఆఫ్ ది ప్రపంచకప్'గా నిలవడంతో కోట్లాది మంది అభిమానులు గాలిలో తేలిపోతున్నారు. ఆతని పతిభ, పాటవాలకు ఆలస్యంగానైనా గుర్తింపు దక్కినందుకు మురిసిపోతున్నారు.

భారతజట్టులో గత 11 సంవత్సరాలకాలంగా సభ్యుడిగా ఉంటూ వరుసగా రెండు టీ-20 ప్రపంచ కప్ టోర్నీలలో పాల్గొన్నా, తన సత్తా చాటుకోడానికి, ప్రతిభను నిరూపించుకోడానికి 31 సంవత్సరాలు ఎదురుచూస్తూ వచ్చాడు. రెండు పదుల భారత జట్టులో సభ్యుడిగా చేరి కెరియర్ మొదటి ఐదేళ్లలో ఆడిన అంతర్జాతీయ మ్యాచ్ కేవలం ఒక్కటంటే ఒక్కటి మాత్రమే.

ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా రాణిస్తూ, నిలకడగా ఆడుతూ సెలెక్టర్ల దృష్టిలో పడుతూ, భారత జట్టులో తన స్థానం కాపాడుకొంటూ వచ్చాడు.

అడుగడుగునా పోరాటమే...

అసాధారణ బ్యాటింగ్ నైపుణ్యం, బలమైన షాట్లకు సొగసును అద్ది మరీ అలవోకగా సిక్సర్లు, ఫోర్లు బాదడంలో సంజూ తర్వాతే ఎవరైనా. క్రీజులో కుదురుకొన్నాడంటూ చాలు తనదైన రోజున పరుగులు వెల్లువెత్తించడం, అలవోకగా మూడంకెల స్కోర్లు సాధించడంలో సంజు దిట్టని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు, వికెట్ కీపర్‌గా, దూకుడుగా ఆడే ఓపెనర్‌గా గుర్తింపు ఉన్నా భారత తుదిజట్టులో చోటు కోసం మాత్రం రిషభ్ పంత్, కెఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, శుభ్ మన్ గిల్, జితేశ్ శర్మ లాంటి సహఆటగాళ్లతో సంజుకు గట్టి పోటీ తప్పలేదు.

2015లో భారత టీ-20 ఆటగాడిగా అరంగేట్రం చేశాడు. ధోనీ, పంత్ లాంటి సూపర్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ల నీడన సంజు మగ్గిపోవాల్సి వచ్చింది. భారత నంబర్ వన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా రిషభ్ పంత్ స్థానం ఖాయం కాగా..బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ టాపార్డర్ బ్యాటర్ స్థానం కోసం రాహుల్ తోనూ, భారత టెస్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్, ఇషాన్ కిషన్ పోటీపడ్డాడు.2026 టీ-20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు వరకూ కెరియర్‌లో భారత్ తరపున ఆడిన 25 టీ-20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 77 అత్యధిక వ్యక్తిగత స్కోరుతో 374 పరుగులు సాధించాడు. 18.70 సగటుతో 133.09 స్ట్రయిక్ రేట్ సైతం నమోదు చేశాడు.

భారత వన్డే, టీ-20 జట్లలో అడపాదడపా అవకాశాలు దక్కినా...ఏటా జరిగే ఐపీఎల్ మ్యాచ్‌ల ద్వారా పూర్తిస్థాయిలో సత్తా చాటుకోడం సంజుకు కలసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ కమ్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా సంజు చెలరేగిపోతూ వచ్చాడు. 2022 సీజన్లో ఫైనల్స్ చేరడంతో పాటు రాజస్థాన్‌ను రన్నరప్‌గా నిలిపాడు. తన ఐపీఎల్ కెరియర్‌లో సైతం ఇప్పటి వరకూ 161కి పైగా మ్యాచ్‌లు ఆడిన సంజు 3 సెంచరీలు, 24 హాఫ్ సెంచరీలతో సహా 4వేల 273 పరుగులు సాధించాడు.

2024 ప్రపంచకప్ విజేత భారత జట్టులో సభ్యుడిగా ఉన్నా సంజూకు కనీసం ఒక్క మ్యాచ్ కూడా అవకాశం దక్కలేదు. 2026 ప్రపంచ కప్‌లో సైతం ఆతడిని జట్టు యాజమాన్యం పక్కనపెడుతూ వచ్చింది. భారతజట్టు ఆడిన మొత్తం తొమ్మిది మ్యాచ్‌ల్లో సంజూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టాడు.

కోల్ కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన చావోబతుకో పోరులో విశ్వరూపమే ప్రదర్శించాడు. 97 పరుగుల నాటౌట్ స్కోరు పుణ్యమా అంటూ భారత్ నాకౌట్ రౌండ్ చేరుకోగలిగింది. ముంబై వేదికగా ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్లో, అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో ముగిసిన ఫైనల్లోనూ సంజూ 89 పరుగుల స్కోర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

సంజు దొడ్డమనసు...

ఐపీఎల్‌లో కోట్ల రూపాయలు ఆర్జించే క్రికెటర్లు దేశంలో ఎందరో ఉన్నారు. అయితే..తనకంటే దిగువన ఉన్న ప్రతిభావంతులైన క్రికెటర్ల కోసం సీజన్‌కు రూ. 2 కోట్లు ఖర్చు చేసే గొప్పమనసున్న క్రికెటర్ సంజు శాంసన్ మాత్రమే. ఐపీఎల్ కాంట్రాక్టుకింద ఏడాదికి రూ. 15 కోట్లు వేతనంగా అందుకొంటున్న సంజు శాంసన్. మొత్తంలో కోటి రూపాయలను దేశవాళీ క్రికెటర్ల కోసం ఖర్చు చేస్తున్నాడు. మరో కోటిరూపాయల మొత్తాన్ని ప్రతిభావంతులైన బాలల కోసం వ్యయం చేస్తున్నాడు.

2013 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తో తన ఐపీఎల్ కెరియర్ ప్రారంభించిన సంజు. 2014 అండర్ -19 ప్రపంచకప్ లో భారతజట్టుకు వైస్ కెప్టెన్‌గా ఆడిన ఘనత ఉంది. 2021 సీజన్లో శ్రీలంక ప్రత్యర్థిగా భారత్ తరపున తన తొలివన్డే ఆడి 2015లోనే జింబాబ్వే ప్రత్యర్థిగా టీ-20 అరంగేట్రం చేశాడు. ఐపీఎల్ లో ఇప్పటికే మూడు శతకాలు బాదిన మొనగాళ్లలో ఒకడిగా ఉన్నాడు.

2016, 17 సీజన్లలో మాత్రం ఢిల్లీ డేర్ డెవిల్స్‌కు ఆడాడు. తిరిగి 2018 సీజన్ నుంచి రాజస్థాన్ రాయల్స్ కే ఆడుతూ కెప్టెన్ స్థాయికి ఎదిగాడు.

సంజు సారథిగా రాజస్థాన్ రాయల్స్ 2021 సీజన్ ఫైనల్స్ చేరడంతో పాటు రన్నరప్ ట్రోఫీని సైతం సొంతం చేసుకోగలిగింది. దేశవ్యాప్తంగా అభిమానులున్న సంజు నిలకడగా రాణించడం ద్వారా భారత వన్డే, టీ-20 జట్లకు రానున్నకాలంలో సేవలు అందించాలని కోరుకొందాం..

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

కథ

తప్పని కర్తవ్యం

యస్వీ కృష్ణ

"డాడీ... డాడీ... ఈరోజు మా స్కూల్‌లో ఓ కొత్త కాంపిటీషన్ పెట్టారు తెలుసా!"

ఆరోజే ఆఫీసులో ఇంక్రిమెంట్ అందుకున్న ఆనందంలో సాయంత్రం ఇంట్లోకి అడుగుపెట్టిన వెంకట్రావుతో అన్నారు-అతని పుత్ర, పుత్రికా రత్నాలు.

ఈలోగా కాఫీకప్పుతో హాల్లోకొచ్చింది కామేశ్వరి. పిల్లల వంక, భార్యవైపూ కళ్లువిప్పార్చి చూసి, కనుబొమ లెగరేసి, కాఫీకప్పు అందుకుని కుర్చీలో కూర్చుంటూ- "ఏంటోయ్- పిల్లలేంటో కాంపిటీషన్, గట్రా అంటున్నారు? ఏంటీ విషయం?" అనడిగాడు.

"ఏంలేదండీ- స్కూల్లో 'చిల్డ్రన్ ఫండ్' అనీ కొత్త ఫండొకటి మొదలెట్టారట. స్టూడెంట్స్‌కి తలావొక కార్డుముక్క చేతికిచ్చి పంపారు. ఈ ఫండ్‌కి విరాళా లిచ్చే వారి పేర్లు, వాళ్ల విరాళాలు ఆ కార్డులో రాసి,, డబ్బు కలెక్ట్ చేస్కుని రమ్మన్నార్ట. ఎవరెక్కువ కలెక్ట్ చేస్కొస్తే వాళ్లకి స్కూల్ లెవెల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజుల్తో పాటు కన్సొలేషన్ ప్రైజులూ, క్లాసులో గ్రేడింగ్సూ, ర్యాంకులూ ఇస్తార్ట!"

అర్థం కాని అమాయకుడికి అరటిపండొలిచి నోట్లో పెట్టినట్లు విడమర్చి చెప్పింది కామేశ్వరి.

అది విని ఉలిక్కిపడ్డాడు వెంకట్రావు. అతడి మనసేదో కీడు శంకించింది. ఉత్సాహమంతా ఆవిరైపోయి, వెచ్చటికాఫీ గొంతులోంచి దిగుతున్నా... మనిషి మాత్రం చల్లబడిపోయి నీరుగారి పోవడానికి రెడీగా ఉన్నట్లు- "అంటే- వినాయకచవితి రోజుల్లో గల్లీలీడర్లు, ఛోటా మోటా రౌడీలు మనలాంటోళ్ల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తారే... అలా స్కూలువాళ్లు కూడా పిల్లల పేరెంట్స్ నుంచి ఇలా బలవంతపు చందాలు వసూలు చేస్తున్నారా?"

అమాయకంగా అడుగుతున్న అతడి వంక జాలిగా చూస్తూ "అంతేగా!" అంది కామేశ్వరి.

"అదేంటి కామూ... మొన్ననే విజయవాడలో వరదలొచ్చాయంటూ 'ఫ్లడ్ రిలీఫ్ ఫండ్' అన్చెప్పి ఒక్కో స్టూడెంట్ నుంచి వెయ్యి రూపాయలు వసూలు చేశారుగా స్కూలువాళ్లు.మళ్లీ ఈ 'చిల్డ్రన్ ఫండ్' ఏమిటీ?" అసహనంగా గొంతుపెగల్చుకొని అడిగాడు వెంకట్రావ్.

"సాయంత్రం పిల్లల్ని తీసుకెళ్లేందుకు నాలాగా స్కూలుకొచ్చిన తల్లులందర్నీ హెడ్‌మిస్ట్రెస్ తన రూమ్‌కి పిల్చి ఈ విషయం చెప్పినప్పుడు మేమందరం మీలాగే అడిగాం!" అంది కామేశ్వరి.

'ఏం చెప్పిందావిడ?' అన్నట్లు ఆత్రంగా చూస్తున్న అతడితో "ఇకపై స్కూలు తరపున ప్రకటించబోయే విరాళాలకు ముందుగానే నిధి సమకూర్చుకోవ డానికట- ఈ 'చిల్డ్రన్ ఫండ్!" అంది.

ఇంకేం అనాలో తెలీలేదు వెంకట్రావ్‌కి. కాసేపు తనలోతానే సణుక్కొంటూ గొణుక్కుని-

"సర్లె- ఆ కార్డులిలా తెండి- చెరోవందా రాసిస్తా!" అన్నాడు చిరాగ్గా.

అంతే- 'గయ్యు'మన్నారు పిల్లలిద్దరూ "కీడువ్వాట్ట్ డాడీ, ఓన్లీ హండ్రెడా? మా క్లాస్‌మేట్స్ ముందు మాకెంత ఇన్సల్టో తెల్సా? క్లాసులో మా ప్రిస్టేజ్ ఉండాలంటే ఎవ్రీ స్టూడెంట్ పేరెంట్స్ నుంచి మినిమమ్ థౌజండ్ రూపీస్ కంటే తక్కువ కాకుండా కలెక్ట్ చేసుకురమ్మంది మా క్లాస్‌టీచర్!"

"బాబోయ్‌ఁ... ఇద్దరికీ కలిపి రెండువేలా?" గుండె ఆగినంత పనైంది వెంకట్రావ్‌కి.

* * *

"ఏంటి రామారావ్... దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?"

"మా ఇంటికీ, నా సమాధికీ పైకప్పులు దేనితో వేద్దామా... అని!"

''మరీ అంత వెటకారమెందుకోయ్?'' ఉడుక్కున్నాడు వెంకట్రావు.

"లేకపోతే ఏమిటి వెంకట్రావ్- నేను బాధల్లో ఉంటే ఇలా దెప్పిపొడవటం భావ్యంగా ఉందా?" దీనంగా అన్నాడు రామారావు. అంతలో... అక్కడికొచ్చాడు సుబ్బారావు-

"అబ్బా.. మన వెంకట్రావ్ ఉద్దేశ్యం అదికాదోయ్ రామారావూ! ఉదయం ఆఫీసుకొచ్చినప్పట్నుంచీ నువ్వెందుకో దిగులుగా ఉంటేనూ-కారణ మేమిటా... అని అడిగాడంతే!" అని వివరించాడు.

"ఏంటోలే... అంతా నా ప్రారబ్దం!" నిర్లిప్తంగా పెదవి విరిచేశాడు రామారావు.

"అదేంటి రామారావుగారూ- ఈడు దాటినా పెళ్లికాని కుర్రాడిలా ఏమిటా వైరాగ్యం? ఏమా కథ? మాకూ చెప్పొచ్చుగా!" ఆసక్తిగా అంది- లంచ్ ముగించి తన సీట్‌లోకి వచ్చిన స్వరాజ్యలక్ష్మి.

"అదిగో... మళ్లీ వెటకారం!" ఉక్రోషపడ్డాడు రామారావు. ఆ నలుగురూ ఒకే సెక్షన్‌లో పనిచేసే ఉద్యోగులు. లంచ్ అవర్‌లో ప్రతిరోజులాగే ఆరోజు కూడా మాట్లాడుకుంటున్నారు.

"సర్సరే... అందరి తరపునా నేను క్షమాపణలు చెప్తున్నాను... సరేనా? ఇంతకీ విషయమేంటో చెబుదూ?!" నొచ్చుకోవద్దంటూ నచ్చజెప్పాడు వెంకట్రావ్.

"ఏం చెప్పను? అసలు పెళ్లెందుకు చేస్కున్నానా, పిల్లల్నెందుకు కన్నానా... అనుకుంటున్నాను!"

''అరెర...నీకింత తొందర్గా అంత పెద్ద జీవితసత్యం బోధపడిందా? ఆశ్చర్యంగా ఉందే?!"

"ఔన్లెండి-నా 'లోన్ అప్లికేషన్' రిజెక్ట్ అయ్యిం దని నేనేడుస్తుంటే... మీ అందరికీ వేళాకోళంగా ఉంది కదూ?!'' మరింత కుమిలిపోయాడు రామారావు.

"ఏమిటీ... నీకు లోన్ సాంక్షన్ కాలేదా?" పెట్రోలు రేటు ఒక్కసారిగా రెండ్రూపాయలు తగ్గిందన్న వార్త విన్నవాడిలా ఆశ్చర్యంగా అడిగాడు వెంకట్రావు.

"అసలు మన ఆఫీసులో ఎవ్వరూ తీసుకోనన్ని లోన్లు తీసుకుని 'లోను వీరుడు'గా పేరొందిన నీకే లోన్ సాంక్షన్ కాలేదంటే ఆశ్చర్యంగా ఉందే?!" సుబ్బారావు కూడా విస్తుబోతూ అన్నాడు.

"ఇంతకీ... మీ లోన్ అప్లికేషన్ ఎందుకు రిజెక్ట్యయ్యింది రామారావుగారూ?" అనునయంగానే అయినా... కాసింత కుతూహలంతోనే అడిగింది స్వరాజ్యలక్ష్మి.

"ఇప్పటికే అన్నిరకాల లోన్లూ తీసేసుకున్నాను కాబట్టి!" దిగాలుగా చెప్పాడు రామారావు.

"ఔనోయ్- నాకు తెలీకడుగు తానూ... నీకా- ఏ బాదరబందీ లేదు. 'డబ్బు ఖర్చయ్యే' వ్యసనాలే నీకు లేవు. ఇంట్లో ఎవరైనా పెద్దవాళ్లకి 'ఓపెన్ హార్ట్ సర్జరీ' లేదా 'క్లోజ్డ్ కిడ్నీ

ట్రాన్స్–ప్లాంటేషన్’ లాంటి కాస్టిలీ ఆపరేషన్లేవీ చేయించలేదు. ఇల్లు కట్టడం, ఫ్లాట్ కొనడం వంటి ప్రాజెక్టులేమైనా తలపెట్టావా... అంటే అదీ లేదు! ఇక ‘పిల్లల పెళ్లిళ్లు’ చేసి చితికిపోయావా... అనుకుంటే– అసలు పెళ్లీడుకొచ్చిన పిల్లలే నీకు లేరు. ఉన్న ఇద్దరూ నాలుగూ, ఆరోక్లాను చదివే కుర్రకుంకలేనాయె! ఐనా– ఓ ఉద్యోగి ఎన్ని రకాల లోన్లు తీస్కోవచ్చో అన్నిరకాల లోన్లూ ఇప్పటికే తీసేస్కున్నావ్. అసలు నువ్విన్ని లోన్లు తీస్కోవాల్సిన అవసరమేంటోయ్?” ఆ చిదంబర రహస్యం తెలుసుకోవాలని అడిగాడు సుబ్బారావు.

“అడిగితే నువ్వేమైనా ఫీలవుతావని ఊరుకున్నాం గానీ... ఇన్నాళ్లుగా మా డౌటు కూడా అదే! నువ్విన్ని లోన్లు తీసుకోవాల్సిన అవసరాలూ, ఆర్థిక సమస్యలూ నీకేమున్నాయి రామారావూ?” అతడి బాధని పంచుకోవాలన్న పెద్దమనసుతో అడిగాడు వెంకట్రావు.

అంతే! అంతవరకూ లోలోపలే ఉగ్గబట్టిన దుఃఖం ఒక్కసారిగా బయటకి తోసుకురావడంతో బావురుమన్నాడు రామారావు. మిగతా ముగ్గురూ అతడికి ధైర్యంచెప్పి ఊరడించి అనునయించడంతో– కాస్త తేరుకుని, “కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుం’ దన్నట్లు అసలుసంగతి చెప్పసాగాడు–

“ఓ బాధ్యతగల తండ్రిగా నా పిల్లలు చదువుకుని బాగుపడ్తారన్న ఆలోచనతో, వాళ్లకి మంచి చదువులు చెప్పించాలన్న ఆశతో రెండేళ్ల క్రితం ఓ కార్పొరేట్ స్కూల్లో చేర్పించా! చదువు సంగతేమో కానీ, అప్పట్నుంచే మొదలైనై నా ఆర్థిక ఇబ్బందులు!” అనే ఉపోద్ఘాతంతో చెప్పుకొచ్చాడు రామారావు–

“అడ్మిషనప్పుడు కట్టే డొనేషనూ, అడ్మిషన్ ఫీజుల్తోనే నేను సగం ఆరిపోయా! ఏకమొత్తంలో కట్టాల్సిన ఆ ఫీజుల కోసం ఏనాడూ ఒక్కలోనూ తీస్కోని నేను– ఆఫీసులో రెండు లోన్లు తీస్కున్నాను. తర్వాత జనరల్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మంత్లీ ఫీజు, టర్మ్ ఫీజు, స్పెషల్ ఫీజు, ఎగ్జామ్ ఫీజుల్తో పాటు టెక్ట్ బుక్స్, నోటుబుక్స్, స్కూల్‌డ్రస్సులు, బెల్టులు, బూట్లు, సాక్సులు గట్రాలన్నీ న్కూళ్ల దగ్గరే, వాళ్లు ఫిక్స్ చేసిన రేట్లకే కొనాలి కాబట్టి– ఆ ఖర్చులు తట్టుకోడానికే కొత్తలోన్లు తీస్కున్నా!”

“నిజమే! మామూలు ప్రైవేట్‌స్కూల్‌లో పిల్లల్ని చదివిస్తున్న నాకే ఈ ఫీజులమోత తట్టుకోలేనంతగా ఉంది. కాస్త పేరున్న స్కూల్‌లో పిల్లల్ని చదివిస్తున్న నీ పరిస్థితి ఎలా ఉంటుందో నేనర్థం చేసుకోగలను” తన అవస్థను గుర్తు తెచ్చుకుంటూ అన్నాడు వెంకట్రావు.

“మాదీ అదే పరిస్థితండీ! పిల్లల ఫీజులబాధే భరించలేకుండా ఉంటే మధ్యమధ్య ‘రిపబ్లిక్‌డే, ఇండిపెండెన్స్ డే, స్కూలు యానివర్సరీడే’ అంటూ జరిపే సెలబ్రేషన్స్ కోసం మళ్లీ కొత్తగా ఒక్కొక్కర్నుంచి వందలూ, వేలూ వసూలు చేస్తున్నారు. పిల్లల్ని ప్రైవేట్‌స్కూళ్లలో చదివిస్తున్న పాపానికి ఈ వడ్డింపులు తట్టుకోలేక నానాయాతన పడ్తున్నామంటే నమ్మండి!” గోడు వెళ్లబోసుకుంది స్వరాజ్యలక్ష్మి.

“అంతేకాదండోయ్ స్వరాజ్యలక్ష్మిగారూ! దేశంలో వరదలూ, కరవులూ, భూకంపాల్లాంటి ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు, ఎక్కడ జరిగినా సరే... వాటి ‘రిలీఫ్ ఫండ్’ అంటూ న్కూలు తరపున విరాళాలిచ్చేందుకు మన పిల్లల్నుంచే వేలకువేలు వసూల్జేస్తున్నారు. ‘అత్తసొమ్ము– అల్లుడి దానం’ లాగ డబ్బు మనది– పేరు మాత్రం స్కూలు ఓనర్లది!” తన అనుభవం చెప్పుకొచ్చాడు సుబ్బారావు.



"ఇవేకాదు సుబ్బారావ్– ఈమధ్య 'చిల్డ్రన్ ఫండ్' పేరుతో కొత్తగా పిల్లల్తో డబ్బు వసూలు చేయిస్తున్నారీ ప్రైవేట్‌స్కూళ్లోళ్లు. పైగా, పిల్లలకి అవేవో కార్డులిచ్చి పంపి బలవంతపు చందాలూ, విరాళాలూ సేకరించడమే కాక–ఎక్కువ డబ్బు వసూల్జేసుకొచ్చిన స్టూడెంట్స్‌కి 'ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్' లో ప్రైజులూ–గ్రేడులూ–ర్యాంకులూ ఆశ చూపుతున్నారు. దాంతో చదువు సంగతి పక్కనపెట్టి పిల్లలంతా పోటీలు పడ్తూ తల్లిదండ్రుల్తో సహా, ఇంటికొచ్చిన గెస్టుల్ని కూడా వదలకుండా స్కూలు ఓనర్ల కోసం బలవంతంగా చందాలు వసూలు చేస్తున్నారు. ఇలా ప్రైవేట్ స్కూళ్ల ఓనర్ల దోపిడీలకు బలైపోతూ చితికిపోయిన తండ్రుల్లో నేనూ ఒకణ్ణి!" తనలోని ఆవేదన వెళ్లబోసుకున్నాడు రామారావు.

"రోలొచ్చి మద్దెలతో మొరబెట్టుకుందట!' అనే సామెతలోని పరమార్థం అతడి స్థితిని చూస్తూంటే చాలా ప్రాక్టికల్‌గా అర్థమవసాగింది మిగతావాళ్లకి.

"ఔనౌను... నా పరిస్థితీ అదే! ఇంక్రిమెంట్ వస్తే మా ఆవిడకి పట్టుచీర కొనివ్వాలనుకున్న నా కోరిక ఈసారి కూడా తీరలేదు. నా ఇంక్రిమెంట్ డబ్బుల్ని కాస్తా నిన్న మా పిల్లలు వాళ్ల స్కూల్లో అదేదో ఫండ్ పేరు చెప్పి గద్దల్లా తన్నుకుపోయారు!" తన గోడు చెప్పుకున్నాడు వెంకట్రావు.

"మనమే కాదు... ప్రైవేట్ స్కూళ్లలో పిల్లల్ని చదివించే మనలాంటి పేరెంట్స్ బాధలన్నీ దాదాపు ఒకేలా ఉంటాయ్! ఏంచేస్తాం... ఈ ఫీజుల బాదుడికి తట్టుకోలేనప్పుడల్లా ఇలా పరస్పరం బాధల గాథలు చెప్పుకొని ఒకర్నొకరం ఓదార్చుకోవడం తప్ప?!" నిస్సహాయంగా అంది స్వరాజ్యలక్ష్మి.

"అదీ నిజమే! కాబట్టి నువ్విలా డీలా పడిపోకుండా కాస్త ధైర్యంగా ఉండు రామారావూ!" అంటూ మిగతా ముగ్గురూ రామారావుని ఊరడించి ధైర్యం చెప్పి, ఎవరి సీట్లోకి వాళ్లు వెళ్లిపోయారు.

* * *

నాల్రోజుల తర్వాత– ఓరోజు... రామారావుకి సీరియస్సై హాస్పిటల్‌లో చేర్పించారనీ, అతడి పరిస్థితి 'అటూఇటూ'గా ఉందన్న వార్త ఆఫీసులో గుప్పు మంది.

అతడికి క్లోజ్‌గా ఉండే కొలీగ్స్ ఆఫీసులో ఓ రెండు గంటలు పర్మిషన్ తీసుకుని హాస్పిటల్‌కి చేరుకున్నారు. రామారావు దగ్గరి, దూరపు బంధువులకు అప్పటికే సమాచారం ప్రసారం కావడంతో 'చివరిచూపు' కోసం వచ్చినట్లుగా వాళ్లందరూ అప్పటికే అక్కడికి చేరుకొని వున్నారు.

రామారావు పరిస్థితి ఏ 'రేంజ్'లో సీరియస్‌గా ఉందో అక్కడున్న అంతమందినీ, అందరి ముఖాల్లో అగుపిస్తున్న ఆందోళననీ చూస్తే అర్థమైంది– వెంకట్రావ్, సుబ్రావ్, స్వరాజ్యలక్ష్మిలకు.

గతరాత్రి రామారావు భోజనం చేశాక– ఉన్నట్టుండి భళ్ళున వాంతి చేసుకుని, మాటాపలుకూ లేకుండా కళ్లు తేలేసి కుప్పకూలేసరికి– ఇంట్లోవాళ్లు రాత్రికి రాత్రి పెద్దాసుపత్రికి తరలించారట.

"మనమే కాదు... ప్రైవేట్ స్కూళ్లలో పిల్లల్ని చదివించే మనలాంటి పేరెంట్స్ బాధలన్నీ దాదాపు ఒకేలా ఉంటాయ్! ఏంచేస్తాం... ఈ ఫీజుల బాదుడికి తట్టుకోలేనప్పుడల్లా ఇలా పరస్పరం బాధల గాథలు చెప్పుకొని ఒకర్నొకరం ఓదార్చుకోవడం తప్ప?!" నిస్సహాయంగా అంది స్వరాజ్యలక్ష్మి.

చలనంలేని రామారావుని టెస్ట్ చేసి– "మైగాడ్!" అంటూ డ్యూటీ డాక్టర్ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్సూ, వెంటనే రామారావు బాడీ(?)ని ఐ.సీ.యూ.కి తరలించే హడావిడి చూసి ఆతని భార్యాపిల్లల గుండెలు జారిపోయాయట. ఏం జరిగిందో తెలీక బేజారెత్తిపోయార్ట! పైగా, అతడికి వరుసగా సెలైన్ ఎక్కిస్తూ తలకీ, ఛాతీకీ ఏవేవో మిషన్లు బిగించి ఎల్.సీ.డీ.స్క్రీన్‌పై కన్పించే రీడింగ్ నోట్ చేస్కుంటున్న నర్సుల్నీ, వాళ్లకి ఇన్‌స్ట్రక్షన్సిస్తూ డాక్టర్ చేసిన హంగామానీ చూసి బిక్కచచ్చి పోయార్ట. అసలు భర్తకేమైందో తెల్సుకోవాలని ట్రైచేసిన అతడి భార్యకి డాక్టర్ విషయం చెప్పకుండా "సారీ! 12 గంటలు గడిస్తేగానీ ఏ సంగతీ చెప్పలేం. మీ బంధువులకు, దగ్గరి వాళ్లకు కబురు పంపుకోండి!" అనే సరికి ఆమె లబోదిబోమంటూ అందరికి ఫోన్‌లు చేసి విషయం పాస్ చేసిందట– అదీ సంగతి!

డాక్టర్ పెట్టిన 12 గంటల 'డెడ్‌లైన్' పూర్తయింది కాబోలు– ఐ.సీ.యూ. బయట ఆత్రంగా, ఆందోళనగా, బెరుకుగా, బేలగా, దీనంగా, భయంగా నిల్చుని డాక్టర్ చెప్పబోయే ఆ 'శుభ లేదా అశుభ' వార్త కోసం రామారావు భార్యాపిల్లలూ, బంధువులతో పాటు వెంకట్రావ్, సుబ్బారావ్, స్వరాజ్యలక్ష్మి ఎట్సెట్రాలు కూడా ఎదురుచూడసాగారు.

ఇంతలో– సీరియస్‌నెస్ నిండిన ముఖంతో లోపల్నుంచి డాక్టర్ రానేవచ్చాడు. వచ్చీరాగానే– "మీలో మిసెస్ రామారావు ఎవరండీ?" అనడిగాడు. అంతమందిలోంచి గుండె చిక్కబట్టుకొని బిక్కుబిక్కుమంటూ ముందుకొచ్చిన ఆవిడ భయంభయంగా డాక్టర్‌ని నమీపించి, ఇంకాపుకోలేక పెళ్లున బావురుమంది.

"ప్లీజ్... కాస్త కంట్రోల్ చేసుకోండమ్మా!" అంటూ ఆమె తేరుకోడానికి ఓ రెండు క్షణాలాగి, "మీకెంతమంది పిల్లలు? ఏ స్కూలు వాళ్లది? ఏం చదువుతున్నారు?" అనడిగాడు.

అంతే! ఆవిడకేం స్ఫురించిందో, ఏంటో– "అదేంటి డాక్టర్! అప్పుడే ఆయనకి... ఓరిదేవుడా!" అంటూ మళ్లీ ఘొల్లుమనేంతలో–

"ఊర్కోండమ్మా– ఏదేదో ఊహించుకోకండి! మీ అదృష్టం కొద్దీ పెద్దప్రమాదం తప్పింది. ఇంకోసారి స్ట్రోక్ వస్తేమాత్రం ఆయన్ని కాపాడ్డం ఇంపాజిబుల్!"అన్నాడు.

అది విని అందరూ రిలీఫ్‌గా ఊపిరి పీల్చుకుంటూండగా "ఏనాడూ ఒక్కసారైనా ముక్కు చీదడం గానీ, ఓ దగ్గు దగ్గడం గానీ ఎరుగని మా రామారావుకి ఇంత సడెన్‌గా గుండెపోటెలా వచ్చింది డాక్టర్?" బంధువుల్లోంచి ఎవరో అడిగినదానికి– తల తిప్పి చూస్తూ చెప్పాడు డాక్టర్–

"ఇది గుండెపోటని ఎవరన్నారు? రామారావు గారికి వచ్చింది 'పి.ఎస్.ఎఫ్.స్ట్రోక్!"

"పి.ఎస్.ఎఫ్.స్ట్రోకా?" అలాంటి జబ్బు బయట గానీ, సినిమాల్లోగానీ, కనీసం టీవీ సీరియల్స్‌లో గానీ ఎప్పుడూ, ఎక్కడా విన్నట్లుగా లేకపోవడంతో చాలా మంది ఒకేసారి అడిగేశారు.

"ఔను– ఈ 'పి.ఎస్.ఎఫ్.స్ట్రోక్' ఈమధ్యే కొత్తగా మొదలైంది. స్కూళ్లకి వెళ్లే పిల్లలున్న తండ్రులకే ఈ స్ట్రోక్ తరచుగా వస్తోంది. ఇది 'గుండెపోటు' కంటే డేంజర్! దీని ఎఫెక్ట్ డైరెక్టుగా మెదడుపై ఉంటుంది. అందువల్ల దేహంలో అన్ని భాగాలపై ఒకేసారి ప్రభావం కనిపిస్తుంది. ఈ స్ట్రోక్‌కి గురైన వాళ్లకి సాధారణంగా మతిభ్రమించడం, పక్షవాతం రావడం, మాట పడిపోవడం, 'కోమా'లోకి వెళ్లిపోవడం... ఇలా ఏదైనా జరగొచ్చు. ఈ స్ట్రోక్ బారినపడి కూడా తట్టుకుని క్షేమంగా బయటపడే ఛాన్స్ నూటికి ఒక్కరికే ఉంది. ఆ ఒక్కరూ రామారావే కావడం మీ అదృష్టం!" అన్నాడు డాక్టర్.

"మైగాడ్... 'పి.ఎస్.ఎఫ్.స్ట్రోక్' ఇంత డేంజరా? అసలు ఈ స్ట్రోక్ రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటారు డాక్టర్?" రామారావు బంధువుల్లోంచి మరెవరో అడిగారు.

"సింపుల్! స్కూళ్లకెళ్లే పిల్లలున్న తండ్రులు ఒకే ఒక్క జాగ్రత్త తీసుకుంటే చాలు– ఈ స్ట్రోక్ వాళ్ల దరిదాపుల్లోకి కూడా రాదు. కానీ, చాలామంది నిర్లక్ష్యం చేస్తూ ఈ స్ట్రోక్‌కి గురౌతున్నారు!"

"ఇంతకీ... ఏమిటా జాగ్రత్త డాక్టర్?" ఇంకెవరో అడిగిన ప్రశ్నకి బదులుగా చెప్పాడాయన–

"తమ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్లోంచి తీసేసి, గవర్నమెంట్ స్కూల్లో చేర్పించడమే!"

"అసలు 'పి.ఎస్.ఎఫ్.స్ట్రోక్' అంటే ఏమిటి డాక్టర్?

"ప్రైవేట్ స్కూల్ ఫీ స్ట్రోక్!!"

అది వినగానే– మిగతావాళ్ల సంగతేమో కానీ... వెంకట్రావ్, సుబ్బారావ్, స్వరాజ్యలక్ష్మిలకి మాత్రం చాలా స్పష్టంగా అర్థమైంది... తమ "తక్షణ కర్తవ్యం" ఏమిటో?!! ★

మంచిదైతే ఊరు మంచిదవుతుందని అంటారు. సినిమా రంగానికి చెందిన కొందరి విషయంలో ఇది నూరు శాతం నిజం అనిపిస్తోంది. నోటిని అదుపులో ఉంచుకోకుండా కొందరు, అసందర్భంగా మరికొందరు అనవసర వ్యాఖ్యలు చేసి వివాదాలతో తల గోక్కుంటున్నారు. దానికి తగిన మూల్యం చెల్లించుకుంటున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాది నుంచి తెలుగు నూతన సంవత్సరాది మధ్య... ఈ రెండున్నర మాసాల్లో జరిగిన కొన్ని సంఘటనలు ఉగాది పచ్చడిని తలపిస్తున్నాయి. ఆనందించాల్సిన సమయంలో మాట తూలి చిక్కుల్లో పడిపోతున్నారు. అభిమానులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనికి తాజా ఉదాహరణ రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు.

నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు జనవరి 25న కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. దానిని ఆయన త్వరలో అందుకోవాల్సి ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల ఓ సంస్థ టీ.ఎల్. కాంతారావు స్మారక పురస్కారాన్ని రాజేంద్రప్రసాద్‌కు అందించింది. ఆ సందర్భంగా 'కాంతారావు నటన చూసి, తమిళ స్టార్ హీరో ఎంజీ రామచంద్రన్ భయపడిపోయే వారు' అంటూ వ్యాఖ్యలు చేశారు. పొరపాటున ఆయన నోటి నుండి అవి వచ్చాయని అనుకోలేం. రాజేంద్రప్రసాద్ తోటి నటీనటులను తూలనాడటం ఇది మొదటిసారి కాదు. దేశంలోనే అత్యున్నతమైన భారతరత్న పురస్కార గ్రహీత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంజీఆర్ గురించి అలాంటి వ్యాఖ్యలు చేయడం సబబా!? అదే ప్రశ్న చాలామందిలో కలిగింది. రాజేంద్ర ప్రసాద్ వెంటనే క్షమాపణలు ప్రముఖ నటులు, నడిగర్ సంఘం నేతలైన విశాల్, నాజర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకటి రెండు రోజులు మౌనం వహించిన రాజేంద్రప్రసాద్ పొరపాటున తాను ఆ మాటలు అన్నానని, ఎంజీఆర్ లాంటి వ్యక్తిని విమర్శించే ధైర్యం అసలు తనకెక్కడిదని, తాను మద్రాసు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుంటున్నప్పుడు ఆయన సీ.ఎం. అని చెప్పుకొచ్చారు. రాజేంద్రప్రసాద్ క్షమాపణలకు ఆ వెంటనే విశాల్ కృతజ్ఞతలు తెలిపారు. రాజేంద్రప్రసాద్ ఇక మీదటైనా ఇలా నోరు జారకుండా ఉంటారేమో చూడాలి.

ఈ యేడాది ఇలాంటి చిన్న చిన్న వివాదాలు మరికొన్ని చోటు చేసుకున్నాయి. జనవరిలో చిరంజీవి ఓ సినిమా విజయోత్సవ సభలో మాట్లాడుతూ, అది సందర్భం కాకపోయినా... కాస్టింగ్ కౌచ్ విషయాన్ని ఎత్తారు. తెలుగులో అలాంటి పరిస్థితి లేదని, ఎవరూ ఎవరినీ ఏ విషయంలోనూ ఒత్తిడి చేయరని, కొందరు తమ వ్యక్తిగత కారణాలతో అలా ప్రవర్తించవచ్చేమోనని అన్నారు. సాధారణంగా చేసిన ఆ వ్యాఖ్యలు ఆ తర్వాత పలు విమర్శలకు దారి తీశాయి. చిరంజీవి లాంటి వ్యక్తి కాస్టింగ్ కౌచ్ లేదని ఎలా నిర్ధారిస్తారంటూ కొందరు విమర్శలు చేశారు. దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చిరంజీవి వ్యాఖ్యలను ఖండించారు. 'కొందరు ఉద్దేశపూర్వకంగానే అలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, ప్రముఖ గీత రచయిత వైరముత్తు తన విషయంలో అలానే ప్రవర్తించారని ప్రముఖ గాయని చిన్మయి తెలిపింది. మీ టూ ఉద్యమ సమయంలో వైరముత్తుపై చిన్మయితో పాటు మరికొందరు తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రవర్తన సరిగా ఉండదని తెలిపారు. చిత్రం ఏమంటే... అలా మరోసారి వార్తల్లోకి వచ్చిన వైరముత్తుకు ఇటీవల జ్ఞానపీఠ్ అవార్డును ప్రకటించడంపై చిన్మయి వంటి వారు మరోసారి నిరసన గళం ఎత్తుతున్నారు. ఆయనకు ప్రకటించిన పురస్కారాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆమెతో మహిళా సంఘాల నేతలూ చేతులు కలుపుతున్నారు.

అలానే పాపులారిటీ సంపాదించుకోవడం కోసం కొత్త నటీనటులు చేసే వ్యాఖ్యలు సైతం వివాదాలకు దారితీశాయి. నటుడు ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్ తన సినిమా 'బరాబర్ ప్రేమిస్తా' సందర్భంగా వేదికపై పాడిన పాట వివాదానికి తెర లేపింది. అయితే అతను అలాంటి పాట పాడతాడని తమకు కూడా తెలియదని, ఆ సంఘటనతో తమకు సంబంధం లేదని, ఆ కార్యక్రమానికి హాజరైన సీనియర్ నటుడు జె.డి. చక్రవర్తి, ఆ సినిమా దర్శక నిర్మాతలు ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. తలబిరుసుతోనూ, ప్రచారం కోసం చేసిన ఈ చర్య వికటించింది. క్షమాపణ చెప్పడానికి కూడా నిరాకరించిన సదరు యువనటుడు సినిమా పరాజయంతో కన్నీళ్లు పెట్టుకొని, తన సినిమా బాగున్నా... ప్రజలు ఆదరించడం లేదని వాపోయాడు.

అల్లు అర్జున్‌ను కలవాలన్నా, ఇంటర్వ్యూ చేయాలన్నా... 42 నిబంధనలు పాటించాలంటూ మీడియా పర్సన్ కావేరీ బారువా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో నెట్టింట వైరల్ అయ్యాయి. అయితే తాము అలాంటి నిబంధనలు పెట్టలేదని అల్లు అర్జున్ పి.ఆర్. టీమ్ వివరించినా ఎవరూ నమ్మలేదు. చివరకు కారణాలు ఏవైనా... కావేరీ బారువాతో పాటు ఆమెను ఇంటర్వ్యూ చేసిన పాడ్ కాస్టర్ సైతం... తాము ప్రసారం చేసిన వార్తల్లో నిజం లేదని, పొరపాటున అలాంటి వ్యాఖ్యలు చేశామంటూ అల్లు అర్జున్‌కు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. చర్చ సోషల్ మీడియాలో విపరీతంగా జరుగుతోంది. తమిళ నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్‌పై అక్కడి బీజేపీ అధ్యక్షుడు నయనార్ నాగేంద్ర కొన్ని వ్యాఖ్యలు చేశారు. నటి త్రిష బంధం నుండి విజయ్ ముందుకు బయటకు రావాలని అన్నారు. నొచ్చుకున్న త్రిషతో పాటు మరికొందరు ఆ వ్యాఖ్యలను ఖండించారు. దాంతో ఆయన బేషరతుగా త్రిషకు క్షమాపణలు చెప్పారు.

వివాదాల తుట్టెను తట్టి లేపుతున్నారా!?

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్



కాకినాడలో వందేమాతరం వీధి

వందేమాతర గీతం 150 వసంతాల సంబరాలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. బంకించంద్రుడు 1875లో రాసిన ఆనందమఠం నవలలో భాగంగా ఈ గీతాన్ని మనకందించారు. 1905లో అప్పటి బ్రిటిష్‌గవర్నర్ జనరల్ లార్డ్‌కర్జన్ మతప్రాతిపదికన బెంగాల్‌విభజనకు తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో వందేమాతరగీతం ఒక ఉద్యమగీతంగా మారిపోయింది. ఆ ఉద్యమ ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం దిగివచ్చి విభజనను రద్దు చేసింది.

అప్పటినుంచి వందేమాతరం విజయ గీతంగా వినిపిస్తోంది. ప్రజల గొంతుల్లో పోరాటమంత్రంగా విలసిల్లింది. సామాన్య జనుల్లో దేశభక్తిని పాదుగొల్పింది. స్వరాజ్య సమరంలో భారతీయుల రణ నినాదమైంది.

1915 నుంచి కాంగ్రెస్ సభలను వందేమాతరం గీతాలాపనతో ప్రారంభించేవారు. ప్రసిద్ధిగాంచిన హిందూస్థానీ సంగీత విద్వాంసుడు విష్ణుదిగంబర్ పలుస్కర్ కాంగ్రెస్ సభలలో వందేమాతరాన్ని ఆలపించేవారు.

కాంగ్రెస్ మహాసభలు 1923 డిసెంబర్ 28 నుంచి 1924 జనవరి 1 వరకు కాకినాడలో జరిగాయి. కాంగ్రెస్ అతిరథ మహారథులు అంతా ఆ సభకు విచ్చేసారు. అనివార్య కారణాలవల్ల గాంధీజీ ఆ సభకు రాలేకపోయారు. అధ్యక్షులుగా మహమ్మద్ అలీ వ్యవహరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీలోని అలీబ్రదర్స్‌గా ప్రసిద్ధిగాంచిన వారిలో ఒకరు. సభ ప్రారంభంలో విష్ణు దిగంబర్ పలుస్కర్ వందేమాతరం గీతం ఆలపించడానికి తన వాద్య బృందంతో వేదికపైకి వచ్చారు. అధ్యక్ష స్థానంలో ఉన్న మహమ్మద్ అలీ వందేమాతరం పాడటానికి వీల్లేదని సూచించారు. అయినప్పటికీ పలుస్కర్ ఆ సూచన ఏమాత్రం పట్టించుకోకుండా తన బృందంతో వందేమాతర గీతం ఆలపించారు. అధ్యక్ష స్థానంలో ఉన్న మహమ్మద్ అలీ దిక్కారంతో వేదిక దిగి వెళ్లిపోయారు. గానం పూర్తయ్యాక తిరిగి వేదికపై వచ్చి కూర్చున్నారు. అధ్యక్షుడు వ్యతిరేకించినా ఏమాత్రం తొట్రుపడకుండా వందేమాతర గీతాన్ని ఆలపించిన విష్ణు దిగంబర్ పలుస్కర్ అభినందనీయుడు, సదాస్మరణీయుడు.

కాకినాడ నగరంలో అప్పుడు జరిగిన కాంగ్రెస్ మహాసభలకు గుర్తుగా ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని గాంధీనగర్‌గా పిలుస్తున్నారు. అక్కడ ఒక పార్క్ నిర్మాణం చేసి అందులో గాంధీజీ విగ్రహం ప్రతిష్టించారు. ఆ పార్క్ దక్షిణ భాగంలో ఉన్న వీధి మహమ్మద్ అలీ వీధిగా పేరు పొందింది.

వందేమాతర గీతానికి 150 సంవత్సరాల జయంతి ఉత్సవాల సందర్భంగా కాకినాడ గాంధీనగర్ లోని ఆ పార్కులో 2025 నవంబర్ 7న ఒక పెద్ద బహిరంగసభ జరిగింది. సభలో పాల్గొన్న వక్తలు అందరూ ఆనాటి కాంగ్రెస్ సభలను, అందులో వందేమాతర గీతం ఆలపించిన విష్ణు దిగంబర్ పలుస్కర్‌ను గుర్తుచేసుకున్నారు. పార్కుకు దక్షిణంగా ఉన్న మహమ్మద్ అలీ వీధి పేరును వందేమాతరం వీధిగా మార్చాలని నిర్ణయించారు. వెనువెంటనే వందేమాతరం వీధి అని రాసిన ఒక సూచికను ఆ వీధి మొదట్లో ప్రతిష్టించారు.

ఆ రకంగా వందేమాతరం గీతానికి 150 వసంతాల సంబరాలు కాకినాడ వాసుల్లో ఒక నూతన ఉత్సాహాన్ని, స్ఫూర్తిని నింపాయి. ★

1923 కాంగ్రెస్ మహాసభలు

ఇందూరు : ఉగాది సందర్భాన్ని పురస్కరించుకొని మార్చి 12న ఇందూరులో పోస్ట్‌మెన్‌ల సన్మానం జాగృతివారపత్రిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూరు, కామారెడ్డి జిల్లాల సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫిసెస్ జనార్దన్‌రెడ్డి పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాగృతి అసోసియేటర్ ఎడిటర్ దుర్గారెడ్డి, ఇందూరు నగర జాగృతి మిత్రబృందం, స్వయంసేవకులు, 30మంది పోస్ట్‌మెన్‌లు పాల్గొన్నారు.

తాండూరులో హిందూ సమ్మేళనం

సంఘ శతాబ్ది కార్యక్రమాలలో భాగంగా మార్చి 15న అనంతగిరి జిల్లా, తాండూరు అయ్యప్పనగర్ బస్తీ హిందూ సమ్మేళనం జరిగింది.
ఈ సమ్మేళననంలో శ్రీశ్రీశ్రీ కమలానందభారతి స్వామి ఆశీఃప్రసంగం గావించగా, డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.
ఈ కార్యక్రమంలో భాస్కర్ హక్కే, శారదా, గ్రామస్తులు 1400మంది పాల్గొన్నారు.

హిందూ బంధువులకు..

శ్రీరామనవమి శుభాకాంక్షలు

BRAHMADANDI RAMESH
Designated Senior Advocate
Smt BRAHMADANDI SWARNALATHA
Advocate

Off: # 3-4-493, 1st Floor, Maa Gayatri Apartment, Reddy Womens Vollege to PF Office Road, Y.M.C.A Barkathpura, Hyderabad-500 027.

Cell: 9396530946 / 9030030946, Email: rameshbrahmadandi.0946@gmail.com

బాల జాగృతి

అనవసరపు మాటలతో ఆపద

కథ



అనగనగా ఒక పెద్ద అడవి. అందులో ఒక పెద్ద మర్రిచెట్టు ఉండేది. ఆ చెట్టుపై ఎన్నో పక్షులు గూళ్లు కట్టుకుని, హాయిగా, సంతోషంగా జీవించేవి. ఆ చెట్టు ఎండ, వాన నుండి పక్షులకు రక్షణగా ఉండేది.

ఒకరోజు ఆకాశం మేఘావృతమై, భారీ వర్షం కురవడం మొదలైంది. చెట్టు కింద ఉన్న కొన్ని కోతులు వానలో తడిసి ముద్దయి, చలికి వణుకుతున్నాయి. వాటి పరిస్థితిని చూసిన పక్షులు ఏ మాత్రం జాలిపడకపోగా, నవ్వుతూ, వెటకారంగా....

"మేము ఇంత చిన్నగా ఉన్నా, మా ముక్కులతో గడ్డిని తెచ్చి గూళ్లు కట్టుకున్నాం. మీకు మనుషులలాగా కాళ్లు, చేతులు ఉండి కూడా కనీసం ఒక గూడు కట్టుకోలేకపోయారే?" అని హేళన చేశాయి.

పక్షుల మాటలకు కోతులకు విపరీతమైన కోపం వచ్చింది. "మా గురించి మాట్లాడేంత గొప్పవాళ్లయ్యారా?" అనుకుంటూ గబగబా చెట్టెక్కి, పక్షుల గూళ్లను నాశనం చేయడం మొదలుపెట్టాయి. ఆకులను, కొమ్మలను విరిచేసి చెల్లాచెదురు చేశాయి. వాటి దాడిలో గూళ్లలోని గుడ్లు పగిలిపోయాయి. పక్షుల పిల్లలు భయంతో వణికిపోయాయి. కోతులు అంతా నాశనం చేసి అక్కడి నుండి వెళ్లిపోయాయి.

కాసేపటికి వర్షం తగ్గింది. అప్పుడు పక్షులు తమ గూళ్లు, పగిలిన గుడ్లను చూసి కన్నీరు మున్నీరుగా ఏడ్చాయి. "మనకు సంబంధం లేని విషయంలో అనవసరంగా కల్పించుకొని కోతులతో వాదించి ముప్పు తెచ్చుకున్నాం' అని పక్షులు పశ్చాత్తాప పడ్డాయి. ★

మంచిమాట

నిర్మలమైన మనసు కలిగి ఉండటం
కన్నా గొప్ప శాంతి లేనేలేదు

మెదడుకు మేత

కళ్లు లేవు కానీ ఏడుస్తుంది. కాళ్లు లేవు కానీ నడుస్తుంది.. ఏమిటది?

ంఙ్గఙ్గ : ఙఙఙ

HUMANITY DISCIPLINE EDUCATION
Estd: 1994

SIDDHARTHA JUNIOR DEGREE COLLEGE FOR WOMEN
(Affiliated to BIE & Osmania University) COLLEGE CODE: 58339 & 1187 Dilsukhnagar, Hyderabad – 500 060, Ph. No. 24064179, 8885093969
COURSES OFFERED Inter : BiPC, MPC, MEC & CEC | Degree : B.Com, B.Sc, B.C.A & B.A | P.G : M.B.A & M.C.A

SIDDHARTHA WOMEN'S DEGREE COLLEGE
(Affiliated to Osmania University) COLLEGE CODE: 1136 Balapur 'X' Road, Ranga Reddy Dist. Ph No: 24161721, 8885093969
COURSES OFFERED Degree : B.Com, B.Sc, BBA & BA | P.G : M.B.A

SIDDHARTHA JUNIOR, DEGREE & P.G COLLEGE (Co-Ed)
(Affiliated to BIE & Osmania University) COLLEGE CODE: 58339, 1186 & P.G: 1187
COURSES OFFERED Dilsukhnagar, Hyderabad – 500 060, Ph. No: 24043399, 8885093969
Inter : MPC, MEC & CEC | Degree : B.Com, B.Sc, BBA, BCA & B.A | P.G : M.Sc (Org. Chem., Analy Chem., Nutrition & Dietetics, Math's, Stats & Micro)

SIDDHARTHA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous, Accredited by NBA, Approved by AICTE, Affiliated to JNTUH) COLLEGE CODE: SIEI
Vinobha Nagar, Ibrahimpatnam, Ranga Reddy. Ph. No. 9908219695, 7893744445, 08414-222299
COURSES OFFERED
Computer Science &Engg. (CSE) | Electronics & Communication Engg. (ECE) | Electrical & Electronics Engg (EEE) | Mechanical Engg. (ME) Civil Engg. (CE) | MBA

శాస్త్రవేత్తలు

రాజారామన్న

మనదేశానికి చెందిన ప్రముఖ అణు శాస్త్రవేత్త.. జనవరి 28, 1925 మైసూర్‌లో జన్మించారు. మనదేశం 1974లో పోఖ్రాన్‌లో మొదటిసారి నిర్వహించిన అణు పరీక్షలో ఆయన కీలక పాత్ర పోషించారు. బాబా అణు పరిశోధనా కేంద్రం (BARC) అభివృద్ధిలో ఆయన ఎంతో కాలం వ్యవహరించారు. దేశంలోని అణు విద్యుత్ ప్రాజెక్టులకు ఆయన ఎంతో మార్గనిర్దేశం చేశారు. సెప్టెంబర్ 24, 2004న కన్నుమూశారు.

జనరల్ నాలెడ్జ్

1. మార్చి 8, 2026న జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఏ దేశంపై విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది?
2. ఇటలీ రాజధాని ఏది?
3. ఆస్ట్రేలియా కరెన్సీ ఏది?

సమాధానాలు : 1. న్యూజిలాండ్; 2. రోమ్; 3. ఆస్ట్రేలియన్ డాలర్

భక్తాగ్రేసరులు

యోగి వేమన



వేమన ప్రజాదరణ కలిగిన యోగి, కవి, సంఘసంస్కర్త. ప్రజలకు ఉపదేశామృతాన్ని అందిస్తూ దేశాటన చేశాడు.యోగశక్తిని లోకోక్తిగా మలచి ప్రచారం చేశాడు. పద్నాలుగో శతాబ్దానికి చెందిన ఆయన ఎన్నో యోగ విశేషాలను తేటతెలుగు పదాలలో ఆటవెలదుల రూపంలో అందించాడు. ఆయన మహాగ్రంథాలు రాయకపోయినా, పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి మెప్పించాడు. వాటిలో ఆయన చేసిన ఎత్తిపొడుపులు, సామెతల్లో విజ్ఞానం దాగి ఉంది. ఆయన పలుకుబడులు తెలుగుజీవనాడులు స్పందించేలా ఉంటాయి. సాధారణంగా యోగులు రాజులకు సలహాదారులుగా ఉండేవారు. కాని వేమన ఏ రాజును ఆశ్రయించినట్లు లేదు. పైగా, యోగాన్ని రాజాశ్రయం నుంచి తప్పించి సామాన్యులు ముంగిటకు తెచ్చాడు. ఆయన యోగతత్వానికి సమాజంలో కుళ్లును కడిగే గుణం ఉంది. ఆంధ్ర భాషోద్ధారకుడిగా మన్ననలు అందుకున్న చార్లెస్ ఫిలిప్ బ్రౌన్, తొలిసారిగా వేమన పద్యాలను వెలుగులోకి తెచ్చారు.

వారఫలాలు

23-29 మార్చి 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

విద్యార్థులకు ఒత్తిడులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆరోగ్యంపై కొంత శ్రద్ధపెట్టండి. ఆశ్చర్య కరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో సాధారణ లాభాలు. ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి. పారిశ్రామికవర్గాలకు విదేశీ పర్యటనలు వాయిదా పడవచ్చు. కళాకారులు, రచయితలకు నిరుత్సాహం. 25,26 తేదీల్లో శుభవార్తలు. వాహన యోగం. ఉద్యోగప్రాప్తి. మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ఆదిత్య హృదయం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

సమాజంలో ఆదరణ. ఆస్తుల వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. బంధువులు, మిత్రులతో విభే దాలు సర్దుబాటు చేసు కుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది. రాజకీయవర్గాలకు కొత్త పదవులు దక్కవచ్చు. క్రీడాకారులు, వైద్యులకు మరింత వెసులుబాట్లు కలుగుతాయి. 28,29 తేదీల్లో అనారోగ్యం. శ్రమాధిక్యం. ఇంటాబయటా సమస్యలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కాంట్రాక్టర్లకు శుభవార్తలు. వాహనాలు, భూములు కొనుగోలు. ఉద్యోగయత్నాలు సానుకూలమవుతాయి. ఆస్తుల వ్యవహారాలలో ఒప్పందాలు చేసుకుంటారు. వ్యాపార లావాదేవీలు మరింత లాభిస్తాయి. ఉద్యోగాలలో హోదాలు దక్కించుకుంటారు. కళారంగం వారికి కొత్త అవకాశాలు. రచయితలు, సాంకేతికవర్గాల యత్నాలు సఫలం. 23,24 తేదీల్లో అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. అనారోగ్యం. శివపంచాక్షరి పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఇతరుల నుంచి రావలసిన సొమ్ము అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమై కొంత లాభపడతారు. ఆలయాలు సందర్శిస్తారు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో ముఖ్యమైన మార్పులు ఉండవచ్చు. రాజకీయ వర్గాలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. కళాకారులు, క్రీడాకారులకు ఒత్తిడులు తగ్గుతాయి. 27,28 తేదీల్లో బంధువిరోధాలు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. గణేశాష్టకం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆస్తుల వివాదాలు కొలిక్కి తెస్తారు. గృహం, వాహనాలు కొనుగోలు. శుభకార్యాలలో పాల్గొంటారు. వ్యాపారాలు సజావుగా సాగి లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో సమర్థతను చాటు కుంటారు. పారిశ్రామికవర్గాలకు ఆహ్వానాలు అందు తాయి. రచయితల ఆశయాలు నెరవేరతాయి. 27,28 తేదీల్లో వస్తులాభాలు. నూతన పరిచయాలు. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. దేవీస్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

సోదరులు, సోదరీలతో వివాదాలు పరిష్కారం. వాహనయోగం. కొన్ని కీలక నిర్ణయాలు. విద్యార్థులకు ఉత్సాహం. వ్యాపారాలు క్రమేపీ పుంజుకుంటాయి. ఉద్యోగాలలో అనుకూల పరిస్థితులు. పారిశ్రామికవర్గాలకు విదేశీ పర్యటనలు. రచయితలు క్రీడాకారులకు శుభవార్తలు. 24,25 తేదీల్లో కుటుంబంలో కొన్ని ఇబ్బందులు. ధన వ్యయం. ఆరోగ్యభంగం. శ్రీనృసింహధ్యానం చేయండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు తొలగుతాయి. పరిస్థితులు అనుకూలిస్తాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు. చిన్ననాటి మిత్రులతో సంతోషకరంగా గడుపుతారు. విద్యార్థులకు ఫలితాలు ఊరటనిస్తాయి. ఉద్యోగాలలో అనుకూలమైన మార్పులు ఉండవచ్చు. వైద్య, కళారంగాల వారికి ఆశాజనకంగా ఉంటుంది. 23,24 తేదీల్లో ధనవ్యయం. కుటుంబసభ్యులతో విభేదాలు. అనారోగ్యం. పంచాక్షరి పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

విద్యార్థులు, నిరుద్యోగులు లక్ష్యాలు సాధిస్తారు. వాహనాలు, భూములు కొనుగోలులో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారాలలో మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగాలలో హోదాలు. రాజకీయ వర్గాలకు విదేశీ పర్యటనలు. క్రీడాకారులు,రచయితల శ్రమ ఫలిస్తుంది. 25,26 తేదీల్లో అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. విష్ణుధ్యానం చేయండి.



ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. ఉద్యోగాలలో కొత్త అవకాశాలు రావచ్చు. క్రీడాకారులు, కళారంగం వారికి పురస్కారాలు దక్కుతాయి. 26,27 తేదీల్లో స్నేహితులతో తగాదాలు. అంచనాలలో పొరపాట్లు. శ్రమ పెరుగుతుంది. కనకధారాస్తోత్రం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

నూతన ఉద్యోగాలు దక్కే అవకాశాలున్నాయి. కోర్టు వ్యవహారం ఒకటి పరిష్కారమయ్యే సూచనలు. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు గతం కంటే మెరుగ్గా ఉంటాయి. పారిశ్రామికవర్గాలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. వైద్యులు, సాంకేతిక రంగాల వారి కృషి కొంత ఫలిస్తుంది. 28,29 తేదీల్లో ధనవ్యయం. మిత్రులతో విభేదాలు. అనారోగ్య సూచనలు. శివాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కొందరు స్నేహితులను కలుసుకుంటారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కారదశకు చేరతాయి. వ్యాపారాలు అనుకున్నంతగా లాభిస్తాయి. ఉద్యోగాలలో మీకు ఎదురుండదు. రాజకీయవేత్తలకు నూతనోత్సాహం. వైద్యులు, సాంకేతిక రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. 24,25 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. కష్టపడ్డా ఫలితం కనిపించదు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వివాహ, ఉద్యోగయత్నాలు అనుకూలిస్తాయి. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. కళారంగం వారికి కొత్త అవకాశాలు దక్కుతాయి. రచయితలు, క్రీడాకారులకు ఒత్తిడులు తగ్గుతాయి. 26,27 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. బంధువిరోధాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

పదరసం-556



ఆధారాలు

అడ్డం

1. శ్రీరాముడి మామగారు (4)
4. మంధర దాసిగా గల రాణి (2)
5. సుగ్రీవుడి ఆవాస పర్వతం (4)
9. అంగదుడు లంక సందర్శన ఉద్దేశం (2)
10. ఆలయమే (2)
11. హనుమ లంఘించిన యోజనాలు.. అటు నుంచి (2)
12. వాల్మీకికి రాముడి గురించి చెప్పిన దేవముని (4)
15. చాపం, ధనుస్సు (2)
16. ఈ మహారాజు లవకుశల ముత్తాత (2)
17. రావణ రాజ్యం (2)
19. కుంభకర్ణుడు అంటే గుర్తుకు వచ్చేది (2)
21. లక్ష్మణ శత్రుఘ్నుల తల్లి (3)
24. జెండాపై ...రాజు (2)
25. సీతారామలక్ష్మణులను గంగను దాటించినవాడు(3)
26. రాముడు సంహరించిన రక్కసి...తడబడింది (3)

నిలువు

1. పరశురాముడి తండ్రి.. తొలి రెండక్షరాలు (2)
2. సీతా తనయుల్లో ఒకరు (2)
3. దశరథుడితో పుత్రకామేష్టి చేయించినవారు (5)
4. రావణుడి మాతృశ్రీ (3)
6. వానరసేనలో భల్లూకరాజు (5)
7. విశ్వామిత్రుడి జనకుడు (2)
8. రామాయణంలో ఐదవ కాండ (3)
9. సౌమిత్రి ప్రాణాలు కాపాడిన ఓషధి గిరి (3)
13. శిష్టకు వ్యతిరేకం (2)
14. రామదూత జనని (3)
17. అడ్డం 17కు కావలి స్త్రీ (3)
18. ఇక్ష్వాకుడి తనయుడు... అరవై సెకన్లలో రెండక్షరాలు... (2)
20. కుబేరుడి నుంచి రావణుడు కైవసం చేసుకున్న విమానం (3)
21. మారీచుడి సోదరుడు (3)
22. విభీషణుడి కుమార్తె...(3)
23. దీనికి నిప్పుతోనే లంకనగరం దహనం (2)

పదరసం - 555 సమాధానాలు



హిందూ బంధువులకు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
చల్లా ధనంజయ
అడిషనల్ సొలిసిటర్ జనరల్, హైకోర్టు, ఆంధ్రప్రదేశ్


DR.SIVA'S ORTHO
& SPORTS INJURY CLINIC
Dr. Siva Kumar Kotra
Consultant Arthroscopy, Sports Injuries & Joint Preservation
Shoulder • Knee • Sports Medicine
Healthy Bones & Joints-
Wisdom from Bharatiya Tradition
→ Morning Sunlight - Natural Vitamin D
→ Chant Aditya Hridayam or
Offer Arghyam under sunlight
→ Yogasan and Surya Namaskar for spine and
knee health
Treatment Focus
→ Arthroscopy and Robotic Joint
Replacement whenever needed
→ Holistic coordination with Ayurveda &
Homeopathy doctors
SREEKARA HOSPITAL - ECIL
BRANCH
6 PM - 8 PM
DR SIVA'S ORTHO & SPORTS
INJURY CLINIC
PADMASHALI TOWNSHIP
Sri Rama Navami Wishes to All
May Lord Rama bless everyone with
Health, Strength and Dharma
Bharat Mata Ki Jai !
WHATSAPP 8500464527
CALL+91 89770 44527 / 77024 62859 FOR APPOINTMENT/ QUERIES

హిందూ బంధువులకు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
డా॥ కొత్తపల్లి అనిత
కాగజ్ నగర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్
భారతీయ జనతా పార్టీ

శ్రీరామనవమి
శుభాకాంక్షలు
B Indrasen Reddy
Telangana BJP Spokesperson

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 23

With best compliments from:

Estd : 1994-95

G.PULLA REDDY COLLEGE OF PHARMACY

NAAC

Affiliated to Osmania University, Hyderabad
Approved by PCI & Accredited by NAAC,
G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500 028.
Phone : +91 8297511177
Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in

EAMCET Code : GPRP **PGECET Code : GPRP1**

COURSES OFFERED

B.Pharm

M.Pharm

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

Pharm D

Founder Chairman
Late G. Pulla Reddy

Chairman
Sri P. Subba Reddy

Managing Trustee
Sri G. Raghava Reddy